ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం
16
ఆదివారం 7 జనవరి, 2018





గిద్దలూరులో జరిగిన ముగ్గుల పోటీల్లో విజేత సముద్రాల సురేఖకు గ్రైండర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల, (ఇన్‌సెట్‌లో) ప్రథమ బహుమతి పొందిన ముగ్గు

ముగ్గు మనోహరం

ఆంధ్రజ్యోతి- ఏబీఎన్, టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు... సంయుక్త ఆధ్వర్యంలో గిద్దలూరులో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సౌజన్యంతో శనివారం నిర్వహించిన పోటీలకు విశేష స్పందన లభించింది. 178 మహిళలు పాల్గొని ముగ్గు ముచ్చట్లకు మనోహర రూపాన్నిచ్చారు. అవనిపై హరివిల్లు సౌందర్యాన్ని ఆవిష్కరించారు. సంక్రాంతి శోభకు వన్నెలద్దారు. గిద్దలూరుకు చెందిన సముద్రాల సురేఖ ప్రథమ బహుమతి పొందగా ఆమెకు గ్రైండర్‌ను, ద్వితీయ స్థానం సాధించిన కె.ఎస్. పల్లికి చెందిన సూరె లక్ష్మీదేవికి ఎలక్ట్రానిక్ రైస్ కుక్కర్‌ను, తృతీయ స్థానంలో నిలిచిన గిద్దలూరుకు చెందిన ముప్పూరి శ్వేతకు నాన్‌స్టిక్ కుక్‌వేర్ సెట్‌ను ఎమ్మెల్యే సతీమణి పుష్పలీల అందజేశారు. : సెంటర్ స్ప్రెడ్‌లో..



ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి బీఎం ఐ.వి. సుబ్బారావు

డీసీసీబీ పాలక మండలిని రద్దు చేయండి


- ఉన్నతాధికారులకు డీసీవో నివేదిక
- ప్రభుత్వం ఓకే అంటే రేపోమాపో ఉత్తర్వులు
- ఆందోళనలో డైరెక్టర్లు
- అసంతృప్తితో సగం మంది ఎమ్మెల్యేలు

ఆంధ్రజ్యోతిప్రతినిధి, ఒంగోలు

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలక మండలి రద్దుకు రంగం సిద్ధమైంది. అందుకు జిల్లా సహకార శాఖాధికారి (డీసీవో) కూడా సిఫార్సు చేశారు. ఆమేరకు ఆగమేఘాలపై నివేదికను ఉన్నతాధికారులకు పంపారు. అది శనివారం వారికి చేరినట్లు తెలిసింది. దీనిపై సోమవారం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జిల్లాలోని కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, పలువురు ముఖ్య నాయకులు పాలక మండలిని పార్టీ చేయి దాటనివ్వొద్దని సిఫార్సులు చేస్తుండగా ఉన్నతాధికారులు పెడచెవిన పెట్టడం అనేక అనుమానాలకు

మిగతా 15వ పేజీలో





మాఫీ సొమ్ము చెల్లింపులో మెలిక

- కొత్త రుణాలకు వడ్డీ కింద జమ
- మిగిలినది మాత్రమే చెల్లింపు
- బ్యాంకర్‌ల తీరుపై రైతుల ఆగ్రహం
- సిబ్బందితో వాగ్వివాదం

రుణ మాఫీ కింద రైతులకు ప్రభుత్వం మూడో విడత జమ చేసిన నగదు చెల్లింపుల్లో బ్యాంకర్‌లు మెలిక పెడుతున్నారు. ఈ సొమ్మును పలు చోట్ల కొత్తగా తీసుకున్న రుణాలకు వడ్డీ కింద జమ చేసుకుంటున్నారు. వాటి చెల్లింపునకు గడువు ఉన్నప్పటికీ ముందస్తుగానే కొంత మొత్తాన్ని తగ్గించుకొని మిగిలిన సొమ్మును లబ్ధిదారుల చేతుల్లో పెడుతున్నారు. ఇలా జిల్లావ్యాప్తంగా అనేక బ్యాంకులు రుణ మాఫీ సొమ్మును కొత్త రుణాలకు జమ చేసుకోవడం విమర్శలకు తావిస్తోంది. దీనిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకర్‌లతో వాగ్వివాదానికి దిగుతున్నారు.

15 లో



గృహయోగం

- నెరవేరనున్న పేదల సొంతింటి కల
- ఐదు పట్టణాలకు 3308 పక్కా ఇళ్లు మంజూరు
- త్వరలో పనుల ప్రారంభానికి అధికారుల కసరత్తు

15 లో

పట్టణ పేదల సొంతింటి కల నెరవేరనుంది. 3308 కుటుంబాలకు గృహ యోగం కలగనుంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద వీటిని కేంద్రం మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు కలిపి ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద వీటిని కేటాయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా జారీ చేసింది. దీంతో గృహ నిర్మాణ సంస్థ అధికారులు పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. యూనిట్ ధర రూ. 3.50 లక్షలు కాగా ఇందులో కేంద్రం రూ. 1.50 లక్షలు, రాష్ట్రం లక్ష సబ్సిడీ ఇవ్వనుంది.



ఒప్పంద ధరకు తూట్లు

పాత పద్ధతిలోనే సుబాబుల్ కొనుగోళ్లు

వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో..

సందడే.. సందడి

- సంక్రాంతికి భారీగా క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు
- ఏబీఎన్ఎన్ - ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలతో శ్రీకారం
- 9 నుంచి రావినూతలలో క్రికెట్ పోటీలు
- 11 నుంచి చీమకుర్తిలో బాలోత్సవం
- పండుగ సమయంలో 200 గ్రామాల్లో కార్యక్రమాలు
- స్వగ్రామాలకు రానున్న జిల్లా వాసులు

2 లో



సాహితీకవనం

రాష్ట్రం విడిపోయినప్పటికీ..

తెలుగు భాష కలిసే ఉంటుంది

- కవులు, కళాకారులకు ప్రాంతీయ భేదం తగదు
- జాతీయ పురస్కారాల్లో తెలుగువారికి అన్యాయం
- ప్రముఖ సినీ కథ, మాటల రచయిత సుద్దాల అశోక్‌తేజ

ఒంగోలు కల్చరల్, జనవరి 6: రాజకీయ కారణాల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ అమ్మభాషైన తెలుగులోని అక్షరాలు ఇప్పటికీ, ఎప్పటికీ కలిసే ఉంటాయని ప్రముఖ సినీ కథ, మాటల రచయిత సుద్దాల అశోక్‌తేజ పేర్కొన్నారు. కవులు, కళాకారులు ప్రాంతీయభేదం విడిచిపెట్టాలని కోరారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం (ప్రరసం) నిర్వహిస్తున్న సాహితీ త్రిధామంలో పాల్గొనటానికి శనివారం ఆయన ఒంగోలు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. విజయవాడలో జరుగుతున్న పుస్తకమహోత్స వంలో పాల్గొనటానికి వచ్చిన తెలంగాణాకు చెందిన రచయిత స్కైబాబాను అడ్డుకోవటం తగదని, ఇటువంటి చర్యల వల్ల ప్రాంతీయవిభేదాలు మరలా తలెత్తే పరిస్థితి వస్తుందని సుద్దాల అన్నారు. ముఖ్యంగా కవులు, కళాకారులకు భాషాబేధం, ప్రాంతీయబేధం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. మరొక ప్రశ్నకు సమాధానంగా సినీ పరిశ్రమకు సంబంధించి జాతీయస్థాయిలో ఇచ్చే పురస్కారాల విషయంలో ఉత్తర భారత దేశం వారి ఆధిపత్య ధోరణి కొనసాగుతుందని, దీంతో దక్షిణభారత దేశం ముఖ్యంగా తెలుగురాష్ట్రాల సినీ కళాకారులకు అన్యాయం జరుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే జాతీయ పురస్కారానికి అర్హమైన ఎన్నో పాటలు తెలుగులో వచ్చినప్పటికీ దాదాపు దశాబ్దన్నర కాలంగా తెలుగు పాటకు పురస్కారం లభించలేదన్నారు. అంతే కాకుండా తొమ్మిది దశాబ్దాల చరిత్రలో కేవలం ముగ్గురు తెలుగు సినీ కవులకు మాత్రమే జాతీయ పురస్కారం లభించిందని ఆయన చెప్పారు. ఇటీవల ప్రకటించిన నంది పురస్కారాలపై ఏర్పడిన గందరగోళం తనను కలచివేసిందని, ఒక జ్యూరి ప్రకటించిన పురస్కారాల గురించి ఇంతగా చర్చించటం, దానికి రాజకీయ రంగు పులమటం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు.

అన్ని సాహిత్యాలకు జానపద సాహిత్యం తల్లివంటిదని, దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సుద్దాల అశోక్‌తేజ అన్నారు. జానపద సాహిత్య అభివృద్ధికి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన చెప్పారు.

అదేవిధంగా మాండలికాలు అనేవి భాషా సంపదలో భాగమని, వాటిని పరిరక్షించటం అటు ప్రభుత్వాలదే కాకుండా ఇటు సాహిత్యవేత్తలపై కూడా ఉన్న గురుతర బాధ్యతని ఆయన గుర్తుచేశారు. సినిమా అనేది సమాజాని ప్రతిబింబమని, ప్రస్తుత సమాజంలో ప్రేక్షకులకు ఏ తరహా సినిమాలు నచ్చుతాయో అటువంటి సినిమాలనే నిర్మాతలు, దర్శకులు వారికి అందిస్తున్నారన్నారు. పౌరాణిక, విప్లవ నేపథ్యం ఉన్న చిత్రాలకు ఆదరణ లభిస్తుందని తాను అనుకోవటం లేదని ఆయన వ్యాఖ్యానించారు.



ప్రతిభతోపాటు వ్యక్తిత్వమూ ఉండాలి

ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ ఉందంతంపై సుద్దాల అశోక్‌తేజ స్పందిస్తూ.. గజల్ శ్రీనివాస్ ఒక మంచి గాయకుడిగా తనకు ఎంతో అభిమానం ఉందని, అయితే అతను లైంగిక వేధింపులకు పాల్పడ్డ విషయం విని ఆశ్చర్యపోయానన్నారు. ఏ కళాకారుడికైనా గౌరవాన్ని తెచ్చేది కేవలం ప్రతిభ మాత్రమే కాదని, అతని వ్యక్తిత్వం ముఖ్యమని ఆయన వ్యాఖ్యానించారు. మంచి వ్యక్తిత్వం కలిగి ఉన్నపుడే మనకు సమాజంలో గౌరవం లభిస్తుందని, అది ఒకసారి కోల్పోతే మరలా ప్రజలు మనలను గౌరవించరని అశోక్‌తేజ పేర్కొన్నారు.



మాట్లాడుతున్న సుద్దాల అశోక్‌తేజ

సంక్రాంతి సందడి ప్రారంభం

- భారీగా క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముగ్గులపోటీలతో శ్రీకారం
- 9 నుంచి రావినూతలలో క్రికెట్ పోటీలు
- 11 నుంచి చీమకుర్తిలో బాలోత్సవమ్

ఒంగోలు, ఆంధ్రజ్యోతి జనవరి 6 : జిల్లాలో సంక్రాంతి సందడి మొదలైంది. పల్లె, పట్టణం తేడా లేకుండా సంబరాలకు వివిధ వర్గాల ప్రజలు సన్నద్ధం అవుతున్నారు. పలు ప్రాంతాల్లో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే అక్కడక్కడా ప్రారంభం కాగా రానున్న వారం రోజుల్లో ఇంకా అధికం కానున్నాయి. కరువు తీవ్రత, వ్యవసాయ రంగం సంక్షోభం ప్రభావంతో రైతులు, రైతుకూలీల్లో పెద్దగా పండుగ వాతావరణం కనిపించక పోయినప్పటికి పలు ప్రాంతాల్లో ఇతర వర్గాల వారు కార్యక్రమాలు నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. పలు రాజకీయ పార్టీలు అనుబంధ విద్యార్థి, యువజన, మహిళా సేవా సంఘాలు, పలు సాహిత్య, సాంస్కృతిక సంస్థలు ప్రధానంగా వీటి నిర్వహణలో ఉత్సాహం చూపుతున్నాయి.

వేడుకలు ప్రారంభించిన ఏబీఎన్ఆంధ్రజ్యోతి

ఈ ఏడాది సంక్రాంతి సందడి జిల్లాలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ముగ్గులపోటీలతో ప్రారంభమైంది. గ్రామీణ సంస్కృతిక, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలిచే ఈ పోటీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతి ఈ ఏడాది కూడా ఏర్పాటు చేసింది. శుక్రవారం ఇంకొల్లులో ఉత్సాహంగా జరగ్గా శనివారం గిద్దలూరులో పోటీలు జరిగాయి. ఆదివారం కనిగిరిలోను, సోమవారం చీరాలలో జరుగనున్నాయి. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలోను ముగ్గులు, ఇతరత్రా పోటీలు నిర్వహిస్తుండగా ఈనెల 11న మండలస్థాయిలో క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లు

మరోవైపు సంక్రాంతి సమయంలో ఆయా ప్రాంతాల్లో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే సంస్థలు ఏ ర్పాట్లలో ఉన్నాయి. ప్రతిఏటా భారీస్థాయిలో రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు ఈనెల 9 నుంచి జరగనున్నాయి. చీమకుర్తిలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి మూడు రోజులపాటు బాలోత్సవం నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. దాదాపు ఆరున్నర దశాబ్దాలుగా ఒంగోలు మండలం కరవదిలో యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి క్రీడాసంబరాల్లో భాగంగా ఈనెల 11 నుంచి చెడుగుడు, పలు క్రీడా పోటీలు జరుగుతాయి. ఇంకా ఆయా ప్రాంతాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం సుమారు 200లకు పైగా గ్రామాలు, ప్రధాన పట్టణాలోని వివిధపేటలలో పలు రకాల పోటీలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక సంక్రాంతి అనంతరం ప్రతి ఏటా ఒంగోలులో భారీస్థాయిలో జరిగే ఎన్టీఆర్ కళాపరిషత్ ఉత్సవాలకు ఈ ఏడాది కూడా ఆ సంస్థ అధ్యక్షుడు, జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు నేతృత్వంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 18నుంచి ఇవి జరగనున్నాయి.



ఆర్టీసీ 359 ప్రత్యేక బస్సులు

మరో వైపు ఇతర ప్రాంతాల్లో నివశిస్తున్న జిల్లావాసులు సంక్రాంతి పర్వదినానికి భారీగా స్వగ్రామాలకు తరలిరానున్నారు. తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని పలు ఇతర జిల్లాలో వివిధ వృత్తులు, ఉద్యోగ, వ్యాపారాలు నిర్వహిస్తున్న వేలాది కుటుంబాలు పండుగ సమయంలో సొంత ఇళ్లకు వచ్చి వెళ్తుంటారు. ఇప్పటికేఆయా ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చే బస్సులు, రైళ్ళలో రిజర్వేషన్లు అన్ని నిండిపోయి వెయింటింగ్ లిస్టులు కన్పిస్తున్నాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర నగరాల నుంచి సాధారణ సర్వీసులకు అదనంగా 359 సర్వీసులను, పండుగ అనంతరం 421 సర్వీసులను ఆర్టీసీ నడుపుతున్నది. అధికంగా కనిగిరి డిపో నుంచి నడుపుతున్నట్లు సమాచారం. కాగా సంక్రాంతి పర్వదినం పేరుతో వ్యాపార వర్గాల వారు పలు రకాల వస్తువులపై ఆఫర్లు ప్రకటించి అమ్మకాలు ప్రారంభించారు.

జూన్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు

ఒక టన్నెల్ పూర్తి చేస్తాం

- అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు
- అర్థవీడు మండలం బోగోలులో జన్మభూమి-మాఊరు గ్రామసభ
- హాజరైన కలెక్టర్ వినయ్‌చంద్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



చంద్రన్న బీమా బాండ్లు అందజేస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌చంద్

అర్ధవీడు(బేస్తవారపేట), జనవరి6: వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయితే పశ్చిమ ప్రకాశం సస్యశ్యామలంగా మారుతుందని, ఈ ఏడాది జూన్ చివరి నాటికి కనీసం ఒక టన్నెల్ పూర్తి చేసి నీటిని విడుదల చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ధేశ్యమని అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. ప్రస్తుతం పనులు నిలిచిపోవడంతో ముఖ్యమంత్రి పాత కాంట్రాక్టర్‌ను రద్దు చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా కొత్త కాంట్రాక్టర్‌కు పనులు ఇచ్చేందుకు టెండర్లు పిలిచారని ఆయన చెప్పారు. శనివారం అర్ధవీడు మండలం బోగోలు గ్రామంలో జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శిద్దా మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుపై సీఎం చంద్రపూర్తి పూర్తిస్థాయిలో దృష్టిసారించారన్నారు. జూన్ చివరి నాటికి కనీసం ఒక టన్నెల్ పూర్తి చేసి నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని చెప్పారు. మన రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. రైతుల కోసం రూ.24వేల కోట్ల రుణామాఫీకి అందించిన ఘనత టీడీపీదేనని, పలుకార్పొరేషన్‌ల ద్వారా రుణాలు అందించి నిరుద్యోగుల జీవనాభివృద్ధికి తోడ్పాటు జరిగిందని చెప్పారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బోగోలులో డ్రైనేజి కోసం రూ.10లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ హయాంలో రూ.420 కోట్లతో పలు అభివృద్ధి కార్యాక్రమాలు జరిగాయన్నారు. అర్ధవీడు మండలంలోని ఎగువ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్టు నీరు వచ్చేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ జన్మభూమి ద్వారా ప్రజల సమస్యలు పరిష్కార మవుతాయన్నారు. గ్రామీణప్రాంతాల్లో పేదలకు అవగాహన కల్పించేందుకు ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికారమిత్రను ఏర్పాటు జరిగిందని చెప్పారు. జిల్లాలో ఇప్పటికి 2600కి.మీ. సీసీరోడ్లు వేయడం జరిగిందని, మరో 950 కి.మీ. మేర మంజూరు జరిగిందని, ఇం కా 1300 కి.మీ. సీసీరోడ్లు వేస్తే పూర్తి స్థాయిలో రోడ్లు ఉంటాయన్నారు. గ్రామ పంచాయ తీ, అంగన్‌వాడీ భవనాలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అంతేగాక ఈ ఏడాది 60వేల గృహాలు మంజూరు జరిగిందని, పేదలకు ఇళ్లపట్టాలు అన్నీ మండలాల్లో ఇచ్చేందుకు ఆర్డీవోలు, తహసీల్దార్‌లకు ఆదేశాలు ఇచ్చానని ఆయన తెలిపారు. దొనకొండ ప్రాంతంలో పలు పారిశ్రామిక కంపెనీలు ఏర్పాటు చేస్తారని, దీంతో నిరుద్యోగులందరికీ ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. అర్ధవీడు ఎంపీపీ నన్నెబోయిన రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ కె.వెంకటలక్ష్మి, ఎంపీటీసీ మాణిక్యమ్మ, బేస్తవారపేట, గిద్దలూరు ఎంపీపీలు వేగినాటి ఓసూరారెడ్డి, కడప వంశీధర్‌రెడ్డి, మార్కాపురం ఆర్డీవో పెంచెల కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



సీనియర్ అసిస్టెంట్ అనుమానాస్పద మృతి

ఒంగోలు క్రైం, జనవరి 6 : ఇరిగేషన్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ యం.హనుమంతరావు(47) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం ఒంగోలులోని ఇరిగేషన్ కార్యాలయంలో జరిగింది. ఇంటికి ఆలస్యంగా వస్తాను ఆఫీస్‌లో పని ఉందని శుక్రవారం రాత్రి హనుమంతరావు తన భార్యకు ఫోన్ చేసి చెప్పాడు. అయితే తెల్లవారినా ఇంటికి రాలేదు. దీంతో కార్యాలయం వద్దకు వెళ్ళి చూస్తే హనుమంతరావు మృతి చెంది ఉన్నాడు. పురుగులమందు తాగి అత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. తాలూకా ఎస్సై మేడా శ్రీనివాసరావు కేసు నమోదు పరిశీలించి కేసు నమోదు చేశారు.

కదులుతున్న బస్సులో నుంచి దూకి వ్యక్తికి గాయాలు

కంభం, జనవరి 6: వేగంగా వెళుతున్న బస్సు రైల్వేగేటు సమీపంలో స్పీడు బ్రేకర్ వద్ద నెమ్మదిగా వెళుతున్న బస్సు నుంచి దూకిన యువకుడికి చేయి విరిగిన సంఘటన కంభం రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. గిద్దలూరుకు చెందిన మెత్తటి హరిశ్చంద్ర ప్రసాద్ అనే యువకుడు గిద్దలూరు వెళ్ళేందుకు మార్కాపురంలో బస్సు ఎక్కాడు. బస్సు కంభం రైల్వేస్టేషన్ సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద వేగం తగ్గించడంతో బస్సుపుట్‌పాత్‌పై నిల్చుని ఉన్న హరిశ్చంద్ర ప్రసాద్ కిందకు దూకడంతో కుడిచేయి విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

లారీని ఢీకొని మోటారుసైక్లిస్టుకు తీవ్ర గాయాలు

జరుగుమల్లి, జనవరి 6: మండలంలోని వావిలేటిపాడు జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొని మోటార్ సైక్లిస్టుకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం రాత్రి జరిగింది. కావలి వైపు వెళ్తున్న లారీకి టైరు పంక్చరుకావడంతో రోడ్డు మార్జిన్‌లో ఆపి వేయించుకుంటున్నారు. ఆ సమయంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మోటార్ సైక్లిస్టు ఢీకొట్టాడు. క్షతగాత్రుడిని స్థానికులు ఆటోలో టంగుటూరు తీసుకెళ్లి ప్రాథమిక వైద్యం చేయించారు. అనంతరం అక్కడి నుంచి ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారని సమాచారం. క్షతగాత్రుడు నెల్లూరు జిల్లా నిడవలూరు మండలం చౌకిచర్ల గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్‌గా గుర్తించినట్లు తెలిసింది. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా తమకు ఇంకా సమాచారం అందలేదని తెలిపారు.

అసభ్యంగా ప్రవర్తించిన యువకుడికి దేహశుద్ధి

- చెప్పుతో కొట్టిన విద్యార్థిని
- పోలీసులకు అప్పగింత

అద్దంకి, జనవరి 6: ఆర్టీసీ బస్టాండ్‌లో ఉండి పాఠశాల, కళాశాలలకు వచ్చే విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే యువకుడికి స్థానికులు, విద్యార్థినులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. స్థానికుల కథనం మేరకు మేదరమెట్లకు చెందిన ఓ యువకుడు గతంలో అద్దంకి పట్టణంలోని ఓ సినిమా హాలులో పనిచేశాడు. ప్రస్తుతం మేదరమెట్లలోనే ఉంటున్నాడు. తరచు అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చి పలు గ్రామాల నుండి బస్సులలో పాఠశాల, కళాశాలలకు వచ్చే విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. విద్యార్థినులు పలు సందర్భాలలో వారించినప్పటికి వినడం లేదు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం సాయంత్రం సదరు యువకుడు ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ విద్యార్థిని జడ పట్టుకొని లాగాడు. అంతటితో ఆగకుండా అద్దంకి నుండి పోలవరం వెళ్తున్న బస్సులో ఆ యువకుడు కూడా తిమ్మాయిపాలెం వరకు వెళ్లి విద్యార్థిని హెచ్చరించాడు. దీంతో భయపడిన విద్యార్థిని విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం విద్యార్థినితో పాటు తండ్రి కూడా బస్సులో అద్దంకి వచ్చాడు. ఆ సమయానికి ఆ యువకుడు ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్నాడు. దీంతో ఆ యువకుడిని విద్యార్థిని గుర్తించింది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు కోపోద్రిక్తులై యువకుడిని చితకబాదారు. విద్యార్థిని కూడా చెప్పుతో యువకుడి చెంప చెళ్లుమనిపించింది. ఆ యువకుడిని చూసిన పలువురు ప్రయాణికులు ఇదే వ్యక్తి తరచు ఆర్టీసీ బస్టాండ్‌లో తారసపడుతూ విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని పోలీసుల దృష్టికి తీసుకు వచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ సుబ్బరాజు సంఘటనా స్థలానికి వచ్చి యువకుడిని విచారించి కౌన్సిలింగ్ నిర్వహించారు.



యువకుడిని విచారిస్తున్న ఎస్‌ఐ సుబ్బరాజు

శింగరకొండ ఘాట్‌లో ఆటో బోల్తా - 9 మందికి గాయాలు

- క్షతగాత్రులలో నలుగురు చిన్నారులు
- అంతా చిత్తూరు జిల్లావాసులు

అద్దంకి, జనవరి 6: శింగరకొండలో కొండ పై ఉన్న లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు ఆటోలో వెళ్ళి వస్తుండగా ఘాట్ రోడ్డు మలుపు వద్ద ఆటో బోల్తా పడి తొమ్మిదిమందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులలో నలుగురు చిన్నారులు ఉన్నారు. చిత్తూరు జిల్లా నిమ్మనపల్లెకు చెందిన 172 మంది భక్తులు గురువారం ఉదయం 4 దివ్యదర్శనం బస్సులలో బయలుదేరారు. శనివారం సాయంత్రం 4-30 గంటల సమయంలో శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి చేరారు. రాత్రి శింగరకొండ లో బస చేసి ఆదివారం ఉదయం ప్రసన్నాంజనేయస్వామిని దర్శించుకొని బయలుదేరి శ్రీకాళహస్తి వెళ్ళాల్సి ఉంది. సాయంత్రం 4 గంటల నుండి 5 వరకు శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆలయశుద్ధి కోసం మూసి ఉండటంతో కొందరు భక్తులు కొండపై నున్న లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు వెళ్ళారు. కొంత మంది భక్తులు మెట్ల మార్గంలో వెళ్ళగా రెండు కుటుంబాలకు చెందిన 11మంది మాత్రం ప్రత్యేకంగా ఒక ఆటోను అద్దెకు మాట్లాడుకొని వెళ్ళారు.

లక్ష్మీనరశింహస్వామిని దర్శించుకొని తిరిగి వచ్చే క్రమంలో ఘాట్ రోడ్డు లో మలుపు వద్ద ఆటో అదుపు తప్పి బో ల్తా పడింది. ఆటో రోడ్డు మార్జిన్ లో రక్షణ కోసం ఏర్పాటు చేసిన రాయి ని తగిలి ఆ గడంతో ప్రమాద తీ వ్రత కొంతమేరా తగ్గింది. ఈ ప్రమాదంలో చిత్తూరు జిల్లా మండల కేంద్రమైన సోమల కు చెందిన పోలూరు బేబీ రాజారత్నం, మండల కేంద్రమైన నిమ్మలపల్లికి చెందిన చం ద్రగిరి ఈ శ్వరయ్య, కుమారుడు పవన్, మరో ఇద్దరు చిన్నారులు చం ద్రగిరి జయవర్ధన్, నిహారిక, మరో చిన్నారి లకు గాయాలు అయ్యాయి. మరో ముగ్గురికి కూడా స్వల్ప గాయాలు అయ్యాయి. ఈశ్వరయ్య కు బలమైన గాయాలు కాగా చిన్నారి పవన్ తలకు కూడా గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ సుబ్బరాజు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో క్షతగాత్రులను అడిగి వి వరాలు తెలుసుకున్నారు.



ఘాట్ రోడ్డులో బోల్తా పడ్డ ఆటో



తీవ్రంగా గాయపడ్డ రాజారత్నం



తీవ్రంగా గాయపడ్డ చిన్నారి పవన్

కొత్తరేషన్ కార్డుల్లో తప్పులను సవరిస్తాం

- జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి

ఒంగోలునగరం, జనవరి 6: జన్మభూమి కార్యక్రమంలో కొత్తగా పంపిణీచేస్తున్న రేషన్ కార్డుల్లో ఉన్న తప్పులను సవరించాలని జిల్లాలోని తాహశీల్దార్లకు తగిన ఆదేశాలు జారీచేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శనివారం ఆంధ్రజ్యోతి మినీలో 'తప్పుల తడక' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. రేషన్‌కార్డులపై ఫొటోలేకపోతే సంబంధిత కార్డుదారుల నుంచి ఫొటో సేకరించి కార్డుపై అతికించి లామినేషన్ చేయాలన్నారు. ఆ ఫోటోను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తాహసీల్దార్లను ఆదేశించినట్లు ఆమె పేర్కొన్నారు. అదే విధంగా కార్డుల్లో పేర్లు తప్పు ఉన్నా, కుటుంబ సభ్యుల పేర్లు తప్పుగా నమోదు అయినా వాటిని సవరించేందుకు అవ కాశం ఉందని ఆమె పేర్కొన్నారు. కార్డులు పంపిణీ చేయునప్పుడు కార్డుదారుని నుంచి రూ.10 తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు ఒకే కార్డులో పేరు ఉండి ఆ కార్డులోని కొంత మంది సభ్యులు వేరుగా కార్డును తీసుకోదలిస్తే వెంటనే వారు సమీపంలోని మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

ప్రైవేటు కాలేజీ బస్సు బోల్తా - త్రుటిలో తప్పిన ప్రమాదం

నాగులుప్పలపాడు, జనవరి 6 : ఒంగోలు సమీపంలో ఉన్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజి బస్సు శనివారం ఉప్పుగుండూరు పరిసర ప్రాంత గ్రామాలనుండి విద్యార్థులను ఎక్కించుకొని ఒంగోలు వెళ్తోంది. నాగన్న వాగు సమీపంలో రోడ్డు మార్జిన్‌లోకి అదుపు తప్పి బోల్తా కొట్టింది. సుమారు 30 మందికిపైగా విద్యార్థులు బస్సులో ఉన్నారు. విద్యార్థులు బస్సు అద్దాలు పగులకొట్టి బయటికొచ్చారు. ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఎస్సై అజయ్‌బాబు ఘటనా స్థలానికి వెళ్లి విద్యార్థులను వైద్యశాలకు తరలించారు. ఆర్టీఓ నాయక్ ఘటనాస్థలానికి వెళ్లి బస్సును పరిశీలించారు.



రోడ్డు మార్జిన్‌లో బోల్తా పడిన బస్సు



నిందితుడితో పోలీసులు

ఆభరణాల అపహరణ కేసులో నిందితుడి అరెస్టు

ఒంగోలు క్రైం, జనవరి 6 : మహిళల మెడలల్లో బంగారు ఆభరణాలు లాక్కెళ్ళే దొంగను అరెస్టు చేసినట్లు తాలూకా ఇన్‌స్పెక్టర్ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 23న రాజీవ్‌నగర్‌లో రెబ్బవరపు సబ్బాయమ్మ నడుచుకుంటూ వెళుతుండగా ఆమె మెడలో బంగారం గొలుసు లాక్కొని దొంగ పరారీ అయ్యేందుకు యత్నించాడు. అయితే దొంగను పరిసర ప్రాంతవాసులు పట్టుకున్నారు. నెలూరు చెందిన కంది జగదీష్‌గా పోలీసులు గుర్తించారు. దీంతో ఈతరహా నేరం గత ఏడాది ఆక్టోబర్ నెలలో స్థానిక సుంద ర్‌నగర్‌లో జరిగింది. సుభాషిణి అనే మహిళ మెడలో బంగారు ఆభరణాలు లాక్కెళినట్లు జగదీష్ విచారణలో అంగీకరించినట్లు, దాంతో జగదీష్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు.

ఎలుకల మందు తిని యువతి మృతి

నాగులుప్పలపాడు, జనవరి 6 : తల్లి మందలించిందని మనస్తాపానికి గురై యువతి గురువారం ఎలుకల మందు తిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మండలంలోని ఉప్పుగుండూరుకు చెందిన జడా కావ్య (21) ఇంట్లో పనులు చేయలేదని తల్లి మందలించడంతో ఆమెను భయపెట్టేందుకు ఎలుకల మందు తినింది. అపస్మారక స్థితిలోకి చేరడంతో తల్లిదండ్రులు గమనించి 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించగా శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని శనివారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

గిద్దలూరు



కంభంలో వేపచెట్టుకు ధారగా పాలు

పూజలు చేసిన స్థానికులు

కంభం, జనవరి 6: కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం సమీపంలోని యల్.బి.యస్ నగర్ సమీపంలో వేపచెట్టుకు శనివారం ఉదయం ధారగా పాలు కారాయి. స్థానికులు ఆ చెట్టుకు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు.

సంక్షిప్తం

బొల్లుపల్లెలో వైద్యశిబిరం పరిశీలన



వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

అర్ధవీడు(బేస్తవారపేట), జనవరి 6: అర్ధవీడు మండలంలోని బొల్లుపల్లెలో శనివారం జరిగిన జన్మభూమి మాఊరు కార్యాక్రమంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని మార్కపురం ఆర్డీవో పెంచల కిశోర్, తహసీల్దార్ ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలకు వైద్యసేవలు పూర్తి స్థాయిలో అందించాలని కోరారు. వైద్యశిబిరంలో సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

కంభం, జనవరి 6: కంభం, కందులాపురం పరిధిలోని 132/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మాదా శ్రీనివాసులు శనివార ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

నేడు పాఠశాలలు నిర్వహించాలి

కొమరోలు, జనవరి 6: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా డీఈవో ఉత్తర్వుల మేరకు ఆదివారం పాఠశాలలను నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలను నిర్వహించి జన్మభూమి మా ఊరు కార్యక్రమంలోని షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యం నిర్వహించాలని తెలిపారు.

డిజిటల్ తరగతి గదులు ప్రారంభం

ముండ్లపాడు (గిద్దలూరు), జనవరి 6: ముండ్లపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదులను గంజి వీరయ్య, టెక్స్‌మో మోటార్స్ డీలర్ పరుచూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కడియం లక్ష్మీదేవి, విద్యాకమిటీ ఛైర్మన్ డి.జనార్ధన్, హాస్టల్ వార్డెన్ మంత్రినాయక్, యూత్ నాయకులు కలువా సుబ్బారావు, హైస్కూల్ హెచ్‌ఎం వి.గిరిధరశర్మ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే పథకాల ప్రయోజనం

- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి
- యర్రబాలెంలో ఇళ్ల పట్టాల పంపిణీ

కంభం, జనవరి 6: అవగాహనతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందగలుగుతామని, ప్రతి ఒక్కరూ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. జన్మభూమి-మాఊరు గ్రామసభలలో భాగంగా శనివారం మండలంలోని యర్రబాలెం సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు తమ ప్రగతి నివేదికతో పాటు గతంలో వచ్చిన అర్జీలు ఎంత మేరకు పరిష్కరించారో ప్రజలకు తెలియజేయాలన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు తాను 2 వేల పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం యర్రబాలెం గ్రామంలో 139 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నప్రాసన, కుటుంబ సరఫరా కార్డులు, పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాలెయ్య, సర్పంచి ఆదినారాయణ, మాజీ సర్పంచి చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నారు అశోక్‌రెడ్డి, రెయిన్‌బో చెన్నకేశవులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



యర్రబాలెం జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

సమస్యలు పరిష్కరించుకోవాలి

కొమరోలు, జనవరి 6: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని మార్కాపురం డివిజన్ ఆర్‌అండ్‌బీ ఈఈ, మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని రెడ్డిచెర్ల, ఇడమకల్లు పంచాయతీల్లో సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామసర్పంచ్‌లు మూర్తా రాజేశ్వరి, వెంకటేశ్వరరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మహేశ్వర్‌రెడ్డి బహుమతులను అందజేశారు. గర్భవతులకు సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.నరసయ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏపీఎం శ్రీరామ్, ఎంఈవో వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి ముగ్గులను పరిశీలిస్తున్న తహసీల్దార్



సీమంతాలు చేస్తున్న అధికారులు

జన్మభూమిలో సమస్యల పరిష్కారం

బేస్తవారపేట, జనవరి 6: జన్మభూమిలో ప్రజల అర్జీలకు త్వరతిగతన పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ కె.నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పందిళ్ళపల్లెలో జరిగిన కార్యాక్రమంలో విద్యార్థులు వేసిన సంక్రాంతి ముగ్గులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కర్నాటి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని చెట్టిచెర్ల గ్రామంలో సర్పంచి తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యాక్రమంలో ఎంపీడీవో యం.దస్తగిరి పాల్గొని అర్హులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాచర్ల, జనవరి 6: పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటి ద్వారా ఆర్థికాభివృద్ధి చెందాలని మండల ప్రత్యేక అధికారి జి.నాగేశ్వరరావు అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం శనివారం మండలంలోని చోళ్ళవీడు, చినగానిపల్లె గ్రామాలలో జరిగింది. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలు అందించే బాధ్యత ప్రతి అధికారి తీసుకోవాలన్నారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి మాట్లాడుతూ చోళ్ళవీడులో 144 మందికి స్కాలర్‌షిప్ రూ.1,48,800, చినగానిపల్లెలో 74 మందికి రూ.88,800 అందచేయడం జరిగిందన్నారు. నలుగురికి రేషన్‌కార్డులను తహసీల్దార్ కె.ఎలిజబెత్‌రాణి అందజేశారు. ఇద్దరికి చంద్రన్న బీమానగదును అందజేశారు. వడ్డీలేని రుణాల కింద 35 గ్రూపులకు చినగానిపల్లె గ్రామంలో రూ.6.19 లక్షలు, చోళ్ళవీడులో 51 గ్రూపులకు రూ.3.98 లక్షలు అందచేశారు. ఈ కార్యక్రమంలో చోళ్ళవీడు సర్పంచి ముత్యాల మధు, చినగానిపల్లె సర్పంచి టి.పెద్దిరాజు, హౌసింగ్ ఏఈ షేక్ ఖదీర్‌భాషా, ఏవో షేక్ మహబూబ్ భాషా, ఏపీవో మహాలక్ష్మి, ఉపాధి హామీ ఈసీ షేక్ తమీమ్, పగడాల రమేష్, పగడాల శ్రీరంగం పాల్గొన్నారు.

స్పెల్‌బీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

గిద్దలూరు, జనవరి 6: ఆంగ్లభాష మీద పట్టు సాధించి ఆత్మవిశ్వాసం పెంపొందించే చర్యలలో భాగంగా యర్రగొండపాలెం చెంచుబాలుర గిరిజన గురుకుల పాఠశాలలో జరిగిన స్పెల్‌బీ పోటీ పరీక్షలో గిద్దలూరు గిరిజన గురుకుల బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఎం.కుమార్‌రాజా 5వ తరగతి స్థాయిలో, ఆర్.బాలాజీనాయక్ 4వ తరగతి స్థాయిలో ప్రథమ స్థానం పొందారు. జిల్లాలోని 16 గిరిజన గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీలలో పాల్గొనగా పాఠశాలకు చెందిన ఇరువురికి ప్రథమ స్థానం లభించింది. ప్రతిభ చూపిన విద్యార్థులను, గైడ్‌టీచర్‌గా వ్యవహరించిన శ్రీనివాసులును శనివారం ప్రిన్సిపాల్ ఎం.గురుస్వామిరెడ్డి, వార్డెన్ ఐ.లక్ష్మీనాయక్ అభినందించారు.



విజేతలకు డిక్షనరీలు అందచేస్తున్న ప్రిన్సిపాల్ గురుస్వామిరెడ్డి

క్రికెట్ టోర్నమెంట్



మ్యాచ్ అనంతరం పరస్పరం అభినందించుకుంటున్న ఆటగాళ్లు

అర్ధవీడు(బేస్తవారపేట), జనబరి 6: అర్ధవీడు మండలంలోని పాపినేనినిపల్లెలో శ్రీఅవధూత రామయోగి తాత స్వాములవారి తిరునాళ్ళ సందర్భంగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంటులో శనివారం పలు మండలాల నుంచి క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. అయ్యవారిపల్లె, కంభం, మల్లాపురం, బొల్లుపల్లెకు చెందిన క్రికెట్ జట్లు శనివారంలో పోటీ పడ్డాయి.

వెంకటసుబ్బయ్యకు ఎమ్మెల్యే నివాళులు



వెంకటసుబ్బయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

గిద్దలూరు, జనవరి 6: శుక్రవారం గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ న్యాయవాది వాగిచెర్ల వెంకటసుబ్బయ్య మృతదేహానికి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ సర్పంచి దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

నెమలిగుండ్లలో పూజలు

రాచర్ల, జనవరి 6: మండలంలోని నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయంలో శనివారం పెద్దసంఖ్యలో భక్తులు పూజలు చేశారు. భక్తులు గుండంలో స్నానం ఆచరించి రంగనాయకస్వామిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గోపాలక్రిష్ణయాదవ సత్రంలో వచ్చిన భక్తులకు జెపుల్లలచెరువు గ్రామానికి చెందిన సాదం నెమిలయ్య, రాజమ్మ దంపతులు అన్నదానం నిర్వహించారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ - హలో
శ్రీనివాస - హేయ్ పిల్లగాడా
వెంకటేశ్వర - ఎంసీఏ
నటరాజ్ - ఖాకీ

కలెక్టర్ వినయ్‌చంద్‌కు సన్మానం


కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీపీ

బేస్తవారపేట, జనవరి 6: కలెక్టర్ వినయ్‌చంద్‌ను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి బేస్తవారపేట జంక్షన్‌లో పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ గిద్దలూరు నియోజకవర్గం ఎంతో వెనుకబడిన ప్రాంతమని ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి మాట్లాడుతూ బేస్తవారపేటలో తాగునీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం మధ్యాహ్నం అటవీ శాఖామంత్రి శిద్దారాఘవరావును ఘనంగా పూలమాలతో సన్మానించి స్వాగతం పలికారు.

14న జిల్లా స్థాయి పౌరాణిక పోటీలు

కొత్తపట్నం, జనవరి 6: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 14వ తేదీన కొత్తపట్నంలో పాటల పోటీలు, పౌరాణిక ఏకపాత్రాభినయం పోటీలను నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు భేతాళ రమేష్‌బాబు, మద్దెల కోటిరెడ్డి తెలిపారు. మధ్యాహనం 2 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. పాటల పోటీలో పాల్గొనే వారు రెండు పాటలు మాత్రమే పాడాల్సి ఉంటుంది. పాటల పోటీల్లో మొదటి, రెండు, మూడు, నాలుగు బహుమతులుగా రూ.4వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యి అందజేయనున్నట్లు తెలిపారు. పౌరాణిక ఏకపాత్రాభినయం పోటీలకు 15 నిమిషాల వ్యవధి ఇస్తామన్నారు. తబల హార్మోనియం, కమిటీ వారే సమకూర్చుతారు. మేకప్ కూడా కమిటీ వారే ఏర్పాటు చేస్తారని వారు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి, రెండవ, మూడవ, నాలుగవ బహుమతులుగా రూ.5 వేలు, రూ.3వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యి అందజేస్తామన్నారు. ఇతర వివరాలకు 8143803415 నంబర్‌లో సంప్రదించాలని వారు కోరారు.

యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

యాదవ జేఏసీ కన్వీనర్ మిరియం శ్రీనువాసులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6: ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి యాదవులకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించాలని కోరుతూ ఈనెల 29న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు యాదవ జేఏసీ జిల్లా కన్వీనర్ మిరియం శ్రీనివాసులు తెలిపారు. స్థానిక యాదవ జేఏసీ కార్యాలయంలో శనివారం జరిగిన నియోజకవర్గ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 16 శాతం జనాభా కలిగి అనాదిగా పశుపోషకులుగా, గొర్రెలు, మేకల పెంపకం దారులుగా చాకిరీ చేస్తూ కాలం వెల్లదీస్తున్న యాదవ జాతి సామాజికంగా అనేక అవమానాలను ఎదుర్కొంటుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అన్ని విధాలుగా యాదవులను అణిచి వేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. 29న జరిగే ధర్నాలో జిల్లాలోని యాదవులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే. కోటి, బేళ్ళ శ్రీనివాసులు, తుమ్మకూరి దొర, దూళ్ళ అప్పారావు, కొమ్మనబోయిన శివయ్య, రావులపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు ఆశాభంగం

- 14 మండలాల్లో 20 వేల అర్జీలు
- పంటనష్టంపై చర్యలు శూన్యం
- ఆందోళనలో మిర్చి రైతులు



ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు(ఫైల్), ఇన్‌సెట్లో వచ్చిన దరఖాస్తులు

మార్కాపురం, జనవరి 6: తీవ్ర వర్షాభావంతో భూగర్భజలాలు అడుగంటి గతేడాది మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో పాటు ధర కూడా దిగజారడంతో పండించిన కొద్దిపాటి పంటకు కూడా గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పులపాలయ్యారు. ఈ క్రమంలో రైతు సంఘం నాయకులు మిర్చి రైతులకు జరిగిన నష్టంపై విచారణ జరిపి వారికి న్యాయం చేయాలంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రిని కలిశారు. ఆయన ఆదేశాల మేరకు హార్టికల్చర్ అధికారులు పరిశీలన చేస్తామని చెప్పటంతో ఆశపడిన రైతులు గతేడాది ఆగస్టులో ఆర్డీవో కార్యాలయంలో అర్జీలు అందజేశారు.

చర్యలు తీసుకోని అధికారులు...

పశ్చిమ ప్రాంతంలోని 15 మండలాల పరిధిలో దాదాపు 50 వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశారు. భూగర్భజలాలు పూర్తి స్థాయిలో పడిపోవడంతో నీరు లేక పంట నిలువునా ఎండిపోయింది. పంట నష్టం పరిహారం కోసం 15 మండలాల నుంచి 20,106 మంది రైతులు ఆర్డీవో కార్యాలయంలో అర్జీలు అందజేశారు. వచ్చిన అర్జీలను మండలాల వారీగా వేరు చేసి ఆర్డీవో ఉన్నతాధికారులకు పంపించారు. ఇంతవరకూ బాగానే ఉన్నా తరువాత ఉద్యానవన శాఖాధికారులు కానీ, వ్యవసాయ శాఖాధికారులు కానీ ఈ విషయంపై స్పందించలేదు. దీంతో గతేడాది పంట నష్టంపై ఇప్పుడు వివరాలు సేకరించి చర్యలు తీసుకునే అవకాశాలు లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మండలాల వారీగా వచ్చిన అర్జీలు

అర్థవీడు	316
దోర్నాల	1978
గిద్దలూరు	300
మార్కాపురం	2408
పెద్దారవీడు	2044
పుల్లలచెరువు	4893
త్రిపురాంతకం	803
ఎర్రగొండపాలెం	2277
రాచర్ల	2165
కంభం	47
బేస్తవారిపేట	448
కొమరోలు	44
తర్లుపాడు	1490
కొనకనమిట్ల	893

విద్యుత్‌లైను ఏర్పాటు చేయాలని వినతి

రాచర్ల, జనవరి 6: చోళ్ళవీడు నుంచి చినగానిపల్లె వెళ్లే రహదారి వెంట విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని చిన్ని సేవాసంస్థ అధ్యక్షుడు ఎం.శ్రీకాంత్ మండల ప్రత్యేక అధికారి జి.నాగేశ్వరరావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. చోళ్ళవీడు నుంచి చినగానిపల్లె వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు విద్యుత్‌లైన్ వేయలేదని, దీనితో రాత్రి సమయంలో గ్రామానికి రావాలంటే చీకటిలో విషసర్పాల బారినపడి అనేక మంది ప్రమాదాల పాలైన సంఘటనలు జరిగాయని ఆయన అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. చినగానిపల్లె ఎస్సీపాలెంలో మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్ ఊరికి దూరంగా ఉందని, దీనితో తాము విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. అలాగే జన్మభూమిలలో అనేకసార్లు అర్జీలు ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదని, అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా దీనికి స్పందించిన ప్రత్యేక అధికారి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర పెన్షన్ సాధన సమితి

ధర్నాను జయప్రదం చేయాలి

కంభం, జనవరి 6: రాష్ట్ర పెన్షన్ సాధన సమితి పిలుపు మేరకు 9వ తేదీ మంగళవారం ప్రభుత్వ ఉద్యోగులు తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కంభం తాలూకా పెన్షన్ సాధన సమితి కన్వీనర్ సి.హెచ్.ఆర్.ఆర్.ప్రసన్న పిలుపునిచ్చారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం కంభం, బేస్తవారిపేట, అర్థవీడు మండలాల ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు అందరూ పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

ఒంగోలు విద్య, జనవరి 6: నెల్లూరులోని సెయింట్ జాన్స్ హైస్కూలులో ఈనెల 3నుంచి మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి బాలల గణిత పర్యావరణ ప్రదర్శనలో ప్రకాశం జిల్లా విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈ ప్రదర్శనకు రాష్ట్రం లోని 13 జిల్లాల నుంచి 234 ప్రదర్శితాలు రాగా వాటిలో 50 ప్రదర్శితాలను దక్షిణభారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేశారు. ఎంపికైన 50 ప్రదర్శితాలలో జిల్లా విద్యార్థుల 9 ప్రదర్శితాలు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణం. ఈ సంద్భంగా రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా నుంచి 18 ప్రదర్శితాలను రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో ప్రదర్శించగా అందులో సగం ప్రదర్శితాలను ఉత్తమమైనవిగా గుర్తించి దక్షిణ భారత స్థాయికి ఎంపిక చేశారు. ఈనెల 8నుంచి 11 వరకు సికింద్రాబాద్‌లోని సెయింట్ పాట్రిక్ హైస్కూలులో జరగనున్న దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయిర్‌లో వీటిని ప్రదర్శిస్తారు.

ఎంపికైన ప్రదర్శితాలు ఇవీ..

ఒంగోలు శివాని పబ్లిక్ స్కూలు విద్యార్థి యు.వెంకట సాయి కుసుమ ప్రదర్శించిన నేచురల్ వాటర్‌ఫిల్టర్ ఆరోగ్యం, స్వస్తత అంశంలో ఎంపికైంది. కొనగానివారిపాలెం జడ్పీ హైస్కూలు విద్యార్థులు టి. జయకృష్ణ, టి.ధనూష్‌లు ప్రదర్శించిన స్వయం శుభ్ర మూత్రశాల(బృంద విభాగంలో), వనరుల యాజమాన్య ఉప అంశంలో ఈదుమూడి జడ్పీ హైస్కూలు విద్యార్థి పి. మనోజ్ తయారు చేసిన బహుళ ప్రయోజనాల వ్యవసాయ యంత్రం, వేముల పాడు జడ్పీ హైస్కూలు విద్యార్థులు ఎం. యోగి, డి. గోపీలు తయారు చేసిన టర్బోపాక్ ఎగ్జిబిట్ ఎంపికైంది. వ్యర్థాల నిర్వహణ, నీటి నిర్వహణ అనే అంశంలో టీచర్ విభాగంలో ఎంఎస్ మీర్జాన్ తయారు చేసిన రీవర్ క్లీనర్‌షిప్ ఎగ్జిబిట్, రవాణా సమాచార వ్యవస్థ ఉప అంశంలో కామేపల్లి జడ్పీ హైస్కూలు విద్యార్థిని గోపీకాప్రియ తయారు చేసిన ఆల్కాహాల్ డిటెక్టర్ 4 స్టెప్ వెహికిల్ సిస్టం ఎగ్జిబిట్, టీచర్స్ విభాగంలో జడ్పీ హైస్కూలు ఇసుక దర్శి ఎన్. నాగేశ్వరరావు తయారు చేసిన డిటెక్షన్ ఆఫ్ డ్రైవర్స్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ వెహికల్స్ ఎగ్జిబిట్, డిజిటల్ సాంకేతిక పరిష్కారాలు అనే ఉప అంశంలో ఇసుక దర్శి జడ్పీ హైస్కూలు విద్యార్థి పి. కిషోర్ తయారు చేసిన ఆటోమెటిక్ రిగ్గింగ్‌లెస్ ఓటింగ్‌మిషన్ ఎగ్జిబిట్, గణిత నమూనాలో మేదర మెట్ల జడ్పీ హైస్కూలు విద్యార్థి జే. క్రాంతికుమార్ తయారు చేసిన ఇజీ లెర్నింగ్ మెథడ్ ఆఫ్ మాథ్స్ ఎగ్జిబిట్‌లో దక్షిణ భారత స్థాయి ప్రదర్శనకు ఎంపిక య్యాయి. విద్యార్థులను డీఈవో బిఎస్ సుబ్బా రావు, ఉప విద్యాధికారులు దయానందం, సుజాత, సుబ్బరత్నం, కాశీశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు అభినందించారు.

వేములకోట హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 6: మండలంలోని వేములకోట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శన రాష్ట్ర స్థాయి నుంచి దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు యం. తిరుపతిరెడ్డి తెలిపారు. నెల్లూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో సైన్స్ ఉపాధ్యాయులు టి.యన్.జగన్నాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బి. గోపి, యు. శివశంకర్, యం. దుర్గా నాగార్జునరెడ్డిలు రూపొందిన టర్మో పాట్ ప్రాజెక్టు సికింద్రబాదులో జరిగే దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన ముగింపు సభలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ విద్యార్థులకు ప్రశంసాపత్రం, బహుమతి అందజేశారు.

సీఎం వ్యాఖ్యలు బాధాకరం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాసాని కృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6: విశాఖపట్నంలో మత్స్యకారుల పట్ల సీఎం వ్యాఖ్యలు బాధ కలిగించాయని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కుల సంఘాల సమాఖ్య నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే క్షమపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో సమాఖ్య అధ్యక్షుడు రాసాని కృష్ణ, కన్వీనర్ గొల్లపోతు గోవర్ధన్‌రావు, అగ్నికులక్షత్రియ అధ్యక్షుడు చాపల రమణయ్య, న్యాయవాది నాయుడు ఈశ్వరరావులు మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం మత్స్యకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతినిధులు, నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించేందుకు వెళ్ళిన వారిపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వీరు ఖండించారు. పేద మత్స్యకారులు తమ హామీలు నేరవేర్చాలని ధర్నాలు, బంద్‌లు చేయకుడదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం విధానాలను మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి. వెంకటేశ్వర్లు చిప్పల నాగరాజు, కే. బ్రహ్మయ్య, కే. నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం కలర్ ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్

గోల్డ్ ఫైనాన్స్

n గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. **96427 96420, 96427 96421**

AJO-433414

DISTANCE EDUCATION

n ANU దూర విద్య ద్వారా ఎట్టి విద్యార్హత లేకుండా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc All గ్రూప్స్‌లో చేరుటకు సం॥ శ్రీ లక్ష్మీ శ్రావణి డిగ్రీ కాలేజి, ఒంగోలు. సెల్: **9966789074, 8331847522**

AJO-751

ఆయుర్వేద పరిష్కారం

n "అన్నిరకముల క్యాన్సర్స్‌కి కేరళ ఆయుర్వేద మందులు" పిల్లల కొరకు, సెక్స్ సమస్యలు, కిడ్నీ పసరుతిత్తిలో రాళ్ళు, గర్భ సంచి గడ్డలు ఆపరేషన్ లేకుండా పరిష్కారం. **80749 06299.**

AJO-433432

జ్యోతిష్యం

n శ్రీ లక్ష్మీ గణపతి జ్యోతిష్యాలయము జెమిని స్కూల్ ఎదురు, 2/12 బ్రాడీపేట, గుంటూరు-2. ఫోన్: 9394309638, 9390025758

AJG-442595

WANTED

n ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 9640134854, 9640135089.

AJY-438672

PLOT FOR SALE

n చీరాల ILTD కాలనీ ఆఫీసర్స్ క్లబ్ వద్ద నార్త్ ఫేసింగ్ ప్లాట్ అమ్మబడును. (రెండు సగములుగా / భాగములుగా కూడా) మూర్తి **ఫోన్: 9959226383**

AJH-411665

BUSINESS OFFER

n రూ.500 పెట్టుబడితో నెలకు అధికంగా లాభాలను ఆర్జించే అద్భుతమైన అవకాశం కొరకు సంప్రదించండి ☎ **9100889946 / 9100889947**

AJH-15888

BUSINESS OFFER

n శ్రీనివాస క్యాండిల్స్ మర్కాపురం కొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు 700/- సంపాదించుకోండి. అచ్చు, మైనం మేము అమ్ముతాం. తయారైన క్యాండిల్స్ మేము కొంటాము. సం॥ 7660989825.

AJY-438382

వెంకటేశ్వర కార్ ట్రావెల్స్

n వెంకటేశ్వర కార్ ట్రావెల్స్, మంగమూరు రోడ్డు, ఒంగోలు Any Time Any Car, Cont- 8897700048. గమనిక: డ్రైవర్ ఉద్యోగాలు కలవు.

AJO-433502

ఫ్లాష్.. ఫ్లాష్.. ఫ్లాష్

n "ఒంగోలుకు చుట్టుప్రక్కల ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ సంస్థలకు వ్యాపారులకు" ఒంగోలు నుండి 60కి.మి వరకు హోమ్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్ ఖాళీ స్థలాల మీద, రేకుల ఇల్లుకు (IT రిటర్న్స్ లేక పోయిన) సర్వీసు కలదు. Easy Home Loans, Ongole: **87121 10700, 7032616827.**

AJO-433424

ASTROLOGY

n వశీకరణం, చేతబడి, ప్రేమ, పెళ్లి, కుటుంబ సమస్యలు, నిధి నిక్షేపాలు, ఆర్థిక, ఆరోగ్య, కాళీమాత పూజచేసి పరిష్కారం చూపబడును. సం॥ 9885126273

AJV-419650

ఉద్యోగావకాశాలు

n Recruiting for International & Domestic Calling Payscale 8k to 16K. Walk in from 9th Jan to 15th Jan 9:00-18:00hrs. Excellar Into Services, IT Park, Autonagar, Phycare Building, 1st Floor, Mangalagiri. Ph: 9515946581

AJG-448556

స్థలం అమ్మకము

1016 చ॥గ॥ల కమర్షియల్ స్థలం అమ్మకము

n గుంటూరు సిటీ నందు పొన్నూరు రోడ్‌లో, శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ఎదురు 1016 చ॥గ॥ల స్థలం షాపింగ్ కాంప్లెక్స్‌లకు, వ్యాపార సముదాయాలకు, కార్ బైక్ షోరూమ్‌లకు అనువైన కమర్షియల్ స్థలం, మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 8అ॥ల కాంక్రీట్ ప్రహరీ, 3ఫేస్ కరెంట్,వాటర్ బోరు, డస్ట్ ఫుల్లింగ్ రెండు కలర్డు ర్యాంపులు, రెండు పెద్ద గేట్లతో, అమ్మకానికి కలదు. ఫోన్: **9573268961, 8186814894**

AJG-448315

LOANS

n పర్సనల్, ప్రాపర్టీమార్టిగేజ్, అగ్రికల్చర్ బిజినెస్‌లోన్ 1లక్ష నుండి 80 లక్షల వరకు చేయబడును. తక్కువ వడ్డీ రూ-1/-. సెల్ : 8179519683, 7993127621.

AJC-446864

WANTED

n ఇంటర్ నేషనల్ కం.లో పార్ట్/ఫుల్ టైమ్ చేస్తూ రాయాల్టి ఇన్‌కమ్ సంపాదించే అవకాశం. వ:21+, అర్హత : ఏదైన డిగ్రీ, రిటైర్డ్ పర్సన్స్, గృహిణులు. **సెల్ : 79894 84669**

AJB-2611

సోలార్ వాటర్ హీటర్స్

n ఉచితం! ఉచితం!! ట్రాన్స్‌పోర్టు & ఇన్‌స్టాలేషన్ @ V-GUARD సోలార్ వాటర్ హీటర్ సిస్టమ్స్ జనవరి నెల కొనుగోలుపై, సెల్: **98497 59598.**

AJO-433427

WANTED(FEMALE)

n Wanted Nursing Staff నర్సులు-3, Qua: GNM/B.Sc నర్సింగ్, Salary: 13500 CTC, 8½ duty hours, Weekly off 4 days per month, HCG MNR క్యాన్సర్ సెంటర్, ఒంగోలు. సెల్: **7731929912**

AJO-ONG

హస్త సాముద్రికము

n మీ రెండు హస్తములలోని రేఖలను, గ్రహస్థానాలను, గుర్తులను, పుట్టు మచ్చలను చూసి, మీ భవిష్యత్తుకు చెందిన ముఖ్యవిషయాలు నాకు సాధ్యమైనంతవరకు చెప్పగలను. గృహవాస్తు చూడబడును. అప్పికట్ల వెంకటేశ్వరరావు సిద్ధాంతి, చినరావూరు పార్క్ దగ్గర, తెనాలి. ఫోన్: 9441452404

AJG-442848

అమ్మకము

తారు అమ్మబడును

n కాంట్రాక్టర్లకు శుభవార్త! బల్క్‌లో & డ్రమ్స్‌తో తారు అమ్మబడును. ARESEXIM Pvt Ltd. Sri Siddi Vigneswara Rural Godown. Vejendla, Tenali-Guntur Road. Cont: 98484 98629, 9951603997

RK-569

అమ్మకము

హరిప్రియగంగ కన్‌స్ట్రక్షన్స్

n గుంటూరు మున్సిపాలిటీ ఏరియాలో చేరిన గోరంట్ల శివాలయానికి తూర్పు వైపు 125చ॥గ॥ల స్థలం, ఇండిపెండెంట్ హౌస్, డూప్లెక్స్ హౌస్ అమ్మబడును. ఫోన్: 9948557213

AJG-443355

ఉద్యోగావకాశాలు

డోర్ టు డోర్ శాంపిలింగ్‌కి కావలెను

n నెస్ కాఫీ సన్‌రైస్ గురించి ఇంటి ఇంటికి వెళ్ళి కాఫీ గురించి శాంపిలింగ్ చేయుటకు లేడీ ప్రమోటర్స్ కావలెను. సం॥ 9848236663, 8978999978

AJG-443256

రియల్‌ఎస్టేట్

n గుంటూరు సిటి, గోరంట్లలోని, అంజలి, కల్పతరువు, భవానీ, మధురనగర్, లాం, చలపతి, GPR పెదకాని, కొత్తబైపాస్, ప్లాట్లు అ/కొ, సం॥ 9492770739, 9014826262.(జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత).

AJG-443070

డ్రైవర్ ఉద్యోగాలు కలవు

n వెంకటేశ్వర కార్ ట్రావెల్స్ మంగమూరు రోడ్డు ఒంగోలు నందు డ్రైవర్ ఉద్యోగాలు కలవు & DTP ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్: **8897700048**

AJO-433512

సినిమా అవకాశం

n మేము త్వరలో నిర్మిస్తున్న "పగలే వెన్నెల జగమే ఊయల" మినీ మూవి నందు నటించుటకు నూతన నటీనటులు కావలెను. సెలక్టు అయిన వారికి శిక్షణ ఇవ్వబడును. ఆసక్తిగలవారు సం॥ శశిధర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యాక్టింగ్, ఒంగోలు. సెల్ : **72889 51285**

AJO-406081

మ్యారేజ్ లైన్స్

n యాదవ వివాహ పరిచయవేదిక. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్, NRI యాదవ వధువరుల కొరకు 25 సం.ల అనుభవంగల సంస్థ. **సెల్: 94943 98845, 92471 14891**

AJB-398790



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్



మహిళల అక్రమ రవాణా అరికట్టాలి

8 27న చీరాలలో భారీ కార్యక్రమం 8 పాల్గొననున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి 8 జిల్లా జడ్జి ప్రియదర్శిని

ఒంగోలు లీగల్ : మహిళల అక్రమ రవాణా అరికట్టేందుకు అన్నిశాఖలు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శిని కోరారు. స్థానిక జిల్లా కోర్టులోని జిల్లా జడ్జీ చాంబర్‌లో శనివారం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 27న చీరాలలో భారీ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇందులో ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్ పాల్గొంటారన్నారు. ఉచిత న్యాయసేవలు, న్యాయవిజ్ఞాన సదస్సులు ప్రజలకు అందించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించాలని కోరారు. కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ రెవెన్యూ యంత్రాంగం ఎక్కువ సంఖ్యలో ప్రజలను సమీకరించి, అవగాహన కల్పించేందుకు సహకరిస్తామన్నారు. ఎస్పీ సత్యఏసుబాబు మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు తమ శాఖకు పూర్తిగా సహకారం ఆందింస్తుంనదన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.రాజావెంకటాద్రి మాట్లాడుతూ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ప్రభాకర్‌రెడ్డి, డీఎస్పీలు ఎన్.మరియదాసు, ప్రేమ్‌కాజల్, డీఈవో వీఎస్ సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడుతున్న జడ్జి ప్రియదర్శిని

ప్రయివేట్ స్కూళ్లకు పన్ను రాయితీ ఇవ్వాలి

8 చిన్న విద్యాసంస్థలను ఆదుకోవాలి 8 అప్సా అధ్యక్షుడు సుందరరామ్

ఒంగోలు విద్య, జనవరి 6 : ప్రయివేట్ విద్యా సంస్థలను మూడు కేటగిరిలుగా విభజించి, బడ్జెట్ స్కూల్స్‌కు ప్రభుత్వం విద్యుత్ సరఫరాలో ఏడో కేటగిరి ఏర్పాటు చేయాలని, ఇతర పన్నుల్లో కూడా కొంత మినహాయింపు ఇవ్వాలని ఏపీ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.సుందరరామ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పంచాయతీరాజ్ అతిథిగృహంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీసీ విధానంలో పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైనందున, దాన్ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని కోరారు. చిన్న విద్యాసంస్థలకు ఇబ్బందికరంగా మారిన సెల్ఫ్ ఫెనాన్స్‌డ్ ఇండిపెండెంట్ ఆఫ్ స్కూలు రికగ్నైజేషన్ యాక్ట్ 2015ను రద్దు చేయాలన్నారు. విద్యా హక్కు చటాన్ని అనుసరించి ప్రైవేటు విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అయితే ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ చేయాలని ఆయన కోరారు. స్కూల్ బస్సుల ఇన్సూరెన్స్ విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని, ప్రభుత్వ గుర్తింపు ఇచ్చే విషయంలో, స్కూలు రెన్యూవల్ విషయంలో సింగిల్ విండో విధానాన్ని అనుసరించాలని కోరారు. ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ. 3500 ఖర్చు పెడుతుండగా మారుమూల ప్రాంతాల్లో ఒక్కో విద్యార్థికి రూ. 250 నుంచి 350 తీసుకుంటూ నాణ్యమైన విద్యను అందిస్తున్న చిన్న విద్యా సంస్థలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాయడం బాధకరమన్నారు. సమావేశంలో అప్సా రాష్ట్ర అదనపు జనరల్ సెక్రటరీ సీహెచ్ రాము, రాష్ట్ర కోశాధికారి జి.హరిబాబు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.నాగభూషణం, ప్రభాకర్‌రావు, నాయకులు ఎన్.రాజారావు, సయ్యద్ కరీముల్లా, యు.రఘునాథబాబు, శ్రీనివాస రెడ్డి, బ్రహ్మయ్య, రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నూతన కమిటీ..

జిల్లా గవర్నింగ్ బాడీ సభ్యుల అనుమతితో రాష్ట్ర అధ్యక్షుడు పి.సుందరరామ్ పర్యవేక్షణలో అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ అడహక్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వచ్చేనెల 4లోపు జిల్లా నూతన కమిటీని ఎంపిక చేయాలని తీర్మానించారు. అడహక్ కమిటీ గౌరవాధ్యక్షుడిగా జి.హరిబాబు, అధ్యక్షుడిగా ఎన్.నాగభూసణం, ఆర్‌వీ రఘునాథ్, ఎస్‌డీ కరీముల్లా, పి.శ్రీనివాసరెడ్డి, బి.శ్రీనివాసరావు, కె.ప్రభాకరరావు, ఎన్.రాజారావు, పి.సురేష్, కె.శ్రీనివాస రెడ్డిలను ఎంపిక చేశారు.

మాలకొండను దర్శించుకున్న పలువురు ప్రముఖులు

వలేటివారిపాలెం, జనవరి 6 : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామిని శనివారం జిల్లా మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మీపద్మావతి, కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్రనరసింహరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి రాజ్యలక్ష్మి, ఆర్‌జేడీ షాలినిదేవి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు మేళతాళాలు, మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు గర్భగుడిలో అష్టోత్తర ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఉగ్రనరసింహారెడ్డి ఆలయ ప్రాంగణమంతా తిరిగి, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధిపై అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు.

ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ ఆలయం ఎంతగానో అభివృద్ధి చెందిందని, భక్తులకు మరిన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఆయన వెంట వలేటివారిపాలెం ఎస్సై సుబ్బారావు తదితరులు ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యులు: 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

8 **జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి**

ఒంగోలు క్రైం, జనవరి 6 : రహదారులపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు బాధ్యత వహించాలని జాయిట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. పోలీస్, రవాణాశాఖ ఆద్వర్యంలో ట్రాక్టర్ డ్రైవర్లుకు అవగాహన సదస్సు శనివారం స్థానిక మంగమ్మ కళాశాల వద్ద జరిగింది. ట్రాఫిక్ డీఎస్పీ కె.వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ రహదారు లపై ప్రమాదాలు నివారించేందుకు జిల్లాలో ఆనేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. నెలవారీ రహదారి భద్రతపై సమీక్ష చేసి అందుకు సంబంధించి చర్యలు చేపడతున్నామని తెలిపారు.



స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జేసీ

ట్రాక్టర్ డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాన్ని నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్పీ సత్య ఏసుబాబు మాట్లాడుతూ రహదా రులపై జరిగే ప్రమాదాల్లో జిల్లాలో 12 శాతం ట్రాక్టర్ల మూలంగా జరుగుతున్నాయని అన్నారు. అందుకోసం ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహనతోపాటు రేడియం స్టిక్కర్లు అంటించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అన్ని పోలీస్స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమం చేస్తున్నామని చెప్పారు. రవాణా శాఖ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ సుబ్బారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో మానవ తప్పిదాలు అనేకం ఉన్నాయని అన్నారు. ట్రాక్టర్ యజమానులు చిన్నచిన్న మరమ్మతులు తక్షణమే చేయించుకుని ప్రమాదాలు కోరారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ డ్రైవర్లతో ఎస్పీ సత్యఏసు బాబు ప్రతిజ్ఞ చేయిం చారు. అనంతరం జాతీయ రహదారి 16 అధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ట్రాక్టర్ల స్టిక్కరింగ్ కార్యక్రమం ప్రారంభించారు. అదనపు ఎస్పీ ఎబిటిఎస్ ఉదయరాణి, ఒంగోలు డీఎస్పీ బి.శ్రీనివాసరావు, ఎన్‌హెచ్-16 పీడీ సాంబశివరావు, పూజన్ సంస్థ యం.డి.సురేష్ సాదినేని, డీసీఆర్‌బీ డీఎస్పీ మరియదాసు పాల్గొన్నారు.

సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యం

8 **కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్**



ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6 : రాష్ట్రంలో ఇప్పటి వరకు రెండు సామాజిక వర్గాలే 60 ఏళ్ళ పాటు ముఖ్యమంత్రి పదవులు అనుభవించాయని, అందువల్ల దళితులు, వెనుకబడిన వర్గాలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నాయని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతా మోహన్ ఆరో పించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 60 ఏళ్ళ కాలంలో ఒక సామాజిక వర్గం 40 ఏళ్ళు, మరో సామాజిక వర్గం 20 ఏళ్ళ పాటు రాష్ట్రాన్ని పాలించాయ న్నారు. దేశంలో 29 రా ష్ట్రాలు ఉండగా 25 రాష్ట్రాల్లో అన్ని సామాజిక వర్గాలు ముఖ్యమంత్రులుగా పనిచేశారని, కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఆ పరిస్థితి లేకుండా పోయిం ద న్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిని అనుభవిస్తున్న వ్యక్తి పోలవరాన్ని పూర్తి చేసేందుకు మరో ఐదేళ్ళు అవకాశం ఇవ్వాలని కోరుకుతుండగా, మరో సామాజిక వర్గానికి చెందిన తనకు 30 ఏళ్ళు ముఖ్యమంత్రి పద వి ఇవ్వాలని రోడ్ల వెంట పాద యాత్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు పదవులు అనుభవించని వర్గాలు ఎన్నో ఉన్నాయని, ఆయా వర్గాలు పదవుల్లో ఉంటేనే సామాజిక న్యాయం జరుగు తుందని తెలిపారు. ఆదిశగా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలి పారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు రూ.12వేల కోట్లు ఖర్చు చేయగా అందులో 50 శాతం అక్రమార్కుల జేబులు నింపుకున్నారని ధ్వజమెత్తారు.

పంటరుణాలు ఇచ్చింది 57శాతమే

8 **త్వరితగతిన పంట రుణాలు**

ఇవ్వాల్సిందిగా రైతుల వినతి

ఒంగోలు వ్యవసాయం, జనవరి 6: జిల్లాలో రబీ సీజన్‌కు పంటరుణాలు రూ.2,829కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, డిసెంబరు ఆఖరి నాటికి రూ.1,619 కోట్లుతో లక్ష్యానికి ఆమడ దూరంలో బ్యాంకులున్నాయి. దాదాపుగా రైతులు పంటలకు అవస రమైన పెట్టుబడులకు గడువు మీరిపోతున్నా బ్యాంకర్లు ఇంకా రుణాలు పూర్తిస్థాయిలో ఇవ్వలేదు. రైతులు చాలీచాలని పెట్టుబడులతో ప్రైవేటు వ్యాపారులను అధిక వడ్డీలకు రుణాలను ఆశ్రయించి నష్ట పోతున్నారు. ఒకవైపు ప్రభుత్వం కౌలురైతులకు కూడా పంట రుణాలను ఇచ్చి ఆదుకుంటామని ప్రకటనలుచేస్తున్నప్పటికీ ఆచరణలో బ్యాంక ర్లు అందుకు పూర్తి స్థాయిలో సహకరించడంలేదు. దాంతో కౌలు రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల మీదనే ఆధారపడాల్సి వస్తుంది. ఒక వైపు పంటలసాగు సమయం పూర్తి కావస్తున్న బ్యాంకు అధికారులు రుణాల మంజూరులో నత్తనడకన ఉన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో పూర్తి స్థాయిలో పంటల సాగుకు ఈ ఏడాది రబీలో నోచుకోవడం లేదు. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో 2.97లక్షల హెక్టార్లులో పంటలు సాగు కావాల్సి ఉండగా, 2.18లక్షల హెక్టార్లలో (73 శాతం) సాగయింది. ఇక నామమాత్రమే సాగయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. బ్యాంకర్లు రుణాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారన్న విమర్శలు రైతుల నుంచి వస్తున్నాయి. లోన్ ఎల్జిబులిటి కార్డులున్న రైతులకు 25,627మందికి గానూ కేవలం 4,048 మంది రైతులకు నామమాత్రపు రుణాలను అందజేశారు. సీవోసీ రైతులకు మాత్రం పూర్తి స్థాయిలో రుణాలను అందజేశారు. వీరికి రూ.7.93కోట్లు రుణాలు ఇచ్చారు. రైతు మిత్ర గ్రూపుల కింద 3,314 మందికి రూ.5.96కోట్లు, జాయింట్ ఎలిజిబులిటి గ్రూపుల సభ్యులకు 3,715మంది కౌలు రైతులకు రూ.7.28కోట్లు రుణాలను బ్యాంకర్లు అందజేశారు.పంటలసాగుకు రైతులు పెట్టే ఖర్చు ఎటుతిరిగి పంటరుణాల రూపంలో ఇవ్వడంలేదు. కనీసం ఇచ్చే కొద్దిపాటి మొత్తమైనా సకాలంలో ఇస్తే ఎంతో మేలు కలుగుతుందని, త్వరితగతిన రుణాలను అందజేయాలని రైతులు కోరుతున్నారు.

దళితుల భూమిలో రాళ్లు వేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6 : టంగుటూరు మం డలం కొణిజేడులో దళితుల భూమిని శ్మశానంగా మారు స్తూ సర్వే రాళ్ళు వేయించిన తహసీల్దార్‌పై అట్రాసిటి కేసు నమోదు చేయించాలని దళిత సంఘాల నాయకులు కోరారు. శనివారం జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మిని కలెక్టరేట్‌లో క లిసి ఫిర్యాదు చేశారు. సంబంధిత పట్టాదారులకు కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని నీలం నాగేంద్రరావు, కొండ మూరి ప్రకాస్, జూలియన్ తదితరులు ఫిర్యాదు చేశారు.


ద్వితీయ బహుమతి విజేతకు రైస్‌కుక్కర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి పుష్పలీల


పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేస్తున్న మహిళలు


పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన ముగ్గు


పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన ముగ్గు


తృతీయ బహుమతి సాధించిన విజేతకు నాన్‌స్టిక్ కుక్‌వేర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి పుష్పలీల


నీటిపై వేసిన ముగ్గును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముత్తుముల, ఆంధ్రజ్యోతి బీఎం సుబ్బారావు, న్యాయనిర్ణేతలు


కన్సొలేషన్ బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే

మంత్ర ముగ్గులు

- గిద్దలూరులో ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన
- ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సహకారంతో, ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహణ
- పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు

గిద్దలూరు, గిద్దలూరు టౌన్, జనవరి 6 : ఆంధ్రజ్యోతి- ఏబీఎన్, టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు... సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సహకారంతో శనివారం గిద్దలూరులోని టెన్నిస్ స్టేడియంలో జరిగిన ముత్యాల ముగ్గుల పోటీకి అనూహ్య స్పందన లభించింది. పోటీలలో 178 మంది మహిళలు పాల్గొని రంగురంగుల రంగవల్లులను వేశారు. ముత్యాల ముగ్గుల పోటీని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రారంభించారు. ఉదయం 8గంటల నుంచే ముగ్గుల పోటీల్లో పాల్గొనేందుకు గిద్దలూరు పట్టణంలోని మహిళలే కాకుండా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు స్టేడియానికి చేరుకున్నారు. రెండు గంటలపాటు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు ఐదుగురికి కన్సొలేషన్ బహుమతులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక బహుమతి అందచేశారు. దానితోపాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి పట్టణంలోని రెండు గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు గ్యాస్ స్టౌవ్ లైటర్లను, ట్రిపుల్ ఎక్స్ సబ్బు డిస్ట్రిబ్యూటర్ ప్రతి ఒక్కరికీ సబ్బును అందచేశారు. ఒంగోలు ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ ఐ.వి.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. న్యాయనిర్ణేతలుగా మాజీ సర్పంచ్ దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి సతీమణి రాజేశ్వరి, విశ్వభారతి ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ కరస్పాండెంట్, మున్సిపల్ కౌన్సిలర్ అయిన బండారు ఆదిలక్ష్మి, జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎ.విజయలక్ష్మి వ్యవహరించారు. ఈకార్యక్రమంలో గిద్దలూరు, రాచర్ల ఎంపీపీలు కడప వంశీధర్‌రెడ్డి, రెడ్డి లక్ష్మీదేవి, రాచర్ల జడ్‌పీటీసీ సభ్యురాలు బద్దీటి నాగరత్నమ్మ, సింగిల్‌విండో అధ్యక్షుడు ఎదురు శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షుడు బి.వి.క్రిష్ణారెడ్డి, టీడీపీ నాయకులు సూరా స్వామిరంగారెడ్డి, పాండురంగారెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, దమ్మాల జనార్దన్, మాజీ సర్పంచ్ దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి, ఎస్‌ఐ కె.మల్లికార్జున, లాన్‌టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.కె.మోహన్‌రెడ్డి, స్టేట్‌బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ టి.పి.రత్నారెడ్డి పాల్గొన్నారు.


గిద్దలూరులో జరిగిన పోటీలలో ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి బీఎం ఐవీ సుబ్బారావు తదితరులు

విజేతలు వీరే

ముత్యాల ముగ్గుల పోటీలో గిద్దలూరుకు చెందిన సముద్రాల సురేఖ ప్రథమ స్థానంలో నిలువగా ఆమెకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల బటర్‌ఫ్లై కంపెనీ గ్రైండర్‌ను, కెఎస్‌పల్లికి చెందిన సూరె లక్ష్మీదేవి ద్వితీయ స్థానంలో నిలువగా ఎలక్ట్రానిక్ రైస్ కుక్కర్‌ను, గిద్దలూరుకు చెందిన ముప్పూరి శ్వేత తృతీయ స్థానంలో నిలువగా నాన్‌స్టిక్ కుక్‌వేర్ సెట్‌ను బహూకరించారు.

కె.రేవతి (ఉపాధ్యాయురాలు), ఎం.హిమబిందు, డి.శివజ్యోతి, వి.హైమావతి, ఎం.శైలజలు తీర్చిదిద్దిన రంగవల్లులకు ఎమ్మెల్యే సతీమణి పుష్పలీల కన్సొలేషన్ బహుమతుల కింద కుక్కర్లను అందచేశారు. కెఎస్‌పల్లికి చెందిన ప్రసన్న అనే విద్యార్థిని బొరుగులు, నవధాన్యాలతో వేసిన రంగవల్లికి ప్రత్యేక బహుమతి అందచేశారు. కొప్పువారివీధికి చెందిన జి.హారిక నీటిపై ముగ్గు వేసి అందరినీ ఆశ్చర్య పరిచింది.

మహిళా సంక్షేమానికి కృషి

తెలుగుదేశం ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. గిద్దలూరులో నీటిసమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోగా 6 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, గుండ్లమోటు ప్రాజెక్టు వద్ద బోర్లు వేసి, ఆ బోర్ల నుంచి వచ్చే నీటిని ట్యాంక్‌కు ఎక్కించి 13 కిలోమీటర్లమేర నిర్మిస్తున్న పైపులైన్ ద్వారా ఫిబ్రవరి ఆఖరుకు ప్రతి రోజు నీటిని అందిస్తామని ఎంఎల్‌ఏ స్పష్టం చేశారు. సంప్రదాయాలు, సంస్కృతి, పండుగ వాతావరణం కనుమరుగవుతున్న తరుణంలో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీతోపాటు అనేక సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ ఐ.వి.సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిఏటా రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సందర్భంగా ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నామని, అనేక సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని అభినందించారు.


బహుమతి ప్రదానోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

సంప్రదాయాలను కాపాడుతున్నారు



- సముద్రాల సురేఖ, మొదటి బహుమతి విజేత

ప్రజాసమస్యలను ఎత్తి చూపి పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా గ్రామాలలో సైతం అంతరించిపోతున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆంధ్రజ్యోతి దినపత్రిక కాపాడుతున్నది. సంక్రాంతి పండుగ పోటీలలో నేను ఏటా పాల్గొంటున్నా. గతంలో కూడా విజేతగా నిలిచా.

పోటీ కోసం ఎదురు చూస్తుంటాం



- సూరా లక్ష్మీదేవి, ద్వితీయ బహుమతి విజేత

ఆంధ్రజ్యోతి ఏటా నిర్వహించే ముగ్గుల పోటీ కోసం ఎదురు చూస్తుంటాం. పోటీలను పారదర్శకంగా నిర్వహించి నిష్పక్షపాతంగా విజేతను ఎంపిక చేయడంలో ఆంధ్రజ్యోతి మొదటి స్థానంలో ఉంటుంది. మహిళలందరినీ ఒకేచోట కలిపి పోటీలు నిర్వహించడం ఆనందదాయకం... శుభ పరిణామం.

ఎంతో ఆనందంగా ఉంది



- ముప్పూరి శ్వేత, తృతీయ బహుమతి విజేత

ముగ్గుల పోటీలో విజేతగా నిలవడం చెప్పలేనంత ఆనందంగా ఉంది. రెండు గంటలపాటు కష్టించి, చెమటోడ్చి వేసిన నా ముగ్గుకు మూడవ బహుమతి లభించిందని ప్రకటించగానే ఆశ్చర్యపోయా. నా ఆ ఆనందం చెప్పనలవి కావడం లేదు.

ఒప్పంద ధరకు తూట్లు

నెలరోజులు జామాయిల్, సుబాబుల్ కోతలు నిలిపివేసినప్పటికీ తిరిగి పాతపద్ధతిలోనే కోతలు ప్రారంభం కావటం, టన్నుకి వంద రెండు వందలు తప్ప ధరలో కూడా పెరుగు దల లేకపోవటంపై రైతుల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. సుబాబుల్, జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధరల కోసం ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో త్రిసభ్య కమిటీ వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ధర అమలుకి వీలు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవటం, మా ర్కెట్ యార్డుల ద్వారానే పేపరు కంపెనీలు కొనుగోళ్లు జరిపి రైతుల ఖాతాకు డబ్బు జమ చేసేలా చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించటంతో గిట్టుబాటు ధరలు లభిస్తాయని రైతులు ఆశించారు. అయితే ఏమాత్రం ప్రయోజనం లేకుండా తిరిగి పాత పద్ధతిలోనే పేపరు మిల్లుల టెండరు దారుల ద్వారా దళారులే సుబాబుల్ కొనుగోళ్లు జరుపుతుండటంతో గిట్టుబాటు ధర ఎండ మావేనా అన్న ఆందోళన రైతులలో కలుగుతోంది.

- పాత పద్ధతిలోనే రైతుల నిలువుదోపిడీ
- క్వింటా రూ. 2వేలకే కొనుగోలు
- టెండర్‌దారులు, దళారుల ద్వారానే రైతులకు చెల్లింపులు
- మార్కెట్ యార్డు ద్వారా సుబాబుల్, జామాయిల్ కొనుగోళ్లు జరగని వైనం



కందుకూరు, జనవరి 6: పదిరోజులుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి జామాయిల్, సుబాబుల్ కోతలు ప్రారంభించి పేపరు మిల్లులకు తోలుతున్నారు. కోతలు నిలుపుదల చేసే సమయంలో ధరకంటే టన్నుకి రూ.200కి మించి పెరుగుదల లేదు. గతంలో జామాయిల్ క్లోన్స్ రకం అ యితే టన్నుకి రూ. 2000లు, సాధారణ రకానికి ట న్నుకి రూ. 1800లు చెల్లిస్తూ వచ్చిన కర్ర వ్యాపారులు ప్రస్తుతం టన్నుకి రూ. 200 పెంచి క్లోన్స్ రకానికి టన్నుకి రూ. 2200లు, సాధారణ రకానికి టన్నుకి రూ. 2వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. నెలరోజులుగా కోతలు జరగగపోవటం, మరో రెండు నెలలు గడిస్తే ఎండలు ముదిరి కర్ర తూకం తగ్గిపోతుందన్న ఆందోళనలో ఉన్న రైతులు దళారులు అడిగినంత ధరకే తెగన మ్ముకుంటున్నారు. గతంలో తాట తీయని ముడి జామాయిల్ క్రరకే టన్నుకి రూ.4400గా ధర నిర్ణయించి అమలు చేసి ఉండగా టన్నుకి రూ.200 ధర పెంచే క్రమంలో పేపరు మిల్లుల ప్రతినిధులు తాటతీసిన కర్ర టన్ను రూ.4600గా నిర్ణయించారు. అయితే ఆ ధర చేలో రైతుకి దక్కాల్సిన ధర కాగా రవాణా ఛా ర్జీలు, ఇతర ఖర్చులు అన్నీ తీసివేసి టన్నుకి రూ. 2వేల నుంచి రూ. 2200 రైతు చేతిలో పెట్టి దోపిడీ చేస్తున్నారు. నూతనంగా అమలు చేసిన ధరల ప్రకారం చూస్తే తాట తీసేందుకు అయ్యే కూలీలు, తాట తరుగుతో కలిపి వెయ్యి రూపాయలు తీసివేసినా ము డికర్రకు టన్నుకి రూ.3600 రైతుకి చెల్లించాల్సి ఉండ గా ఒక్క టన్నుకే రూ.1400 నుంచి 1600 రూపా యల వరకు దోపిడీ జరుగుతుండటంతో రైతులు ఎక రానికి ముప్పై నలభై వేల రూపాయల ఆదాయాన్ని కోల్పోతున్నారు. మార్కెట్ యార్డుల ద్వారా రైతు ఖా తాకు నగదు జమ జరిగేలా చర్యలు తీసుకుంటే దోపి డీ కొంత వరకు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతం పేపరు కంపెనీల టెండరుదారుల ద్వారానే కొనుగోళ్లు జరుగుతుండటంతో యథావిధిగా దళారుల రాజ్యం న డుస్తోంది. కందుకూరు ప్రాంతం నుంచే ప్రతిరోజు సరాసరిన 25 లారీల ద్వారా 500 టన్నుల జామా యిల్ కర్ర ఎగుమతి అవుతుండటంతో ప్రతిరోజు రైతుకి ధరలో వ్యత్యాసం ద్వారా జరుగుతున్న నష్టం పది లక్షల వరకు ఉంటోంది.

రెండు ప్రాంతాలకే సరుకు తరలింపు

ప్రస్తుతం భద్రాచలం పేపరు మిల్లు, మహారాష్ట్ర లోని భల్లార్ష పేపరు మిల్లులకు మాత్రమే కందుకూరు ప్రాంతం నుంచి జామాయిల్ కర్ర ఎగుమతి అవు తోం ది. ఈనెల 16వరకు భద్రాచలం పేపరు మిల్లు వాళ్లు అసలు కర్ర తీసుకోకపోగా పదిరోజు లుగా మళ్లీ జామాయిల్ కొంటు న్నారు. భల్లార్ష పేపరుమిల్లు కూడా కొనుగోలు చేస్తున్నప్పటికీ రవాణా ఖర్చులు అధికమవు తుండటంతో దళారులు ధర తగ్గించేస్తున్నారు. భద్రాచలం పేపరు మిల్లుకి రవాణా చేసేందుకు అనుమతి ఉన్నవారు భల్లార్షకు తోలేవారి కంటే టన్నుకి రూ. వంద అదనంగా ఇస్తున్నట్లు చెబుతున్నారు. శ్రీకాళహస్తి వద్ద నూ తనంగా ఏర్పాటుచేసిన పేపరు బో ర్డుల తయారీ పరిశ్రమ ప్రారంభించుకున్నప్పటికీ పరిశీలన ప్రక్రియలో యంత్రాలు సెట్‌చేసే కార్యక్రమం నడుస్తుండటంతో వారం రోజులుగా వారు కొనుగోళ్లు నిలిపివేసినట్లు చెబు తున్నారు. రాజమండ్రి పేపరు మిల్లు వారు జామాయిల్ కొనుగోళ్లు పూర్తిగా నిలి పివేయటంతో దళారుల ఇష్టారాజ్యంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కార్యక్రమాలు ఏమాత్రం ఫలితాలు చూయించటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ కలప విక్ర యాలను నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయం మార్చి నాటికి అమలులోకి వచ్చే అవకాశం ఉందని, అప్ప టివరకు ఇప్ప టికే పాటలు పూర్తయిన సరుకు కోతలు జరుగుతాయని వ్యాపారులు చెబుతున్నందున మార్చి తరువాత ధరలు పెరగ వచ్చన్న ఆశాభావంతో రైతు లు ఎదురుచూస్తున్నారు. ఇదే పరిస్థితులు కొనసాగితే అప్పుడు కూడా ధరలో పెద్దగా మార్పు ఉండబోదని, మార్కెట్ యార్డుల ద్వారా కర్రకొనుగోళ్లు జరిగేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

ముఖ్యమంత్రి జోక్యంతోనే సమస్యకు పరిష్కారం



సుబాబుల్, జామాయిల్‌కి గిట్టుబాటు ధరల కల్పన కోసం ముగ్గురు క్యాబినెట్ మంత్రులతో ఏర్పాటైన త్రిసభ్య కమిటీ వల్ల ప్రకాశం జిల్లా రైతులకు న్యాయం జరగటం లేదు. కృష్ణా జిల్లాలో నేటికీ ప్రభుత్వం నిర్ణయించిన ధరే రైతులకు దక్కుతుండగా మనదగ్గర దారుణమైన దోపిడీ జరుగుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ప్రజాప్రతినిధులంతా తీవ్రమైన ఈ సమస్యపై ఐక్యంగా కదిలి ముఖ్యమంత్రి సమక్షంలో కంపెనీల ప్రతినిధులతో చర్చిస్తే తప్ప మన జిల్లాకు న్యాయం జరిగేలా కనిపించటం లేదు. గత కొన్నేళ్లుగా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడి నష్టాల ఊబిలో ఉన్న రైతుకి కొంత ఆసరాగా కనిపిస్తున్నది జామాయిల్, సుబాబుల్ కాగా వర్షాలు లేక అవి కూడా పెరగటం లేదు. దీనికి తోడు ధరలో దారుణమైన దోపిడీ జరుగుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నాం.

- ఇంటూరి వెంకటేశ్వర్లు, జామాయిల్ రైతు

గూడేలకు చేరని స్వచ్ఛభారత్


దేవకమర్రి, తుంగోడు యాకర గిరిజన గూడేల్లో వెదురు తడికలు, కర్రలతో దుస్తుల అడ్డుతో ఏర్పాటు చేసుకున్న స్నానాల గదులు



- మరుగుదొడ్లు నిర్మించకుండానే ఓడీఎఫ్
- చెట్లమాటున కాలకృత్యాలు
- చీకటిపడితేనే స్నానాలు

కనిగిరి, జనవరి 6 : స్వచ్ఛభారత్.... నూరు శాతం ఓడీఎఫ్ అంటూ అధికారులు హడావుడి చేస్తున్నా..వెలుగొండ ప్రాంత అటవీ గూడేల వాసుల దరిచేరడం లేదు. అధికారులు గూడేలాల్లో మరుగుదొడ్లు నిర్మించకుండానే ఓడీఎఫ్‌గా ప్రకటిస్తున్నారు. యాకర గూడాల్లో తడికలు మాటున, చెట్ల పొదల పక్కన కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. జిల్లాలో అన్ని చోట్ల గిరిజన గూడాల్లో స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లు నిర్మిస్తుండగా సీయస్‌పురం మండలంలోని వెలిగొండ అడవుల్లోని దేవకమర్రి, తుంగోడు, యాకరజాతి గూడేల్లో మరుగుదొడ్లు నిర్మాణం పట్టించుకోవటం కనిపించడం లేదు.

అధికారులు గూడేలకు వెళ్తే కదా...

స్వచ్ఛభారత్ మిషన్ కింద రెండేళ్లుగా విస్తృతంగా మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేస్తున్నారు. ఈఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో ఓడీఎఫ్‌గా చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కానీ అటవీగూడేల్లో మాత్రం పట్టించుకోలేదు. అధికారులు గూడేల వైపు కన్నెత్తి చూడక పోవటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. సీయస్‌పురం మండలం బోయమడుగుల పంచాయతీలోని తుంగోడు, దేవకిమర్రి తండాల్లో కనీసం అయిదు శాతం కూడా మరుడుదొడ్లు లేవు. దేవకిమర్రి తండాల్లో ఒక్క మరుగుదొడ్డీ లేదు. మండల పరిషత్ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు కనీసం గూడేల వైపు కన్నెత్తి చూడటం లేదు. గూడేల్లో నివసించే యాకరులకు కనీసం స్వచ్ఛభారత్ అంటే తెలియని పరిస్థితి ఉంది.

వెదురు తడికలు...చెట్ల మాటున...

తండాల్లో నివసించే యాకరులు అధికారులు నిర్లక్ష్యంతో మరుగుదొడ్లకు దూరమైయ్యారు . అడవుల్లో దొరికే వెదురు తడికిలు, కంపలు వేసిన దొడ్లు, వస్త్రాలతో ఏర్పాటు చేసుకున్న కంచెలు, చెట్ల మాటున కాలం వెళ్ల తీస్తున్నారు. మహిళలు స్నానాలు చేయాలంటే చీకటిపడితేనే.. గోడలు.... ఇళ్ల మాటున స్నానాలు చేస్తుంటారు. మండల స్థాయిలోని అధికారులు బృందాలు విధిగా తండాలకు వెళ్ళి వారిని స్వచ్ఛభారత్ వైపు అవగాహన కల్పించి మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉండగా ఆ ఉద్దేశం నెరవేరడం లేదు.

వెదురు తడికెలే దిక్కు



- కె లక్ష్మమ్మ, దేవకమర్రి

తండాల్లో జీవనం సాగిస్తున్న తమకు మరుగుదొడ్లు నిర్మించ లేదు. వెదురు తడికెలు, పాత చీరలు చుట్టిన కంచలు, చెట్లను అడ్డు పెట్టుకొని స్నానాల గదులు ఏర్పాటు చేసుకున్నాం. అధికారులు మాగూడేలకు వచ్చి నిర్మించుకోమని చెప్పలేదు. మా బాగోగులు పట్టించుకునే వారు కరువైయ్యారు.

చీకటిపడితేనే స్నానాలు



- వెంకటమ్మ, దేవకి మర్రి

తండాల్లో ఎటువంటి పక్కా గృహాలు, మరుగుదొడ్లు లేవు. ఇక్కడి మహిళలు చీకటి పడితేనే స్నానాలు చేస్తారు. ఇంటి గోడలు మాటున, తడికెలు మాటున స్నానాలు చేయాల్సి పరిస్థితి ఉంది. అధికారులు పట్టించుకోరు..మరుగుదొడ్లు నిర్మించరు.

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌పై బర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to ________?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of
    Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
   For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.

ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.

అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.

ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్‌ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్

కాల వ్యవధి: మూడు సంవత్సరాలు

ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.

విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.

అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.

చివరి తేదీ: 2018 జనవరి 25

చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.

ఇమెయిల్: fellowship.ncri@gmail.com

వెబ్‌సైట్: http://www.ncri.in/

ఎర్రగొండపాలెం



గడ్డివాము దగ్ధం

త్రిపురాంతకం, జనవరి 6 : మండలంలోని నడిగడ్డ గ్రామంలో బద్దిగం చలమారెడ్డికి చెందిన 3 ఎకరాల వరగడ్డి శనివారం ప్రమదవశాత్తు దగ్ధమైంది. అగ్ని మాపక సిబ్బంది వచ్చి, మంటలను అదుపు చేసేలోపు పూర్తిగా కాలి బూడిదైంది. రూ. 45 వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

సంక్షిప్తం



క్యాలెండర్ ఆవిష్కరణ

త్రిపురాంతకం, జనవరి 6 : కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2018 క్యాలెండర్‌ను శనివారం త్రిపురాంతకంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆవుల వెంకటేశ్వర్లు, బీవీ నరసింహరావు, శ్రీబాబు, పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పథకాలపై డ్వామా పీడీ సమీక్ష

త్రిపురాంతకం, జనవరి 6 : ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై డ్వామా పీడీ పోలప్ప స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న పథకాలు లబ్ధిదారులకు ఎంత వరకు చేరాయి అనే విషయాలపై వివరాలు సేకరించారు. ఈ నెల 11లో పు అర్హులందరికీ అన్ని పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని పీడీ సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి చినబాబు, ఎంఈవో మల్లికార్జున్ నాయక్, పంచాయతీ రాజ్, హౌసింగ్, ఇరి గేషన్, విద్యుత్ ఏఈలు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్నారు.



కౌమార దశపై బాలికలకు అవగాహన

త్రిపురాంతకం, జనవరి 6 : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక కసూర్బా విద్యార్థినులకు మార్కాపురం కిట్స్ కళాశాల విద్యార్థులు పలు అంశాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు, స్త్రీ,పురుషుల మధ్య బేధాలు, ప్రేమ, ఆకర్షణ, బ్యూటీషన్ అండ్ న్యూట్రీషియన్, కౌమార దశ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి మారుతిదేవి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మజ, అంగన్ వాడీ కార్యకర్తలు ఎస్.సుజాత, ఎల్ సుజాత, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు

- ఏడాదిలోగా నిర్మిస్తాం : ఎమ్మెల్యే డేవిడ్ రాజు

త్రిపురాంతకం, జనవరి 6 : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఏడాదిలోగా సీసీ రోడ్లను నిర్మిస్తామని ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సోమేపల్లి, కంకనాలపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ న్యాయం చేస్తున్నామన్నారు. కాపులకు రిజర్వేషన్ కల్పన, బీసీలకు పెళ్లి కానుక అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నూతన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో పీడీ పోలప్ప, మండల ప్రత్యేక అధికారి చినబాబు, తహసీల్దార్ జయపాల్, ఎంపీడీవో మాణిక్యరావు, ఏవో బాలాజీ నాయక్, ఎంపీపీ నీలం చెన్నమ్మ, వైస్ ఎంపీపీ మాధవి, ఎంఈవో కేటీ మల్లికార్జున నాయక్, సర్పంచ్ దేవమ్మ, నాయకులు సీతారామయ్య, గురవయ్య, జయ ప్రకాష్, ఏఈలు అంగన్‌వాడీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం : బోయలపల్లి గ్రామంలో శనివారం జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే డేవిడ్‌రాజు పలు అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవం చేశారు. రూ. 15 లక్షలతో నిర్మించిన రెండు అంగన్‌వాడీ కేంద్ర భవనాలను, రూ. 10 లక్షలతో పూర్తిచేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతారావు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటలక్ష్మమ్మ, ఎంఈవో పి.ఆంజనేయులు , ఏఈ బసివిరెడ్డి ఈవోపీఆర్‌డీ కృష్ణమూర్తి, సర్పంచి నక్కా సుబ్బలక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఎలకా గురవమ్మ, వేగినాటి శ్రీనివాసరావు, పాలడుగు వెంకటకోటయ్య, నక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సీమంతాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డేవిడ్ రాజు

ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలి

- 'జన్మభూమి'లో ప్రజాప్రతినిధులు, అధికారులు
- పలు సభల్లో అధికారులను నిలదీసిన గ్రామస్థులు



మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ

పుల్లలచెరువు, జనవరి 6 : జన్మభూమి గ్రామ సభల్లో ప్రజలు పలు సమస్యలపై అందిస్తున్న అర్జీలకు తక్షణం స్పందించి, పరిష్కరించాలని జడ్పీ వైస్ చైర్మన్ నూకసాని బాలాజీ అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని కొమరోలు, యండ్రపల్లిలో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ఫించన్లు, రేషన్ కార్డులు, గృహాలు అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నరవ తాండా నుంచి కొమరోలు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 70 లక్షలు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. గోపాల మిత్రలు గేదెలకు గర్భధారణ టీకాలకు రూ. 200 తీసుకుంటున్నారని పలువురు అతనికి దృష్టికి తీసుకొచ్చారు. రంగన్నపాలెంలో ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా వేసిన బోరుకు కొంత మంది ఇళ్లలోకి పైపులు వేసుకొని, నీరు పట్టుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. మండలంలో 12 మంది పంచాయతీ కార్యదర్శులు ఉండాల్సి ఉండగా కేవలం ఆరుగులు మాత్రమే పనిచేయడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు సమస్యలను వివరించారు. అనంతరం యండ్రపల్లి పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించి ఉపాధ్యాయులను, పిల్లలను అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి జయరామ్‌దాసు, తహసీల్దార్ ఐ.సులోచన, ఎంపీపీ మాకం సుందరరావు, పోగ్రాం కో ఆర్డినేటర్ వెంకటరెడ్డి, ఇరిగేషన్ ఏఈ చంద్రశేఖర్ యాదవ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరెడ్డి, వైద్యాధికారి చంద్రశేఖర్, పశువైద్యాధికారి నాగేశ్వరరావు, ఏవో జవహర్ లాల్ నాయక్, వాటర్ షెడ్ పీవో వెంకటేశ్వర్లు, ఏపీవో మోషె, సర్పంచులు వెంకటేశ్వర్లు, సుబ్బమ్మ, పంచాయతీ కార్యదర్శులు వీరస్వామిరెడ్డి, వీఆర్వో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెద్దారవీడు, జనవరి 6 : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం నిర్వహించిన గ్రామసభల్లో సమస్యలపై ప్రజలు అధికారులను ప్రశ్నించారు. చట్లమిట్ల గ్రామంలో మరుగుదొడ్ల బిల్లులు తమకు తెలియకుండానే అధికారులు వారి ఖాతాల్లోకి జమ చేసుకున్నాని వాగ్వివాదానికి దిగారు. వైడీపాడు గ్రామానికి చెందిన చెరువు భూమిని 20 నుంచి 30 ఎకరాలు దాకా పట్టాలు చేయించుకున్నారని, దీనిపై వివరణ ఇవ్వాలని ఇన్‌చార్జి తహసీల్దార్‌ను నిలదీశారు. సమస్యలను పరిష్కరిస్తేనే గ్రామ సభ జరుగుతుందని గ్రామస్థులు స్పష్టం చేశారు. దీంతో పోలీసుల ఆధ్వర్యంలో చట్లమిట్ల, వైడీపాడులో గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా వైడీపాడులో ఇన్‌చార్జి తహసీల్దార్ మాట్లాడుతూ మరుగుదొడ్ల బిల్లులను వెంటనే చెల్లిస్తామన్నారు. చెరువు భూమికి అక్రమంగా పట్టాలు చేయించుకున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈవో సీహెచ్‌పీ వెంకటరెడ్డి, ఎంపీపీ ఏరువ భాగ్యలక్ష్మి, సర్పంచ్‌లు చిలకా తిరుమలమ్మ, కోలగట్ల వెంకట నారాయణరెడ్డి, ఏపీవో వై.సుజాత, ఏపీఎం నాగముత్యాలు, వ్యవసాయాధికారి బుజ్జిబాయి, హౌసింగ్ ఏఈ నిరీక్షణబాబు, మండల సర్వేయర్ గురవయ్య, ఇరిగేషన్ ఏఈ పౌలురాజు, ఆర్ఐ హరి, వీఆర్వో వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు బహూకరణ

పుల్లలచెరువు, జనవరి 6 : మండలంలోని చాపలమడుగు ప్రభుత్వ పాఠశాలలో శనివారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా జలసిరులు - మౌలిక వసతులు అనే కార్యక్రమంపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలకు గ్రామస్థులు ఎస్.మస్తాన్‌రావు రెండు సీలింగ్ ఫ్యాన్లు, జి.శ్రీను ఒక స్టాండ్ ఫ్యాను బహుకరించారు. దాతలను పాఠశాల సిబ్బంది అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎండీ రామదాసు, పంచాయతీ కార్యదర్శి అంజి రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు భూములివ్వాలి

పుల్లలచెరువు, జనవరి, 6 : మండలంలోని కోమరోలు, యండ్రపల్లి పంచాయతీల్లో భూమి లేని ఎస్సీ, ఎస్టీలకు భూమి కోనుగోలు చేసి ఇవ్వాలని ఏపీ ఎఫ్ఎల్ఆర్ ఫోరం నాయకులు తహసీల్దార్ ఐ.సులోచనను కోరారు. ఈ మేరకు శనివారం కోమరోలులో జరిగిన గ్రామసభలో ఆమెకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎఫ్ఎల్ఆర్ మండల అధ్యక్షుడు రామావత్ నాగేనాయక్, ఏఆర్‌హెడ్స్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీరామ్, ఎంసీవో కోటేశ్వరరావు,కమిటీ సభ్యులు డి.బాలు నాయక్, డి.చంద్ర నాయక్, కోటయ్య పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఎర్రగొండపాలెం, జనవరి, 6 : విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలని మార్కాపురం డివిజనల్ కోర్డు జిల్లా 6వ అదనపుజడ్జి జి.రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక గురుకుల విద్యాలయంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో గిరిజన విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు సివిల్ జడ్జి శ్రీనివాసనాయక్, సీఐ డి.మల్లిఖార్జునరావు, మార్కాపురం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు చౌదరి, జిల్లా కోర్టు పీపీ మన్నెం సత్యనారాయణ, టీడీ రమాదేవి, ఎంఈవో రమాదేవి వైస్ ప్రిన్సిపాల్ శ్యాం జోబ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

ఎర్రగొండపాలెం, జనవరి 6 : మండలంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చేదూరి విజయభాస్కర్ అధికారులకు సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాయలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వరల్డ్ బ్యాంక్ తాగునీటి పథకం పరిధిలోని గ్రామాలకు తాగునీటి సక్రమంగా అందించాలన్నారు.

వ్యక్తి దారుణ హత్య

- వివాహేతర సంబంధమే కారణం

హన్వాడ, జనవరి 6 : వివాహేతర సంబంధం ఓ హత్యకు దారి తీసిన సంఘటన శనివారం మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలో చోటు చేసుకుంది పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని షేక్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయి. ప్రకాశం జిల్లా రామయ్యపాలెం గ్రామానికి చెందిన సాదిక్, జహీరాలు పనిచేసేందుకు ఇక్కడికి వచ్చారు. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన గంగిరెడ్డి (34)కి సాదిక్ భార్యతో వివాహేతర సంబంధం ఉండేది. సాదిక్, అతని భార్య ఇక్కడ పనిచేసే విషయాన్ని తెలుసుకున్న గంగిరెడ్డి శుక్రవారం రాత్రి గ్రామానికి చేరుకొని నేరుగా సాదిక్ వద్దకు వెళ్లాడు. గతంలోనే వీరిద్దరి మధ్య గొడవలు జరిగేవి. గంగిరెడ్డి రాత్రి సమయంలో సాదిక్ భార్యతో మాట్లాడుతున్న సమయంలో గొడవ జరిగింది. గంగిరెడ్డిని సాధిక్ బెదిరించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అర్థరాత్రి అయ్యాక మళ్లీ గంగిరెడ్డి వారి వద్దకు రావడంతో అప్పటికే ఆగ్రహంతో ఉన్న సాదిక్ కత్తితో పొడిచి, గొంతు కోశాడు. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శనివారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. సాదిక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 6: మార్కాపురం పట్టణంలో 11 కె.వి. విద్యుత్ కేబుల్ నూతనంగా ఏర్పాటు చేస్తున్నందున ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు పట్టణంలో పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ బాలంకయ్య తెలిపారు. ఎస్సీ, బీసీ కాలనీ, ఒంగోలు రోడ్డు, ఆర్టీసీ బస్టాండు వెనుక, చెన్నకేశవ నగర్, రేడియో స్టేషన్, దొడ్డావారివీధి, కంభం బస్టాండు, మార్కెట్ సెంటర్, దోర్నాల సెంటర్, అయ్యప్ప స్వామి ఆలయం వీధి, మున్సిపాలిటీ సెంటర్, రెడ్డి మహిళా కళాశాల, గొర్లగడ్డ, జామియామసీదు వీధి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

9న ఉద్యోగుల ధర్నా

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 6: కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కు వ్యతిరేకంగా ఈ నెల 9వ తేదీన తాలూకా స్థాయిలో జరిగే ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎన్జీవో సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు బి.వి.శ్రీనివాసశాస్త్రి, నాగేంద్రరెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వస్తువుల బహూకరణ

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 6: మండలంలోని గజ్జలకొండ జడ్పీ ఉన్నత పాఠశాలకు దాత ఐనాబత్తుల శంకర ప్రసాదు శనివారం 10 వేల రూపాయల విలువ చేసే టేబుళ్ళు, ల్యాబ్ ర్యాకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల నాగయ్య, మాజీ సర్పంచ్ నారు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 6: స్థానిక ఏకలవ్య కాలనీలో శాంతి నగర్‌లో మన్రేమ ప్రార్థనా మందిరంలో పాస్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మార్కాపురం ఎల్వీ ప్రసాదు ఐ ఇనిస్టిస్యూట్‌కు చెందిన బృందం 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 20 మంది ఆపరేషన్లు అవసరమని గుర్తించారు.

8న వేలం పాటలు

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 6: మార్కాపురం పట్టణంలోని శివాలయం, అల్లూరి పోలేరమ్మ ఆలయాలకు సంబంధించి కొబ్బరి కాయలు, పూజా ద్రవ్యాలు అమ్ముకునే హక్కు కోసం ఈ నెల 8న బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 80099 949996 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

టీడీపీలో చేరిక

మార్కాపురం, జనవరి 6: మండలంలోని పెద్ద నాగులవరంలో శనివారం రాత్రి దాదాపు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమంలో వైసీపీ చెందిన కార్యకర్తలు టీడీపీ చేరారు. నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

అనంత పద్మానాభునికి జలాభిషేకం

పొదిలి, జనవరి 6: స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానం నేలమలిగలో ఉన్న అనంత పద్మనాధ స్వామికి వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జలాభిషేకం నిర్వహించారు. స్థానిక అమ్మవారి శాల నుంచి 108 మహిళలు కలశాలతో జలాన్ని ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ముందుగా క్షీరాభిషేకం అనంతరం జలాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



నగదు బహుమతి అందజేస్తున్న ప్రత్యేక పరిశీలకులు రామ్‌కుమార్

తర్లుపాడు, జనవరి 6: పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయటం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కేతగుడిపిలో సర్పంచ్ అంగిరేకుల అంకాలయ్య, తుమ్మలచెరువులో తుంబేటి వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గానికి కొత్తగా 2 వేల పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. కేతగుడిపి నుంచి సూరేపల్లి వరకు, కేతగుడిపి నుంచి బుడ్డపల్లి వరకు తారు రోడ్లు వేయించాలని, నివేశనా స్థలాలు మంజూరు చేయించాలని పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తుమ్మలచెరువులో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.కొండయ్య పాల్గొన్నారు. తుమ్మలచెరువుకు సాగర్ జలాలు రాకపోవటంతో మంచినీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యుయస్ జెఇ జ్యోతి సుజనను ఆ దేశించారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె.సుదర్శన రాజు, ఎంపీడీవో శ్రీకృష్ణ, ఎంపీపీ పులివేముల ఏసుదాసు, ఎంఈవో సుజాత, హౌసింగ్ ఏఈ పాండు రంగారెడ్డి, ఈవోఆర్డీ వీరభద్రాచారి, ట్రాన్స్‌కో ఏఈ అనీల్ నాయక్, డాక్టర్ రాహుల్, డాక్టర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల, జనవరి 6: జన్మభూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర తూనికలు, కొలతల కమిషనర్, జన్మభూమి ప్రత్యేక అధికారి రామ్‌కుమార్ తెలిపారు. మండలంలోని గొట్లగట్టులో సర్పంచ్ సుబ్బరత్తమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభకు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు పార్టీలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టారని, పథకాలను ఉపయోగించుకొని ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలన్నారు. చత్తీస్‌గడ్‌లో జరిగిన కబడ్డీ పోటీలలో పాల్గొన్న విద్యార్థికి వ్యక్తిగత నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యస్‌వి సుబ్బారావు, తహసీల్దార్ జ్వాలా నరశింహం, ఎంపీడీవో హనుమంతరావు, జడ్పీటీసీ సభ్యుడు ఎం వెంకటరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు వరికూటి వెంకటరామిరెడ్డి, చినమన గుండం సర్పంచ్ రామలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 6: ప్రజల జవాబు ధారిగా ప్రభుత్వం ఉండేందుకు మా ఊ రు- జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎ మ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక 15,16,17 వార్డులలో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత టీడీపీదేనన్నారు. అనంతరం నూతన రేషన్ కార్డులు, ఉపకార వేతనాలు, వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వక్కలగడ్డ రాధిక, కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జున్, కమిషనర్ షేక్ ఫజులుల్లా, డీఈ షేక్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం మండలంలో... మండలంలోని కొండేపల్లి, రామచంద్రాపురంలలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వెలిగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ పాకాల కొండయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉమారాణి ఎంపీడీవో సాయికుమార్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పొదిలి, జనవరి 6: జన్మభూమి మాఊరు కార్యక్రమం శనివారం మండలంలోని కంభాలపాడు, నందిపాలెంలో జరిగింది. కంభాలపాడులో 85, నందిపాలెంలో 131 అర్జిలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమేష్‌బాబు, తహసీల్దార్ విద్యాసాగరుడు హౌసింగ్ డీఈ లక్ష్మీ నారాయణ, ఎంపీపీ నరశింహ్మారావు, ఎంపీడీవో రత్నజ్యోతి, సర్పంచ్ పి.శ్రీనివాసరావు, సీడీపీవో కృష్ణవేణి, హౌసింగ్ ఏఈ నారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి, డీటీజానిబేగ్, పశువైద్యాధికారి వేణు, ఏపీవో కళ్యాణి, వ్యవసాధికారి శ్రీనివాసరెడ్డి, వెలుగు ఏపియం ప్రసాద్, పీవో రామ్మోహనరావు, విద్యుత్ ఏఈ ప్రసాద్, ఈవోఆర్డీ రంగనాయకులు, నాయకులు ఆవులూరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు భారతీయ సంప్రదాయానికి ప్రతీకలు



పొంగళ్లు వండుతున్న విద్యార్థినులు



పీడీ వరలక్ష్మిని సన్మానిస్తున్న వెన్నా హనుమారెడ్డి దంపతులు

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 6: పండుగలు భారతీయ సాంప్రదాయానికి ప్రతీకలని వీహెచ్‌ఆర్ విద్యా సంస్థల అధినేత, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త వెన్నా హనుమారెడ్డి అన్నారు. స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి ముందస్తు సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, సాంప్రదాయబద్దంగా పొంగళ్ళు వండటం, ఉట్టి కొట్టటం, గాలి పటాలు ఎగుర వేయటం, భోగి మంటల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే అవార్డు అందుకున్న పొదిలి వ్యాయామోపాధ్యాయురాలు దోర్నాల వరలక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వెన్నా ఇందిర, బీయిడీ కళాశాల ప్రిన్సిపాల్ యక్కలి రామకోటేశ్వరరావు, సురేష్ బాబు, యస్. ఫణిభూషణరావు, ఫార్మసీ ఇన్‌చార్జి గీత, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవుడు

చెన్నుని శాంతి కల్యాణం

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 6: శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం స్వామికి శాంతి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. చెన్నకేశవ స్వామి మూల విరాట్‌ను ఆలయ ప్రధాన అర్చకులు నంద్యాల తిరుమలాచార్యులు, శ్రీపతి కేశవాచార్యులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మధ్య రంగ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉత్సవరులకు కల్యాణ ఘట్టాలను నిర్వహించారు.



మాట్లాడుతున్న బీఎం రవికుమార్ రెడ్డి

ఏపీజీబీ మెరుగైన సేవలు

తర్లుపాడు, జనవరి 6: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు మేనేజర్ జి.రవికుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని నాయుడుపల్లిలో శనివారం ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి బుర్రకథ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ అతి తక్కువ వడ్డీతో గృహ రుణమేళ జరుగుతుందని తెలిపారు.

సినిమాలు

మార్కాపురం

సాయిబాలాజీ - హలో
జగదీశ్వరీ - ఒక క్షణం
విజయ - అర్జున్‌రెడ్డి
శ్రీనివాస - ఎంసీఏ
రాధాకృష్ణ -2 కంట్రీస్
విశ్వేశ్వర - అమెజాన్ అడ్వెంచర్

పొదిలి

వెంకటేశ్వర - హలో
హరికృష్ణ - ఒక్క క్షణం
హరికృష్ణ - ఎంసీఏ



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలిసిపోతాయి.



బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటోక్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్ల విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి

9
7 2
5 7 6
4 6 ? 8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి



sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)
జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



మాఫీ సొమ్ము చెల్లింపులో మెలిక

అద్దంకి, జనవరి 6 : రైతుల ఖాతాలకు ప్రభుత్వం జమ చేసిన రుణ మాఫీ సొమ్ములో బ్యాంకర్‌లు కోత పెడుతున్నారు. కొత్త రుణాలకు సంబంధించిన వడ్డీని ముందస్తుగానే మినహాయించుకొని మిగిలినది లబ్ధిదారులకు చెల్లిస్తున్నారు. దీనిపై రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకర్‌ల తీరును ఆక్షేపిస్తున్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు నవ్యాంధ్రలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణ మాఫీ ప్రకటించింది. రూ. 50వేల లోపు రుణం ఉన్న రైతులకు ఒకే విడత విముక్తి కల్పించింది. అంతకంటే ఎక్కువ రుణం ఉన్న వారికి విడతల వారీగా చెల్లిస్తోంది. ఈ క్రమంలో మూడో విడత రుణ మాఫీ నగదు ప్రస్తుతం రైతు ఖాతాలకు జమ అవుతున్నాయి. అయితే అప్పట్లో తీసుకున్న రుణాన్ని ఎక్కువ మంది రైతులు బ్యాంకులకు చెల్లించారు. తిరిగి ఈ ఏడాది కొత్త రుణాలు తీసుకున్నారు. అత్యధిక శాతం రైతులు పంట రుణాలను మార్చి నుంచి తీసుకున్నారు. వాటిని ఏడాది లోపు చెల్లించే అవకాశం ఉంది. అలా గడువు లోపు చెల్లించిన వారికి వడ్డీ రాయితీ వస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతుల ఖాతాలకు జమ చేస్తున్న రుణ మాఫీ సొమ్మును వారికే బ్యాంకర్‌లు చెల్లించాల్సి ఉండగా కొన్ని చోట్ల అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మూడో విడత రుణ మాఫీ సొమ్మును రైతులకు ఇవ్వకుండా కొత్త రుణాలకు వడ్డీ కింద జమ చేసుకుంటున్నారు.

కొత్త పంట రుణాల చెల్లింపునకు మరో రెండు, మూడు నెలల గడువు ఉన్నప్పటికీ ఇప్పుడే జమ చేసుకోవటం పట్ల పలువురు రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై బ్యాంకు అధికారులు, రైతులకు మధ్య వాగ్వివాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. పాత బకాయి ఉంటే జమ చేసుకోవటంలో తప్పులేదు కానీ, గడువు ఉండగానే తీసుకోవడం ఏంటని ఏంటని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మూడో విడత రుణమాఫీకి సంబంధించి బ్యాంక్ ఖాతాలలో జమ అయిన మొత్తాన్ని రైతులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బలవంతంగా జమ చేసుకున్నారు



ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో మా కుటుంబానికి సంబంధించి 1.5 లక్షల రూపాయలు రద్దు అయ్యింది. మూడో విడత రుణ మాఫీ కింద అద్దంకిలోని ఎస్‌బీఐ (ఏడీబీ) లో రూ. 24 వేలు అసలు, రూ. 5 వేల వడ్డీ కలిపి రూ. 29వేలు జమ అయ్యాయి. ఈ మొత్తాన్ని తీసుకునేందుకు బ్యాంక్ వద్దకు వెళితే రూ. 10 వేలు ఈ ఏడాది పంట రుణం వడ్డీకి జమ చేసుకుని మిగిలిన రూ. 19వేలు ఇస్తామన్నారు. పంట రుణం చెల్లింపునకు మరో రెండు నెలలు గడువు ఉందన్నా వినిపించుకోకుండా బలవంతంగా రూ. 10వేలు తీసుకున్నారు.

- దివికోలు సుబ్బారావు, రైతు, ఉప్పలపాడు, అద్దంకి మండలం

డెయిరీ ఉద్యోగులకు జీతాలు లేనట్టేనా?

చైర్మన్ హామీకి నేడు చివరి రోజు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు డెయిరీ ఉద్యోగులకు చైర్మన్ చల్లా శ్రీనివాసరావు ఇచ్చిన హామీ మేరకు జీతాలు అందే పరిస్థితి కన్పించడం లేదు. దీంతో ప్రభుత్వ సహకారంతో సంక్షోభం నుంచి సంస్థ గట్టెక్కుతుందన్న ఆశలు మరింత సన్నగిల్లుతున్నాయి. గత నెల చివరిలో డెయిరీ సర్వసభ్య సమావేశానికి ముందు ఉద్యోగులు తమ జీతాల కోసం చైర్మన్‌ను కలిశారు. కొద్దిసేపు వాదోపవాదాల అనంతరం రూ. 18 కోట్ల రుణం మంజూరవుతుందని, జనవరి 7లోపు రెండు నెలల జీతాలు చెల్లిస్తామని చైర్మన్ చల్లా వారికి హామీ ఇచ్చారు. వాస్తవానికి ఆరోజు అందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయి. ముఖ్యమంత్రి పెషీ అధికారుల సహకారంతో బ్యాంకు రుణం మంజూరుకాబోతుందని సంబంధిత అధికారులతోపాటు, జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు కూడా ప్రకటించారు. ఇటు మంత్రి శిద్దా రాఘవరావు, అటు పార్టీ జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్ కూడా ఈవిషయంలో పూర్తి నమ్మకాన్ని కనబర్చారు. జనవరి 1న మర్యాదపూర్వకంగా డెయిరీ ఉద్యోగులు కలిసినప్పుడూ వారి నుంచి రుణం మంజూరుపై స్పష్టమైన హామీ వచ్చింది. రుణం వస్తే చైర్మన్ తమకు ఇచ్చిన హామీ మేరకు జీతాలు వస్తాయని ఉద్యోగులు భావించారు. అయితే రుణ మంజూరుకు సంబంధించి తాజా పరిస్థితిపై ఇంత వరకూ ఎవ్వరూ నోరు మెదపకపోగా 7వతేదీ ఆదివారం అయినందున, 8వ తేదీ జీతాలు ఇచ్చేందుకు కూడా డెయిరీలో అనుకూలమైన పరిస్థితి కన్పించడం లేదు. సోమవారం జీతాలు ఇవ్వకపోతే టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని డెయిరీ ఎండీతోపాటు, కార్మిక శాఖ అధికారులకు ఉద్యోగులు నోటీసులు ఇచ్చారు. విజయవాడలో ఉండి రుణం మంజూరు కోసం తన వంతు ప్రయత్నాలు చేస్తున్న చైర్మన్ చల్లా శ్రీనివాసరావు కూడా ఈవిషయంలో జరిగిన జాప్యం వలనే హామీ అమలు చేయలేకపోతున్నామని, త్వరలో రుణం రాబట్టి జీతాలు ఇస్తామని ఉద్యోగులకు సమాచారం పంపినట్లు తెలిసింది. అయితే ఉద్యోగులతోపాటు, పాలఉత్పత్తిదారుల్లో రుణం మంజూరుపై నమ్మకం సన్నగిల్లుతోంది. దీంతో డెయిరీ సంక్షోభం నుంచి గట్టెక్కుతుందా? మూతపడుతుందా? అన్న అనుమానాలు రెండ్రోజులుగా పెరిగిపోయాయి. అధికార పార్టీకి చెందిన ఒక ముఖ్య నేత మాత్రం రుణం రాబోతుంది, డెయిరీ సంక్షోభం నుంచి బయటపడుతుందని శనివారం రాత్రికి కూడా ధీమాగా చెప్తున్నారు.



ఏబీఎల్-2 బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సుధీర్ కుమార్, ఏఎస్పీ ఉదయరాణి, అద్దంకి మురళీకృష్ణ తదితరులు

20 నుంచి ఏబీఎల్-2 ప్రారంభం

బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎల్‌కేఎస్‌ఏ చైర్మన్ సుధీర్‌కుమార్

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 6 : టీజీవీ భరత్ ఆంధ్ర బ్యాడ్మింటన్ లీగ్ (ఏబీఎల్) సీజన్-2 పోటీలు ఈనెల 20 నుంచి ప్రారంభవుతాయని లార్డ్ కృష్ణ షటిల్ అకాడమీ (ఎల్‌కేఎస్‌ఏ) చైర్మన్ శిద్దా వెంకట సుధీర్‌కుమార్ తెలిపారు. తొలి రోజు పోటీలు విశాఖపట్నంలో జరుగుతాయని, ఈనెల 25న ఒంగోలులో ఉంటాయన్నారు. శనివారం ఒంగోలులో ఎల్‌కేఎస్‌ఏలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఏబీఎల్-2కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 28 వరకూ జరిగే ఈ పోటీల్లో ఆరు ఫ్రాంచైజీలు పాల్గొంటాయన్నారు. గుంటూరు, ప్రకాశం, కృష్ణా, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రిలో జరుగుతాయని తెలిపారు. ఈనెల 25న ఒంగోలు మంగమూరు రోడ్‌లోని ఎల్‌కేఎస్‌ఏలో నిర్వహిస్తామన్నారు. అనంతరం ఫ్రాంచైజీ క్రీడాకారులను పరిచయం చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఉదయరాణి, ఎల్‌కేఎస్‌ఏ అధ్యక్షుడు అద్దంకి మురళీకృష్ణ, దండు శ్రీనివాసరావు, టీమ్ మేనేజర్ మన్నం రఘుబాబు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

డీసీసీబీ పాలక మండలిని రద్దు చేయండి!

(మొదటి పేజీ తరువాయి)

ఆస్కారమిస్తోంది. పార్టీలోని కొందరు పెద్దల సూచనతోనే అధికార యంత్రాంగం కూడా కదిలిందన్న భావన వ్యక్తమవుతోంది.

డీసీసీబీ చైర్మన్ ఎన్నికను ప్రభుత్వం నిలిపివేయడం, దాన్ని సవాల్ చేస్తూ మస్తానయ్య, తనకు మద్దతుగా ఉన్న మరో 15 మంది డైరెక్టర్‌లతో కలిసి హైకోర్టుకు వెళ్లడం, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిన విషయం విదితమే. అయితే ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా లేని ఉన్నతాధికారులు కోర్టు తీర్పు ప్రతులు అందేలోపు పాలక మండలిని రద్దు చేసేందుకు పావులు కదిపారు. ఆ ప్రయత్నం శనివారం మరింత ఊపందుకుంది. కొన్ని అవినీతి ఆరోపణలు, నిబంధనలకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న అంశాలను ప్రస్తావిస్తూ పాలక మండలిని తక్షణం రద్దు చేయాలని డీసీవో సిఫార్సు చేశారు. దీనికి ప్రభుత్వ పెద్దల అంగీకారం ఉందా? లేదా? అన్నది సందేహంగా మారింది. అందిన సమాచారం మేరకు జిల్లాకు చెందిన ఇద్దరు ముఖ్య నేతల అంగీకారంతోనే అధికారులు ఆ ప్రయత్నం ప్రారంభించారని చెప్తున్నారు. వారు సమ్మతించిన తర్వాతే డీసీవో నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు భావిస్తున్నారు. అదే నిజమైతే ఉన్నతాధికారులు కూడా వెంటనే ఆమోద ముద్ర వేసి సోమ, మంగళవారాల్లో పాలక మండలిని రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చే అవకాశం ఉంది.

ఈ ప్రయత్నాలను పార్టీలోని పలువురు నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గతంలో పార్టీ అభిప్రాయ సేకరణ నిర్వహించినప్పుడే చైర్మన్‌గా మస్తానయ్యను ఎంపిక చేయాలని చీరాల, పర్చూరు శాసనసభ్యులు డిమాండ్ చేశారు. అద్దంకి శాసనసభ్యుడు రవికుమార్ పాలక మండలిని కొనసాగించాలని, తన నియోజకవర్గంలో ఎవరికి ఇచ్చినా ఇబ్బంది లేదని తెలిపారు. అలాగే చైర్మన్ అభ్యర్థి ఎవరన్న విషయంపై నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరనప్పటికీ ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు పాలక మండలిని కొనసాగించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కానీ, ప్రభుత్వం అందుకు సిద్ధం కాకపోగా చివరి క్షణంలో చైర్మన్ ఎన్నికను నిలిపివేయడంతో వారంతా తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. తిరిగి వారు కోర్టు తీర్పునైనా గౌరవించి చైర్మన్ ఎన్నికను నిర్వహించాలని, మస్తానయ్యకు డైరెక్టర్‌ల మద్దతు ఉన్నందున ఆయనకు అవకాశం ఇవ్వాలని ప్రతిపాదించారు. కోర్టు తీర్పు అనంతరం పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంత్రి శిద్దాను కలిసి తన అభిప్రాయాన్ని చెప్పారు. చీరాల ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అదే వైఖరిని ప్రదర్శించారు. అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్‌కు ఫోన్ చేసి మస్తానయ్యకు అవకాశం ఇవ్వాలని సూచించారు. కోర్టు తీర్పు అమలును అడ్డుకోవాలని బహిరంగంగా సూచించిన నాయకులెవ్వరూ కన్పించడం లేదు. మరోవైపు మస్తానయ్య తనకు మద్దతునిస్తున్న డైరెక్టర్‌లతో అటు మంత్రి శిద్దా, ఇటు దామచర్లతోపాటు ఇతర పలువురు ముఖ్య నాయకులను కలిసి కోర్టు తీర్పుకు అనుగుణంగా చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని కోరారు. అయినప్పటికీ డీసీవో నుంచి పాలక మండలి రద్దు ప్రతిపాదన వెళ్లడం అధికార పార్టీలో నాయకుల మధ్య అభిప్రాయభేదాలకు తావిచ్చింది. దీనిపై ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉంటుంది? ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది చూడాల్సి ఉంది.

పట్టణ పేదలకు గృహయోగం

ఒంగోలు కార్పొరేషన్ : పట్టణ ప్రాంత పేదల సొంతింటి కల నెరవేరనుంది. స్థలం ఉన్న వారికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద ఎన్టీఆర్ పక్కా గృహం మంజూరుకానుంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2018లో జిల్లాలోని ఐదు పట్టణాలకు 3308 గృహాలను మంజూరు చేసింది. అందులో ఒంగోలు నగరానికి 900, గిద్దలూరుకు 445, కనిగిరి 886, అద్దంకికి 309, చీరాలకు 768 కేటాయించారు. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ రాష్ట్ర ఎక్స్‌అఫిషియో సెక్రటరీ కాంతిలాల్ దండే తగు ఆదేశాలను ఆశాఖ అధికారులకు జారీ చేయగా వారు త్వరలో ఇళ్ల నిర్మాణాల ప్రారంభానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా మంజూరు చేసిన గృహాల కేటాయింపులో నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు నియోజకవర్గంలోని జనాభా నిష్పత్తిని బట్టి ఇళ్లు కేటాయించారు. వికలాంగులకు మూడుశాతం పోను మిగిలినవి ఓసీలకు మంజూరే చేశారు. గత ఏడాది 4వ విడత జన్మభూమిలో అందిన దరఖాస్తులతోపాటు, ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలతో అందిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుని జాబితాను అధికారులు సిద్ధం చేశారు.

జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి-మాఊరు సభల్లోనూ ఇళ్ల నిర్మాణం కోరుతూ ప్రజల నుంచి అధిక అర్జీలు వస్తున్నాయి. వీటిని అధికారులు ప్రతి రోజూ ఆన్‌లైన్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపుతున్నారు. గ్రామ సభలు ముగిసిన అనంతరం కొత్తగా వచ్చిన దరఖాస్తులపై జిల్లా మంత్రులు, కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కూడిన కమిటీ పరిశీలించనుంది. అనంతరం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనుంది.

ఎన్టీఆర్ గృహ నిర్మాణం ఇలా

ఈ ఏడాది జిల్లాకు
కేటాయించిన గృహాలు : 3308
ఒక్కో ఇంటి స్థల విస్తీర్ణం :
323 చ.అ (మరుగుదొడ్డితో కలిపి)
యూనిట్ ధర :
రూ. 3.50 లక్షలు
కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ :
రూ. 1.50 లక్షలు
రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ : రూ. 1 లక్ష
లబ్ధిదారుడి వాటా : రూ. 25 వేలు
బ్యాంకు రుణం : రూ. 75 వేలు

18న జడ్పీ చైర్మన 'ఈదర' దీక్ష విరమణ

పంగులూరు, జనవరి 6 : జడ్పీ సమావేశానికి కలెక్టర్ హాజరు కావాలని, జడ్పీటీసీలకు నిధులు, విధులు కోరుతూ తాను చేపట్టిన మౌన దీక్షను ఈనెల 18నుంచి విరమిస్తున్నట్లు జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు ప్రకటించారు. శనివారం ఆయన పంగులూరు మండలంలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండమంజులూరు వచ్చిన ఆయన తాను మౌన దీక్ష విరమిస్తున్నట్లు ఒక కాగితంపై రాసి ఇచ్చారు. ఈనెల 18 నుంచి ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకోత్సవాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

16న కొత్తపట్నంలో రెండు రాష్ట్రాల స్థాయి ఎడ్లబండి రాదాడి పోటీలు

కొత్తపట్నం జనవరి 6 : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలస్థాయి ఎడ్లబండి రాదాడి పోటీలు ఈ నెల 16న కొత్తపట్నంలో నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ మాజీ సభ్యుడు మేడా సుబ్బారావు తెలిపారు. ఈ పోటీలను మధ్యాహ్నం రెండు గంటల నుంచి ప్రారంభిస్తామన్నారు. మొదటి, రెండు, మూడు, నాల్గు స్థానాల్లో నిలిచిన యడ్ల యజమానులకు రూ. 50వేలు, రూ. 25 వేలు, రూ. 12,500, రూ. 5వేలు నగదు బహుమతిని అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే వారు కమిటీ నిర్దేశించిన నిబంధనలను పాటించాలని కోరారు. బండి వెంట ఆరుగురు మాత్రమే ఉండాలన్నారు. బండిని చేతితో నెట్టకూడదన్నారు. పోటీలో పాల్గొనేందుకు వచ్చే ఎడ్లకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్‌లు : 99481 24772, 96769 19195 సంప్రదించాలని కోరారు.

నక్సల్స్ ప్రభావిత మండలాల్లో

పోలీస్‌స్టేషన్ భవనాలు

ఒక్కో భవనానికి రూ.2.5 కోట్ల కేంద్రం నిధులు

మార్కాపురం, జనవరి 6: నల్లమల అటవీ ప్రాంత నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో అవసరమైన చోట నూతన పోలీసు స్టేషన్ భవనాలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. ఒక్కొక్క పోలీసు స్టేషన్ భవనాన్ని 2 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇందుకోసం అవసరమైన చోట దాదాపు 30 సెంట్లు స్థలం కావాలని పోలీసు అధికారులకు ఉత్తర్వులు అందినట్లు తెలిసింది. ఈ నిధులతో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన రెండంతస్తుల భవనాలను నిర్మించనున్నారు. మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలో కొమరోలు మండలంలో నూతనంగా పోలీసు స్టేషన్ భవనం నిర్మించేందుకు ప్రతిపాదనలు పం పుతున్నారు. అక్కడ అవసరమైన స్థలాన్ని కూడా సేకరించి రెవెన్యూ అధికారులతో కలిసి పోలీసు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చే స్తున్నారు. పుల్లలచెరువు మండలంలో ఇప్ప టికే ఉన్న పోలీసు స్టేషన్ భవనం గ్రామం మ ధ్యలో ఉండి కొన్ని ఇబ్బందులు ఎదురవుతుండటంతో ఆ భవనాన్ని కూడా గ్రామం వెలుప ల విశాలమైన స్థలం సేకరించి అక్కడ నూతనంగా నిర్మించేందుకు పోలీసు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. అయితే, పుల్లలచెరువులో ఉన్న పోలీసు క్వార్టర్స్‌ను య థావిధిగా వినియోగించుకుంటూ స్టేషన్‌ను మాత్రమే గ్రామం వెలుపల నిర్మించేందు కు ప్రతిపాదిస్తున్నారు. మొత్తానికి కేంద్రం నిధులతో సబ్ డివిజన్ పరిధిలో రెండుచోట్ల అత్యాధునిక సౌకర్యాలతో కూడిన పోలీసు స్టేషన్ నూతన భవనాలు నిర్మాణం కానున్నాయి.

లబ్ధిదారులకు యూనిట్ల గ్రౌండింగ్

- 11న 16వేల మందికి అందజేసేందుకు ఏర్పాట్లు
- కార్పొరేషన్‌లు, బ్యాంకు అధికారులతో జేసీ సమావేశం

ఒంగోలు నగరం, జనవరి 6: జిల్లాలో ఈ నెల 11 వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు అందించాల్సిన యూనిట్లను పెద్ద ఎత్తున అందించేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ఎస్సీ, బీసీ, ఎస్టీ, కాపు, బ్రాహ్మణ, మైనార్టీ కార్పొరేషన్‌ల ద్వారా ఏటా ఇచ్చే యూనిట్లను ఈ ఏడాదిలో ఒకేసారి జిల్లా అంతటా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఆరు కార్పొరేషన్ల కింద ఈ ఆర్థిక సంవత్సరానికి మంజూరయిన యూనిట్లను అన్నింటినీ అదే రోజు అందజేయనున్నారు.

జిల్లాలో 16 వేల మందికి ఒకే రోజున యూనిట్లను అందజేయాలని అధికారులు నిర్ణయించారు. 11న ఒకే రోజున యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామ స్థాయిలో ఎంపికైన లబ్ధిదారులతో మాట్లాడి యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు గ్రామాల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేశారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు ఇప్పటివరకు ఎంపికైన వారి వద్దకు పోయి, వారితోపాటు బ్యాంకు అధికారులతో మాట్లాడి 11న యూనిట్లను అందించే దిశగా కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంది. గ్రామ స్థాయిలో గ్రామ కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ ఫెసిలిటేటర్, మండల వపరిషత్ ఉద్యోగి ఒకరి కమిటీగా ఏర్పాటుచేశారు. ఈ కమిటీ రుణాల కోసం ఎంపికయిన ప్రతి లబ్ధిదారుడి తలుపు తట్టి 11న యూనిట్లను అందుకోవాలని చెప్పనున్నారు. అదే విధంగా బ్యాంకు అధికారులతో మాట్లాడి యూనిట్లను ఆ రోజు అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంది. ఈ విధంగా జిల్లా అంతటా ఒకే రోజు యూనిట్లను అందజేయాల్సి ఉంది. ఇందుకుగాను ఆయా నియోజక వర్గాల్లో ఈ కార్యక్రమం సజావుగా జరిగేందుకు నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులపై కూడా బాధ్యత పెట్టారు. వీరు కూడా 11నన జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది.

ఈ ఆర్థిక సంవత్సరానికి మంజూరు అయిన యూనిట్లతో పాటు గత ఆర్థిక సంవత్సరంలో మంజూరయిన యూనిట్ల గ్రౌండింగ్ ఇంకా పెండింగ్‌లో ఉంటే వాటిని కూడా 11వ తేదీన అందించేందుకు ఏర్పాట్లు చేయాల్సి ఉంది. యూనిట్ల గ్రౌండింగ్‌పై శనివారం రాత్రి సిండికేట్ బ్యాంకు ఎల్‌డీఎం వెంకటేశ్వరరావు, ఇతర బ్యాంకు అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఏ.జయరామ్, బీసీ కార్పొరేషన్ ఈడీ నాగేశ్వరరావు, ఇతర కార్పొరేషన్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయి తగిన ఆదేశాలు జారీ చేశారు.

అద్దంకి

అద్దంకి బ్రాంచి కెనాల్‌కు 1108 క్యూసెక్కుల నీరు

సంతమాగులూరు, జనవరి 6: త్రాగునీరు, ఆరుతడుల అవసరాల కోసం విడుదల చేసిన సాగరు జలాలు శనివారం అద్దంకి బ్రాంచి కెనాల్‌లో జిల్లా సరిహద్దు అయిన అడవిపాలెం 18/0 వద్దకు 1108 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని ఎన్ఎస్పీ డీఈ అప్పారావు తెలిపారు. అద్దంకి బ్రాంచి కెనాల్ పరిధిలో గల అన్ని మేజర్లకు సాగరు జలాలను విడదల చేస్తున్నామని అన్నారు. ఎన్ని రోజులు నీరు విడుదల చేసేది స్పష్టంగా చెప్పలేక పోతున్నామని, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చేవరకు నీటి ప్రవాహం కొనసాగుతుందని తెలిపారు.

సంక్షిప్తం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

క్యాలండర్ ఆవిష్కరణ

బల్లికురవ, జనవరి 6: తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్‌ని శనివారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆవి ష్కరించారు. ఉత్తమ విద్యా బోధన చేసి పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు చింతల రామకృష్ణ, రాంబాబు, సు బ్రహ్మణ్యం, మందలపు వీరాంజనేయులు, టీడీపీ మండల అధ్యక్షుడు పావులూరి సత్యం, చింతల శ్రీనివాసరావు, తహసీల్దార్ సుధాకర్, తదితరులుపాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోదండ రామిరెడ్డి

నిరంతర వైద్యశిబిరాలు

అద్దంకి, జనవరి 6: భక్తుల సౌకర్యార్థం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో భవిష్యతులో నిరంతర వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ కోదండరామిరెడ్డి అన్నారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో శ్రీ భవ్య మల్టీ స్పెషాల్టీ వైద్యశాల ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ కోదండరామిరెడ్డి మాట్లాడుతూ భక్తులకు అన్ని రకాల సేవలు అందించడమే తమ ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా శ్రీ భవ్య మల్టీ స్పెషాల్టీ ఆధ్వర్యంలో 120 మందికి ఉచిత వైద్యపరీక్షలు నిర్వహిం చి మందులను అందజేశారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ సతీష్, డాక్టర్ జె.రవీంద్రబాబు, డాక్టర్ నజియ, కుందుర్తి అనంత రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

అద్దంకి

వీఎన్‌ఎస్ - హలో
మినీ వీఎన్‌ఎస్ - ఒక్క క్షణం
కళామందిర్ - ఎంసీఏ
శ్రీరామ - టు కంట్రీస్

మేదరమెట్ల

నారాయణ చిత్రాలయ -ఎంసీఏ

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జన్మభూమి సభలో ఎమ్మెల్యే రవికుమార్

బల్లికురవ, జనవరి 6: ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని మల్లాయపలెంలో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామ సభలో ఎమ్మెల్యే రవికుమార్ పాల్గొని పలు పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ప్రతి కుటుంబానికి ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. పార్టీలకతీతంగా గృహాలు, పింఛన్లు మంజూరు చేసిందన్నారు. తమకి త్రాగునీరు అదడం లేదని మరుగుదొడ్ల బిల్లులు అందలేదని, పింఛన్ అందలేదని, తమ పిల్లలను కళాశాలకి పంపేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని, మురికి కాలువలు, కల్వర్టులు, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీమంతాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని గర్భవతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో కె.శ్రీనివాసరావు ఎంపీపీ ఎస్.పుల్లమ్మ, సర్పంచ్ అబ్బారెడ్డి బాలకృష్ణ, ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్, మండల ప్రత్యేకాధికారి రమణారావు, తహసీల్దార్ సుధాకర్, ఎపీఎం సుబ్బారావు, ఎపీవో మురళీ, వ్యవసాయాధికారిణి కుమారి, సీడీపీవో విజయలక్ష్మి, పశు సంవర్ధక శాఖ ఏడీ రమేష్ నాయక్, డాక్టర్ సయ్యద్ అమీర్ ఆలి, డిప్యూటీ తహసీల్దార్ సింగారావు, హౌసింగ్ ఏఈ ఉమామహేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి జాగర్లమూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు, జనవరి 6: మౌలిక వసతుల కల్పన ద్వారానే గ్రామాణాభివృద్ధి సాధ్యామని, అందుకు కొండమంజులూరు ఒక ఉదాహరణ అని జిల్లా పరిషత్ ఛైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. మండలంలోని కొండమంజులూరు, కల్లంవారిపాలెం గ్రామాలలో సర్పంచ్‌లు చింతల విజయలక్ష్మీ, బవనం నాగిరెడ్డి అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు శనివారం జరిగాయి. కొండ మంజులూరు గ్రామసభలో మౌనదీక్షలో వున్న ఛైర్మన్ హరిబాబు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సందేశాన్ని జడ్పీటీసీ సభ్యురాలు కుక్కపల్లి పద్మ చదివి వినిపించారు. గ్రామ ఉన్నత పాఠశాల చుట్టూ 25 లక్ష్యలతో ప్రహరీ నిర్మాణం, సీసీరోడ్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం గ్రామ అభివృద్ధికి సూచికలన్నారు. గ్రామసభలో రేషన్‌కార్డులను, ఉపకారవేతనాల పత్రాలను పంపిణీ



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు

చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.సింగయ్య, ఎంపీడీవో ఎం శ్యాంప్రసాద్, ఏఎంవో హనుమంతరావు, తహసీల్దార్ పి పార్వతి, డాక్టర్ ప్రమోద్, ఏఈలు సుబ్బారావు, రామ కుమార్, బ్రహ్మయ్య, ఏపీఎం అనూరాధ, ఎంఆర్ఐ రమణ, రామక్రిష్ణ, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్, జనవరి 6: ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలని ఛైర్ పర్సన్ పరిమి దయామణి అన్నారు. శనివారం నగర పంచాయతీ పరిధిలోని 3వ వార్డులోని నంబూరిపాలెంలోని అంబేద్కర్ భవనంలో టీపీబీవో టి.వి.సాంబశివరావు ఆధ్వర్యంలోను, 10వ వార్డులోని శ్రీనగర్‌లో టీపీవో సిహెచ్. వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా ఛైర్‌పర్సన్ పరిమి దయామణి, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, స్పెషల్ ఆఫీసర్ ఎం.వి.సుబ్బారావులు హాజరయ్యారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొలసనకోట సరోజని హనుమంతరావు, నర్రా శివపార్వతి సతీష్, ఏఈ శ్రీరామమూర్తి, ఎఎస్‌డబ్ల్యూవో ఓబులేసు, హెల్త్ ఎడుకేటర్ కె.ఏ.రాజు, వీఆర్వో నాగకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రవికుమార్

అద్దంకి మండలంలోని చిన్నకొత్తపల్లి గ్రామంలో తహసిల్దార్ ఆధ్వర్యంలోను, మైలవరం గ్రామంలో ఎంపిడివో ఆధ్వర్యంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆ యా గ్రామాలలోని ప్రజలకు ప్రభుత్వం అ మలు చేస్తున్న పథకాల గురించి ఆ యా శాఖల సిబ్బంది అ వగాహన కల్పించారు. కొత్తగా మంజూరు అయిన రేషన్ కార్డులను అందించడంతో పాటు చంద్రన్న బీమా బాండ్‌లు, వెలుగు పథకం ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లును అధికారులు చేతుల మీదగా లబ్ధిధారులకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నకొత్తపల్లిలో వివిధ సమస్యలపై 35 అ ర్జీలు వచ్చినట్లు తహసిల్ధార్ బ్రహ్మయ్య తెలిపారు. గ్రామంలో జరిగిన కార్యక్రమాన్ని ఏడిఏ మాలకొండారెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నూనె విజయకుమార్, ఎపియం వెంకటేశ్వర్లు, ఎఎస్‌వో అ మర్‌నాధ్ తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్ల, జనవరి 6: అనమనమూరు అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని జిల్లా పరిషత్ ఛైర్మన్ ఈదర హరిబాబు తన సందేశాన్ని సర్పంచ్ జంపు హరిబాబుతో చదివించారు. శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం మండలంలోని అనమనమూరు, తమ్మవరం గ్రామాల్లో జరిగాయి. అనమనమూరులో జరిగిన గ్రామసభలో జడ్పీ ఛైర్మన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రూ. 8.5 లక్షలు విలువ చేసే చెత్తను సంపదగా చేసే యూనిట్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. తమ్మవరంలో జరిగిన గ్రామసభలో తహసీల్దార్ శివనాగిరెడ్డి, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ సాయి కుమారి, ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ లక్ష్మికాంత్, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, విద్యుత్ శాఖల ఏఈలు, ప్రసాద్, హరిత, దీపక్ రెడ్డి, ఏపిఎం దేవరాజ్, ఏపిఓ గాయత్రి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు,జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు అన్నారు. 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పాతమాగులూరు, ఏల్చూరు గ్రామాలలో సర్పంచులు పావులూరి వెంకటరెడ్డి, చావల రాధాకృష్ణ అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. రాష్ట్ర ప్రబుత్వం పేద బడుగు బలహీన వర్గాల వారి అబివృద్ది కోసం ప్రబుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పదకాలపై ఆయా శాఖలవారీగా మండల స్థాయి అదికారులు ప్రజలకు వివరించారు.నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. గత మూడున్నరేళ్ళుగా రాష్రంలో జరుగుతున్న అబివృద్ది రాజదాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసకుమార్, తహసీల్దార్ సుదాకరరావు,ఎంపీటీసీ జిర్రా విజయ్‌బాబు,చల్లా బ్రహ్మారావు,చల్లాకోటేశ్వరరావు, కోటిరెడ్డి, ఓరుగంటి కోటిరెడ్డి, బోమ్మిరెడ్డి శేషిరెడ్డి, అంకిరెడ్డి, దుద్దేల గాలియ్య, ఏఈలు వెంకట్, శ్రీనివాసరావు, ఏపీఓ శైలజ, ఏపీఎం హనుమంతరావు, ఏఓ వరప్రసాద్, పలువురు గ్రామస్థాయి అదికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే క్వారీ పనులు

బల్లికురవ, జనవరి 6: గనులలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకుందామని బల్లికురవ క్వారీ యజమానుల సంఘం అ సోసియేషన్ నిర్ణయించుకున్నారు. శనివారం ఈ ర్లకొండ వద్ద క్వారీ ఓనర్ల అ సోసియేషన్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా గత 20రోజుల నుండి క్వారీలు ప్యాక్టరీలలో జరుగుతున్న తనిఖీలపై చర్చ జరిగింది. క్వారీ నుండి వెళ్లే ముడి రాయికి పర్మిట్ ఉంటేనే ఇచ్చేలా అందరు సమన్వయంతో పని చేయాలని నిర్ణయించుకున్నారు. నిబంధనలు పాటించకుంటే క్వారీల నిర్వహణ కష్టమని ఈ చర్చలలో అందరు అనుకున్నారు. ఈ సమావేశంలో క్వారీ యజమానులు రామ్‌మోహన్ రావు, లక్ష్మీనారాయణ, నాగారాజా, వెంకారెడ్డి, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్నగారి సంతలో నేటి కూరగాయల ధరలు

అద్దంకి, జనవరి 6: అద్దంకి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం నిర్వహించే అన్నగారి సంతలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. అరటి కాయ ఒకటి రూ. 5, సొరకాయ ఒకటి రూ. 10, దోసకాయ రూ. 20, పొట్లకాయలు రూ. 20, వంకాయలు రూ. 25, గుత్తి వంకాయ రూ. 20, టమోటా రూ. 10, క్యాబేజి రూ. 20, మునగకాయలు రూ. 100, బెండకాయలు రూ. 30, పందిరి కాకర కాయ రూ. 25, నేల కాకర కాయలు రూ 20, పందిరి చిక్కుడు(బ్లాక్), రూ. 30, పందిరి చిక్కుడు(వైట్), రూ 40, దొండకాయలు రూ. 20, గోరుచిక్కుడు రూ.25, బీరకాయలు రూ. 30, కీరదోసకాయలు రూ. 20, మిర్చి రూ. 25, క్యాప్సికం రూ. 40, బీట్ రూట్ రూ.40, క్యారెట్ రూ. 45, ముల్లంగి రూ. 20, బంగాళ దుంపలు రూ. 20, చేమదుంప రూ. 35, తోట కూర 2 కట్ట రూ. 10, చుక్కకూర 3 కట్టలు రూ. 10, మెంతికూర 2 కట్టలు రూ. 10, కొయ్య తోట కూర 3 కట్ట లు 10, గోంగూర 3 కట్ట లు 10, పొన్నగంటి కూర 3 కట్ట లు 10, పాలకూర 3 కట్ట లు రూ. 10, కొతిమీర ఒక కట్ట రూ. 5, కోడి గుడ్లు 2 రూ. 10.00. పెద్ద ఉల్లిపాయలు రూ. 45, లు.

8న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

పంగులూరు, జనవరి 6: మండలంలోని కొండమంజులూరు గ్రామంలో ఈ నెల 8వ తేది నుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కొండమంజులూరు క్రికెట్ క్లబ్ ప్రతినిధి కరణం స్వామి తెలిపారు. అమరావతి ప్రీమియం లీగ్ 2018 పేరుతో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న పోటీలో మొదటి ప్రైజు 50,116, రెండవ ప్రైజు 30, 116, మూడవప్రైజ్ 20,116, నాల్గవ ప్రైజు 10,116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తి స్థాయి క్రీడా మైదానం, మ్యాటింగ్ విక్కెట్, టి 20 ఫార్మెట్‌లో జరిగే ఈ పోటీలలో పాల్గొనే జట్టు 2 వేల రూపాయల ఎంట్రీ ఫీజుతో 7వ తేది లోగా తమ జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. వివరాల కోసం 9703161381 లేదా 8328081555 నెంబరుకు ఫోన్ చేయాలని నిర్వాహకులు తెలిపారు.

అనాథలను ఆదుకోవడం మానవతా ధర్మం



వేటపాలెం, జనవరి 6: అనాథలను ఆదుకోవడమే మానవతా ధర్మమని చీరాల రూరల్ సీఐ భక్తవత్సల రెడ్డి అన్నారు. శనివారం రైల్వే స్టేషన్ రోడ్డులోని ఆర్ఫాన్స్ అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల అధ్యాపకులు ఆసోది రామకృష్ణా రెడి సమకూర్చిన దుస్తులను సీఐ పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

ప్రత్యేక అధికారి ఆర్కే సుమన్

రామన్నపేట(వేటపాలెం) జనవరి 6: ప్రజాసమస్యలు పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి, ఐఎఫ్ఎస్ ఆర్కే సుమన్ తెలిపారు. శనివారం రామన్నపేట పంచాయతీ కార్యాలయంలో ఐదో విడత జన్మభూమి మా ఊరు గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడానికి ఈ సభలు వేదికగా నిలుస్తున్నాయన్నారు. అంగన్‌వాడీ, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిలకించారు. కొత్తరేషన్ కార్డులు, పావలావడ్డీ, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బట్టా అనంతలక్ష్మి, ఎంపీడీవో కే నేతాజీ, తహసీల్దార్ కేవీఎల్ మహేశ్వరరావు, హౌసింగ్ ఏఈ గోవిందరెడ్డి, వెలుగు ఏపీఎం గంటా శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రేషన్ కార్డులు అందజేస్తున్న ప్రత్యేకాధికారి సుమన్

రేపు చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్గుల పోటీలు

చీరాల, జనవరి 6: రామాపురం రోడ్డులోని చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సోమవారం ఉదయం 9 గంటలకు చీరాల ఇంజనీరింగ్ కళాశాల, ఆల్ఫస్ ఇంటర్నేషనల్ స్కూలు, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంయుక్త ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఆసక్తి గల మహిళలు సోమవారం ఉదయం 8.45 గంటల లోపు కళాశాల ప్రాంగణంలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీలు జరిగే సీఈసీ ప్రాంగణానికి చేరుకునేందుకు చీరాల ఇంజనీరింగ్ కళాశాల బస్సులు ఉదయం 8.30 గంటలకు చీరాల రైల్వే స్టేషన్ సమీపంలోని ముక్కోణపు పార్కు నుంచి బయలుదేరుతాయన్నారు. ఒక బస్సు పేరాల సెంటరు మీదుగా, మరో బస్సు కొత్తపేట మీదుగా, ఇంకో బస్సు నల్లగాంధీ బొమ్మ సెంటరు మీదుగా సంపత్‌నగర్ మూడు రోడ్ల కూడలి మీదుగా కళాశాలకు చేరుకుంటాయి. పోటీలకు హాజరయ్యే మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా మినీ ఫ్రిజ్, రెండవ బహుమతిగా మైక్రో ఓవెన్, మూడవ బహుమతిగా కుక్కర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటితో పాటు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేయబడతాయి. ఇతర వివరాలకు, పేరు నమోదు చేసుకునేందుకు 9985411491, 9160626256 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

రాజ్యాధికారం కోసం ఐక్యంగా ఉద్యమించాలి

చీరాల, జనవరి 6: రాజ్యాధికారం కోసం బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలని మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని విజయనగర్ కాలనీలోని రుధిర క్షేత్రాన్ని ఆయన శనివారం సందర్శించారు. స్థానిక నాయకులు, పలువురు దళిత సంఘాల ప్రతినిధులతో కలిసి కారంచేడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రెండు కులాలు మాత్రమే రాజ్యాధికారంలో ఉండటాన్ని ప్రశ్నించారు. దళితులు ఎందుకు రాజ్యాధికారం చేపట్టకూడదో ఆలోచించాలన్నారు. ప్రస్తుతం సామాజిక న్యాయం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు అధికారంలో ఉన్నా, జగన్ పాదయాత్ర చేస్తున్నా బహుజనులకు ఒరిగిందేమీ లేదన్నారు. బహుజనులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు.



రుధిర క్షేత్రం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

అలరించిన నాట్య ప్రదర్శనలు

చీరాల, జనవరి 6: స్థానిక సంతబజారులోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి మాచిరాజు లావణ్య, ఎం.లలితా ప్రణీతలచే కూచిపూడి, మాచిరాజు శిరీష్, ఎం.హిమసమీరలచే నిర్వహించిన భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి. సాంప్రదాయ నృత్యాలను తిలకించేందుకు కళాప్రియులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాచిరాజు కిరణ్‌కుమార్ సమర్పణలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా రోజుకో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



కళాకారుల నృత్య ప్రదర్శన

ఘనంగా బీబీహెచ్ హైస్కూల్ వార్షికోత్సవం వేడుకలు

వేటపాలెం, జనవరి 06: బండ్ల బాపయ్య పాఠశాల 97వ వార్షికోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులు కొసనం నాగమాంబ, కోడూరి ఏకాంబేశ్వరబాబు, ప్రతి శివప్రసాద్, స్వర్ణ ప్రయాగరావు, ప్రిన్సిపాల్ బాసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విద్యార్థులకు కథారచన పోటీలు

చీరాల, జనవరి 6: స్థానిక నోబుల్ స్కూల్‌లో శనివారం కథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కథారచన పోటీలు నిర్వహించారు. 'ఉమ్మడి కుటుంబం-మానవతా విలువలు' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

పందిళ్లపల్లి(వేటపాలెం) జనవరి 6: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఎన్‌సీసీ విద్యార్థులకు ఏ సర్టిఫికెట్లను ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఎన్‌సీసీలోను రాణిస్తున్నారని తెలిపారు. ఎన్‌సీసీలో సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులకు పోలీస్, ఆర్మీ ఉద్యోగాల్లో ఎక్కువగా అవకాశాలు ఉంటాయని తెలిపారు. వీరికి ప్రత్యేక గుర్తింపుకూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ పర్యవేక్షకులు కొత్తమాసు సాయి సత్యనారాయణ, ఎన్‌సీసీ అధికారి పి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు శివశంకర్, రత్నం, మోహన్ రావు, విజయవర్ధనరాజు, నాగరాజు, ఎరుకలయ్య పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

పందిళ్లపల్లి(వేటపాలెం) జనవరి 6: పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిప్యూటీ డీఈవో సుజాత శనివారం తనిఖీ చేశారు. స్కూల్‌లో రికార్డులు పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని సూచించారు.

వాసవీ క్లబ్ జిల్లా జోన్ చైర్‌పర్సన్‌గా సుధీర్ అయ్యప్ప

వేటపాలెం, జనవరి 6: జిల్లా జోన్ చైర్‌పర్సన్‌గా వేటపాలెం వాసవీ స్మార్ట్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మొటుమర్రి సుధీర్ అయ్యప్ప శనివారం నియమితులయ్యారు. జిల్లా గవర్నర్ కేవీ సుదర్శనం, జిల్లా కార్యదర్శి సిహెచ్ సురేష్ అయ్యప్పను అభినందించారు.

ఈవ్‌టీజింగ్‌పై అవగాహన

చీరాల, జనవరి 6: స్థానిక వాసవి హైస్కూల్ విద్యార్థులకు ఈవ్‌టీజింగ్‌పై షీటీం ఏఎస్సై రాంబాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్ పెద్ద నేరమని ఎవరూ ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌లకు పాల్పడినా శిక్ష తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుళ్లు బాజీ, అనూష పాల్గొన్నారు.

దేవర సుబ్బులు మృతి కేసును సీబీఐకి అప్పగించాలి

చీరాల, జనవరి 6: ఇటీవల మండల పరిధిలోని గవినివారిపాలెంలో గిరిజన మహిళ దేవర సుబ్బులు మృతి కేసును సీబీఐకి అప్పగించాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక డ్రైనేజీ అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక పోలీసులపై తమకు నమ్మకం లేదని వారు కేసును నీరుగార్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసు విచారణ సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నేడు 5కె రన్

చీరాల, జనవరి 6: స్థానిక కస్తూర్బా పాఠశాల నుంచి ఆదివారం ఉదయం 6 గంటలకు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా 5కె రన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పుర పౌరులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

దాడిలో ఆర్టీసీ డ్రైవర్‌కు గాయాలు

చీరాల, జనవరి 6: గుర్తుతెలియని వ్యక్తులు చేసిన దాడిలో చీరాల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ రామకృష్ణకు గాయాలయ్యాయి. చీరాల నుంచి ఇంకొల్లు దారిలో తిమ్మసముద్రం వద్ద ఓ వ్యక్తి బస్సు ఆపి దుర్భాషలాడాడు. చుట్టుపక్కల వారు సర్దిచెప్పి పంపారు. ఇంకొల్లు నుంచి తిరిగి వస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు గుంపుగా బస్సు ఆపి రామకృష్ణపై దాడి చేశారు. చికిత్స నిమిత్తం రామకృష్ణ చీరాల ఏరియా వైద్యశాలలో చేరాడు. అవుట్‌పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

వేధింపులపై కేసు నమోదు

వేటపాలెం, జనవరి 6: స్థానిక నవజ్యోతి కాలనీకి చెందిన షేక్ మోతిజాన్‌ను ఆమె భర్త ఖాజావలి, అత్త కరీమూన్‌లు దాడి చేసి వేధిస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై యు వెంకటకృష్ణయ్య శనివారం తెలిపారు. కట్నం తెమ్మని భర్త, అత్తలు ఆమెని మంచానికి కట్టివేసి చిత్రహింసలు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొంది.

కరాటేలో చైతన్య భారతి విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చీరాల, జనవరి 6: చిలకలూరిపేట చుండి రంగనాయకులు కళాశాలలో జరిగిన నాగార్జున యూనివర్శిటీ అంతర్ కళాశాలల కరాటే పోటీలలో చీరాల చైతన్య భారతి విద్యార్థులు రెండు బంగారు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను శనివారం కళాశాల ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలి

చీరాల, జనవరి 6: సమాజంలోని ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలని ఈపురుపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రదర్శన నిర్వహించారు. వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల విద్యార్థులు ఓడీఎఫ్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

చీరాల, జనవరి 6 : సమాజంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత తమ బాధ్యతగా గుర్తెరిగి బాధ్యతాయుతంగా నడుచుకోవాలని వెప ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు తమ నృత్య రూపకం ద్వారా ప్రదర్శించారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాల పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లపై అవగాహన

చీరాల, జనవరి 6: ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు సహకరించాలని అందుకు మరుగుదొడ్డును వినియోగించాలని పేరాల హైస్కూలు విద్యార్థులు పిలుపునిచ్చారు. స్థానిక స్కూలు ప్రాంగణంలో శనివారం మరుగుదొడ్లపై అవగాహన కల్పిస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు.

ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

చీరాల, జనవరి 6: మున్సిపల్ పరిధిలో అధికారులు, సిబ్బంది ప్రణాళికాబద్ధంగా పని చేయాలని నియోజవర్గ ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ మురళి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో అధికారుల, సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి మాఊరు కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి ఏడీ రాజకుమారి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ మురళి

సినిమాలు

చీరాల

మోహన్	- హలో
సంగం	- ఎంసీఏ
సాయిప్యాలెస్	- ఒక్కక్షణం
శాంతి	- 2 కంట్రీస్



బీమా మిత్రకు సత్కారం

ముండ్లమూరు, జనవరి 6 :బీమా మిత్ర భూక్యా బుజ్జిబాయిను పులిపాడు పంచాయతీలో ఎంపీపీ వెంకట్రావు ఘనంగా సత్కరించారు. ఆమె సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం వెంకటరెడ్డి, పశువైద్యాధికారి దేవారెడ్డినాయక్, ఏపీఎం జ్యోతిప్రసాద్‌బాబు, ఏఈ టి అశోక్‌కుమార్, ఎస్‌ఐ శివనాంచారయ్య పాల్గొన్నారు.

నీటి సమస్యపై నిరసన

బెల్లంకొండవారిపాలెం జన్మభూమి సభలో జనం గగ్గోలు : స్పందించిన అధికారులు

తాళ్లూరు, జనవరి 6 : నీటి సమస్యపై బెల్లంకొండవారిపాలెం గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని మాజీ ఎంపీపీ పోశం మధుసూదనరెడ్డి వర్గీయులు శనివారం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో పట్టుబట్టారు. తహసీల్దార్ కేవీ కృష్ణారావు జన్మభూమి గ్రామసభ నిర్వహిస్తున్న సమయంలో మాజీ ఎంపీపీ వర్గీయులు సభ వద్దకు వచ్చి నీటి సమస్యను ప్రస్తావించారు. ఈ సమస్యను మంత్రి శిద్దా దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. రోజు రోజుకూ సమస్య జటిలమవుతుందన్నారు. సాగర్ జలాలు సరఫరా చేస్తే సమస్య కొంతవరకూ పరిష్కారమవుతుందని మాజీ ఎంపీపీ పి.మధుసూధనరెడ్డి, గ్రామ సర్పంచ్ వి.నారాయణమ్మ, మాజీ సర్పంచ్ పి.నారాయణరెడ్డి చెప్పారు. ఈ సమస్యను తెలియజేయడానికి వారంతా అర గంటకు పైగా నేలపై బైఠాయించారు. దీనికి స్పందించిన మండల ప్రత్యేకాధికారి హరిప్రసాద్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి ఫోన్‌ద్వారా తెలియజేశారు. సాగర్ జలాల సరఫరాకు చర్యలు తీసుకుంటామని వారు స్పష్టమైన హామీ ఇచ్చారు. దీంతో నిరసనకారులు శాంతించారు . తరువాత తహసీల్దార్ కేవీ కృష్ణారావు యథాప్రకారం గ్రామ సభను నిర్వహించారు. ఎస్‌ఐ వి.మహేష్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



నేలపై కూర్చొని నిరసన తెలియజేస్తున్న మాజీ ఎంపీపీ, సర్పంచ్‌లు

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ముండ్లమూరు, జనవరి 6 : ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని గుంటూరు ఆర్జేడీ కె శ్రీనివాసరెడ్డి సూచించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు.తొలుత పాఠశాల పరిసరాలను పరిశీలించారు. వివేకానంద గార్డెన్‌ను చూసి హెచ్‌ఎం శ్రీరామచంద్రమూర్తిని అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కూరలు రుచిగా ఉండడంతో కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులను అభినందించారు. ప్రతి రోజు మెనుప్రకారమే అందించాలని సూచించారు.10వ తరగతిలో ఇంగ్లీష్, లెక్కలు, సైన్స్ సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.విద్యార్థుల వెనుకబాటుతనాన్ని గుర్తించి వారికోసం ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని, ఎక్కువ మంది విద్యార్థులు ఏ గ్రేడ్ సాధించే విధంగా తయారుచేయాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడాంశాలను నేర్పాలని పీడీ భావనారాయణను ఆదేశించారు. విద్యార్థులకు అర్థవంతంగా విద్యాబోధన చేయా లని సూచించారు. పాఠశాల విద్యార్థు లకు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. ఆయన వెంట హెచ్‌ఎం పి శ్రీరామచంద్రమూర్తి, పద్మావతి, గాంధీ, హజరత్‌అలీ ఉన్నారు.



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న ఆర్జేడీ శ్రీనివాసరెడ్డి

ఎత్తిపోతల పథకాలతో సస్యశ్యామలం

రాష్ట్ర అటవీ శాఖాధికారి ఆనంద్‌కుమార్

ముండ్లమూరు , జనవరి 6 : ఎత్తిపోతల పథకాల ద్వారా బీడుభూములు సస్యశ్యామలం అవుతాయని రాష్ట్ర అటవీ శాఖాధికారి ఆనంద్‌కుమార్ జా చెప్పారు. మారెళ్ల పంచాయతీ పరిధిలోని రూ.22కోట్లతో నిర్మించిన గంగన్నపాలెం-1లో ఎత్తిపోతల పథకాన్ని, జమ్ములమడక పంచాయతీ పరిధిలోని రూ.17కోట్లతో నిర్మించిన మక్కెనవారిపాలెం ఎత్తిపోతల పథకాన్ని, రూ.48కోట్లతో నిర్మిస్తున్న మారెళ్ల-4 ఎత్తిపోతల పథకం పనులను ఆయన శనివారం పరిశీలించారు. రూ.80కోట్లతో చేప డుతున్న గుండ్లకమ్మ ఎత్తిపోతల పథకాలతో 12వేల ఎకరా లకు సాగునీరు అందుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సాగునీటికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.ఆయన వెంట ఎంపీపీ మందలపు వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యులు సుంకర రాఘవరెడ్డి, జంపాని శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎం వెంకటరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్‌బాబు, ఏవో శ్రీధర్, ట్రాన్స్‌కో అధికారి పీఎస్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారి ఆనంద్‌కుమార్

సంక్షిప్తం



చంద్రన్న బీమా అందజేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

సాగర్ జలాల కోసం వినతి

కురిచేడు , జనవరి 6 : తమ గ్రామంలో రెండు చెరువులను సాగర్ జలాలతో నింపాలని పెద్దవరం, నమశ్శివాయపురం గ్రామస్థులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. గ్రామంలో బోర్లు, బావులు వట్టిపోయాయన్నారు. సాగర్ కాల్వ గ్రామం పక్కనుంచే వెళ్తున్నందున లిఫ్ట్ ద్వారా సాగర్ నీటిని తమ గ్రామ రెండు చెరువులైన కంభాల చెరువు, ఊర చెరువులను నింపాలని అచ్చనాల కొండలు కోరారు. అలాగే పెద్దవరంలో శ్మశానానికి హద్దులు చూపాలని కోరారు. ఇళ్ల స్థలాలు చూపి పట్టాలు ఇవ్వాలని కోరారు. నమశ్శివాయపురం గ్రామంలో 61 దరఖాస్తులు రాగా పెద్దవరంలో 45 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. మండల విద్యాశాఖాధికారి ఆర్ వస్రాం నాయక్, ఎంపీటీసీ సభ్యురాలు అచ్చనాల కోటమ్మ, ఏ కొండలు, ఏపీయం గోపాలకృష్ణ, వైద్యాధికారి ప్రవీణ్, గురవారావు, సర్పంచ్ నాసరరావు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ కోశాధికారి లక్ష్మీనారాయణ మృతి

కురిచేడు, జనవరి 6: స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి మాగం లక్ష్మీనారాయణ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గత మూడు పర్యాయాలు కోశాధికారిగా పనిచేశారు. లక్ష్మీనారాయణ మృతికి స్థానిక ఆర్యవైశ్యులు సంతాపం వ్యక్తం చేశారు.

వాహనాల తనిఖీ

ముండ్లమూరు, జనవరి 6 : వేంపాడు వద్ద శనివారం ఎస్‌ఐ ఎం శివనాంచారయ్య వాహనాలను తనిఖీ చేశారు. 20 మంది వాహన చోదకుల దగ్గర పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో 20 ఈ-చలానా కేసులు నమోదు చేశారు. వాహనచోదకులు తప్పనిసరిగా పైపత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర : హలో
శ్రీనివాస : 2 కంట్రీస్
శివశంకర్ : మిడిల్ క్లాస్ అబ్బాయి
భాస్కర్ : మళ్లీ రావా



మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నేతలు

సీపీఎం నేతల మోటార్ సైకిల్ ర్యాలీ

దర్శి, జనవరి 6 : సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ దర్శి లో శనివారం సాయంత్రం మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సీపీఎం సీనియర్ నాయకులు గోగు వెంకయ్య దారిరి ప్రారంభించారు. సీపీఎం జిల్లా మహాసభలను జనవరి 8 నుంచి 10 వరకు కనిగిరిలో నిర్వహిస్తారని ఆయన చెప్పారు. ర్యాలీ అనంతరం దర్శి ప్రాంతీయ కమిటీ సీపీఎం కార్యదర్శి టి రంగారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టీడీపీ ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందన్నారు. హామీల అమలకు ఆందోళనబాట పడతామని స్పష్టం చేశారు. జిల్లా మహాసభలకు దర్శి నియోజకవర్గం నుంచి అధికసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సంద వెంకటేశ్వర్‌రావు, తోట తిరుపతిరావు, రాచపూడి యోహాను, ఉప్పు నారాయణ, ఎస్ కోటిరెడ్డి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులను దర్శి ఎస్‌ఐ ఎం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ర్యాలీ నిర్వహించే ముందు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. తాము శాంతియుతంగా ర్యాలీ చేస్తున్నామని, గతంలో ఎన్నో ర్యాలీలు చేసినా ఎవరు అడ్డుకోలేదని సీపీఎం నాయకులు పోలీసులకు వివరించారు. భవిష్యత్‌లో ర్యాలీలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు. అనంతరం ర్యాలీ కొనసాగించారు.

ముండ్లమూరులో...

ముండ్లమూరు, జనవరి 6 : సీపీఎం మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ప్రతినిధులు శనివారం ముండ్లమూరులో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందన్నారు. మూడున్నరేళ్లలో ఒక పరిశ్రమ రాలేదని, పెట్టుబడుల కోసం విదేశాలు తిరిగి ప్రజాధనాన్ని వృథాచేశారని చెప్పారు. దీనిపై ప్రజలు నిలదీయాలని కోరారు. కార్యక్రమం సీపీఎం సీనియర్ నాయకులు బి హనుమంతరావు జెండా ఊపి ర్యాలీని ప్రారం భించారు. వేంపాడు, నాయుడుపాలెం కూడా ర్యాలీలు నిర్వహించారు. మహాసభలను అందరూ విజయవం తం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం శేషగిరి, రాంజీ, ఎస్కే మీరావలి, కత్తి తిరుపతమ్మ, పాలపర్తి యాకోబు, సుబ్బారావు, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

మారెళ్లలో అగ్నిప్రమాదం

ముండ్లమూరు జనవరి 6 : మారెళ్ళలో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈసంఘటనలో సుంకర రఘురామిరెడ్డికి చెందిన పొగాకు బ్యారన్ దగ్ధమైంది. బ్యారన్‌లో 1200 కర్రలు ఉన్నాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అద్దంకి అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. ఆస్తి నష్టం రూ.4లక్షలు ఉంటుందని అంచనా.









రుణమాఫీ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ మందలపు వెంకట్రావు, నీటి సమస్యను ప్రస్తావిస్తున్న సంగాపురం గ్రామస్థులు, రుణ పత్రాలు అందిస్తున్న తహసీల్దార్ కృష్ణారావు తదితరులు

గుక్కెడు నీటికి గగ్గోలు

జన్మభూమి గ్రామసభలో సంగాపురం గ్రామస్థుల నిలదీత : సమస్య పరిష్కారానికి అధికారుల హామీ

దొనకొండ, జనవరి 6 : గుక్కెడ మంచినీళ్లు దొరక్క అల్లాడిపోతున్నామని సంగాపురం గ్రామస్థులు జన్మభూమి గ్రామసభలో గగ్గోలు పెట్టారు. ఆ గ్రామంలో ఎంపీడీవో అనుమల్ల రాజేందర్, గంగదేవిపల్లెలో తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. సంగాపురం గ్రామానికి సాగర్ నీరు సరఫరా కావడం లేదని చెప్పారు. బోర్లలో నీరు లేకపోవడంతో పొలాల్లో నుంచి మంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని వారు వివరించారు. తమకు ట్యాంకర్ల ద్వారా లేదా, సాగర్ జలాల సరఫరా చేయాలని కోరారు. దీనికి స్పందించిన అధికారులు బోర్లు మరమ్మతులు చేపట్టి నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు కర్నాటి సునీత,ఆంజనేయరెడ్డి, ఎం.బాబు, ఎంఈవో సాంబశివరావు, ఏవో శైలజారాణి, ఆర్‌ఐ రాజేష్, సర్వేయర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరు, జనవరి 6 : పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించి సమాజంలో పేదరికంలోని సమాజ స్థాపన నిర్మించాలన్నదే తెలుగుదేశ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మందలపు వెంకట్రావు అన్నారు. మారెళ్ళ గ్రామంలో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభ సర్పంచ్ సుంకర ఇందిర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డ్వాక్రామహిళలకు పెట్టుబడినిధి, వడ్డీ లేని రుణాలు, చంద్రన్న బీమా పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. సీపీడీవో కెవీపీ రాజకుమారి, తహశీల్దార్ గంగాధరరావు, పశువైద్యాధికారి ప్రతాప్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఈ మాలకొండారెడ్డి, ఈఓఆర్‌డీ బి చూడామణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.జమ్మలమడకలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ చావా అరుణకుమారి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి ఎకే జా తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు జనవరి 6 : పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తహసీల్దార్ కేవీ కృష్ణారావు తెలిపారు. బెల్లంకొండవారిపాలెంలో సర్పంచ్ వి.నారాయణమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. 19 గ్రూపులకు 4లక్షల 44 వేల రూపాయలు రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు 40 మందికి చెరో 1200లు చొప్పున ఉపకార వేతనాలు అందజేస్తున్నట్టు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి హరిప్రసాద్ పాల్గొన్నారు. ఎంఈవో జి.సుబ్బయ్య, విద్యాశాఖనోడల్ అధికారి ఎం.గోవర్ధన్ పాల్గొన్నారు.



జన్మభూమి గ్రామ సభలో ప్రమాణం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జన్మభూమిలో సత్వర పరిష్కారం

దర్శి, జనవరి 6 : జన్మభూమి కార్యక్రమం ద్వారా సత్వర పరిష్కారం లభిస్తోందని దర్శి మండల ప్రత్యేకాధికారి జయరాం తెలిపారు. జముకులదిన్నె, పొతకమూరు, బండివెలిగండ్ల పంచాయతీలో శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి బి సంగమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జముకులదిన్నెలో, ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, పొతకమూరులో, తహసీల్దార్ బి సత్యనారాయణ ఆధ్వర్యంలో, బండివెలిగండ్లలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి జయరాం మాట్లాడుతూ ప్రజల సమస్యలను గ్రామసభలలో అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జముకులదిన్నె, బండివెలిగండ్ల, పొతకమూరు సర్పంచులు మాగం సుబ్బారావు, జలీలుద్దీన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వల్లీకుమార్, ఎంఈఓ రఘురామయ్య పాల్గొన్నారు.

అందని చంద్రన్న కానుక

సర్వర్ సమస్యతో పంపిణీ కాని సరుకులు



రేషన్ దుకాణాల వద్ద జనం పడిగాపులు

దర్శి, జనవరి 6 : సంక్రాంతి చంద్రన్న కానుకలు ప్రజలకు సక్రమంగా అందడం లేదు.సర్వర్ సమస్య ఏర్పడడంతో కార్డుదారులకు సరుకులు ఇవ్వడం లేదు. రేషన్ దుకాణాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలో పడిగాపులు కాసినా ఫలితం లేకపోవడంతో జనం నిరాశతో ఇంటికి వెళ్తున్నారు. సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవడానికి రూ.240ల విలువ చేసే ఆరు రకాల వస్తువులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. గోధుమపిండి కేజీ, బెల్లం అరకేజీ, పచ్చిశనగపప్పు అరకేజీ, కందిపప్పు అరకేజీ, పామాయిల్ అరకేజీ, నెయ్యి 100గ్రాములు వాటిలో ఉన్నాయి. మండలంలో 23,062 కుటుంబాలకు చంద్రన్న కానుక అందించాల్సి ఉంది. జనవరి ఒకటి నుంచి సరుకుల పంపిణీ ప్రారంభించారు. సర్వర్ మోరాయించడంతో సరుకుల పంపిణీకి అవరోధం ఏర్పడుతోంది. ఇప్పటి వరకు మండలంలో కేవలం సుమారు 18శాతం సరుకులు మాత్రమే పంపిణీ చేశారు. మరో వారం రోజుల మాత్రమే సంక్రాంతి ఉన్నప్పటికీ 80శాతం పైగా కార్డుదారులకు చంద్రన్న కానుకలు అందలేదు. సకాలంలో సరుకులు అందించకపోతే ఆనందంతో పండుగ ఎలా చేసుకోగలమని పలువురు ప్రశ్నిస్తున్నారు. దర్శిలోని రేషన్‌షాపుల వద్ద శుక్రవారం మహిళలు అధికసంఖ్యలో బారులు తీరినా సరుకులు అందకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతంలో సర్వర్ సమస్య మరింత ఇబ్బందికరంగా మారింది. కొంతమందికి వేలిముద్రలు పడకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చంద్రన్న కానుక అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు

జూనియర్ కళాశాల వార్షికోత్సవం

దర్శి, జనవరి 6 : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని మాజీ ఎంఎల్ఏ నారపుశెట్టి పాపారావు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ఐఓ పి మనోహరబాబు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్ కోటయ్య, ఏఎంసీ ఛైర్మన్ సూరె చినసుబ్బారావు, ఎంపీపీ పూసల సంజీవయ్య, దర్శి సర్పంచ్ జీసీ గురవయ్య, మారం శ్రీనివాసరెడ్డి, శోభారాణి పాల్గొన్నారు.

సంక్షిప్తం

అర్హులకు పింఛన్లు ఇవ్వరేమి?

ముండ్లమూరు, జనవరి 6 : అర్హులకు పింఛన్లు ఇవ్వనప్పుడు జన్మభూమి గ్రామ సభ నిర్వహించడం ఎందుకని ముండ్లమూరు, తాళ్ళూరు మండలాల సీపీఎం పార్టీ కన్వీనర్ యల్లంపల్లి ఆంజనేయులు శనివారం మారెళ్లలో జరిగిన గ్రామసభలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా పింఛన్ అభ్యర్థులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. పింఛన్ ఇచ్చేవరకూ లేచిది లేదన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులకు న్యాయం చేస్తామని ఎంపీపీ వెంకట్రావు హామీ ఇవ్వడంతో ఆయన ఆందోళన విరమించారు.

టీడీపీ నేత నాగారెడ్డి మృతికి సంతాపం

తాళ్లూరు జనవరి6 : తాళ్లూరు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యు లు బొబ్బిలి పులి నాగిరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మానం రమేష్‌బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు మేడగం చంద్రశేఖరరెడ్డి, తాళ్లూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు తూము శివనాగిరెడ్డి, సీనియర్ నాయకులు ఐ గుర్వారెడ్డి, పేర్కొన్నారు. టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి ఆయన చురుకైన పాత్ర పోషించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకుప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నేడు పాఠశాలలు తెరవాలి

దొనకొండ, జనవరి 6 : జన్మభూమి కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో ఆదివారం మండలంలోని అన్ని పాఠశాలలు యథావిధిగా పనిచేస్తాయని ఎంఈవో ఎన్.సాంబశివరావు తెలిపారు. ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలు తెరచి విద్యార్థులకు విద్యాబోధనతోపాటు మధ్యాహ్న భోజనం పెట్టాలన్నారు.

నేడు జన్మభూమి

దొనకొండ, జనవరి 6 : పెద్దన్నపాలెం, భూమనపల్లె గ్రామాల్లో ఆదివారం జన్మభూమి గ్రామసభలు జరుగుతాయని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ తెలిపారు.

సీఎం టెలీకాన్ఫరెన్స్

దొనకొండ, జనవరి 6 : జన్మభూమిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిరోజు మధ్యాహ్నం టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. దొనకొండ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా సీఎం సందేశాన్ని ఉపాధ్యా యులు తిలకించారు.జన్మభూమిలో చేపట్టవలసిన అంశాలపై అవగాహన కల్పించారు.

నేడు కందుకూరులో 5కే రన్

కందుకూరు, జనవరి 6: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం కందుకూరు పట్టణంలో 5కె రన్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ సిహెచ్.శ్రీనివాసన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 గంటలకు ఆర్డీఓ బంగ్లా వద్ద నుంచి రన్ ప్రారంభమవుతుందని, పట్టణ ప్రజలు, యువతీ యువకులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

దారిమళ్లుతున్న రాళ్లపాడు జలాలు

- చెరువులు, కుంటలకు పారించుకుంటున్న వైనం
- ఆయకట్టులో లేని భూములైన మెట్టపైర్లకు అక్రమంగా సరఫరా
- 7.10 అడుగులకు పడిపోయిన నీటిమట్టం
- వేసవిలో తాగునీటి ఎద్దడిపై సర్వత్రా ఆందోళన


ప్రాజెక్టులో 7.10 అడుగులకు పడిపోయిన నీటిమట్టం


కుడి కాలువ పక్కనే ఆయకట్టులో లేని భూముల్లో సాగవుతున్న వరిపైరు

లింగసముద్రం, జనవరి 6: రాళ్లపాడు ప్రాజె క్టు జలాలు దారుమళ్లుతున్నాయి. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువ నుండి విడుదలైన నీటిని కొందరు చెరువులు, కుంటలు నింపుకుంటూ ఆయకట్టు లేని భూములలో సాగుచేసిన పైర్లకు వినియోగించుకుం టున్నారు. ఈ ఏడాది రాళ్లపాడు ప్రాజెక్టు ఎగువ భాగమున అరకొరగా కురిసిన వర్షాలకు నెల్లూరు జిల్లా ఉదయగిరి, వింజమూరు ప్రాంతాలలో కురిసిన వర్షాలకు ప్రాజెక్టులోకి సగం అడుగుల మేర నీరు చేరింది. అయితే ఈ నీరు ఆయకట్టులోని వరిపైరుకు సరిపో దనే ఉద్దేశంతో ఆయకట్టు కమిటీ తీర్మానం మేరకు గత నెల 20వ తేదీన మెట్టపైర్ల సాగుకు నీటిని విడుదల చేశారు. అయితే కుడి, ఎడమ కాలువల్లో పారే నీటిని కొందరు దుర్వినియోగం చేస్తున్నట్లుగా విమర్శలు వ్యక్త మౌతున్నాయి. ఎడమ కాలువ లో పారేనీటిని చీమలపెంట చెరువుకు నింపుకోవడంతో పాటు కొందరు వరిపైర్లకు కూడా పారించు కుంటున్నారు. కుడికాలువలో ప్రవ హించే నీటిని కుడికాలువ మొదటి నుండి కొత్తపేట, రాళ్లపాడు, సాయిపేట, ముత్తంవారిపాలెం గ్రామాల రైతులు కొందరు ఆయిల్ ఇంజన్లు, మోటార్ల ద్వారా వరి, మిరప, పొగాకు తది తర పైర్లకు నీటిని అక్రమంగా పారించుకుం టున్నారు. అంతేగాక అన్నెబోయినపల్లి వద్ద కూడా ప్రస్తుతం వరినాట్లు సాగుచేస్తున్నారు. అలాగే కాలువలోని నీటిని పాఠశాల ఎదు రుగా ఉన్న కుంటలోకి పారించి కుంటను నింపుకోవడం జరిగింది. అదేవిధంగా వెంకంపేట బ్రాంచి కాలువ నీటిని చినపవని చెరువులోకి పారించుకునేందుకు గురువారం కొందరు సత్యనారాయణపురం వద్ద రోడ్డును


రాళ్లపాడు కుడికాలువలో ప్రవహిస్తున్న నీరు

పొక్లెయిన్‌తో తొలగించి పైపులు వేసి నీటిని పారిస్తున్నారు. ఈ విషయం తెలిసిన కొంద రు రైతులు గురువారం మేదర మిట్టపాలెం గ్రామంలో జరిగిన జన్మ భూమి కార్యక్రమంలో మండల ప్రత్యే కాధికారి కెవిఎన్ రమేష్ దృష్టికి తీసు కెళ్లారు. దీంతో ఆయన ప్రాజెక్టు జెఈ రాజేష్ సంఘటనా స్థలం వద్దకు పం పించి విషయాన్ని తెలుసుకొని ప్రాజె క్టు ఈఈ విజయ్‌గోపాల్‌కు చెప్పారు. దీంతో ఈఈ ఆదేశాలతో డీఈ రమేష్, జేఈ రాజేష్ తదితరులు అన్నెబో యినపల్లి వద్ద కుడి కాలువ దగ్గర వెంకంపేట బ్రాంచి కాలువకు నీరు పారించకుండా తూము షట్టరు దిం చివేసినట్లు చెప్పారు. అయితే కుడి, ఎడమకాలువ ఆయకట్టు పరిధిలో అనేక మంది రైతులు జొన్న, నువ్వు పైర్లు సాగుచేసేందుకు పొలాలను తడిపారు. వీరికి నేటి వరకు వ్యవసా యశాఖ ఉన్నతాధికా రులు సబ్సిడీపై జొన్న, నువ్వు విత్తనాలు సరఫరా చేయలేదని రైతులు తెలిపారు. ప్రాజెక్టులో 13 అడుగులు నీరున్న సమ యంలో మెట్ట పంటలకు మాత్రమే నీటిని వినియోగిం చాలని ఆయ కట్టు కమిటీ అధికా రులు తీర్మానించినప్పటికి కాలువలోని నీరు పలు రకాలుగా దుర్విని యోగమవుతుండడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమౌతోంది. గురువా రం సాయంత్రానికి ప్రాజెక్టులోని నీటిమట్టం 7.10 అడుగులు ఉన్నది. అయితే ప్రస్తుతం గుడ్లూరు మంచి నీటి పథకం ఫేస్-1కు మరియు రాళ్లపాడు మంచినీటి పథకానికి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోని నీరు రోజు రోజుకు తగ్గిపోతుండడంతో ఈ వేసవి కాలంలో తాగునీటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారు లు తికమకపడు తున్నారు. సమీప భవిష్య త్‌లో వర్షాలు కురవకపోతే ఈ ఏడాది వేసవి కాలంలో తాగునీటికి మనుషులతో పాటు పశువులు కూడా తీవ్ర ఇక్కట్లు ఎదుర్కోవడం తప్పదని తెలుస్తుంది.

సంక్షిప్తంగా



గర్భిణులకు సీమంతాలు నిర్వహించిన అధికారులు

లింగసముద్రం, జనవరి 6: మండలంలోని మాలకొండరా యునిపాలెం గ్రామంలో శనివారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో గర్భిణులకు ఎంపీడీవో మహాలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పూలు, పండ్లు, రవిక ఇతర వస్తువులు అందించారు. అనంతరం ఎంపిడిఓ మహల క్ష్మి మాట్లాడుతూ గర్భిణులు ఈ సమయంలో పౌష్టికాహారం తీసు కోవాలని ఏవైనా సమస్యలుంటే వెం టనే వైద్యులను సంప్రదించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కూడా గర్భిణుల ఆరోగ్య సమాచారం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఏలూరుపాడు, మోచర్లలో జన్మభూమి సభలు

గుడ్లూరు, జనవరి 6: మండలంలోని ఏలూరుపాడు, మోచర్ల గ్రామాలలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జన్మభూమి- మాఊరు సభలను నిర్వహిస్తామని ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ ఇందిరాదేవి, ఎంపిపి ఇండ్ల శ్రీనివాసులు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదు ర్కొంటున్న వివిధ రకాల సమస్యలను ఈ సభల్లో తెలియపరచుకొని పరిష్క రించుకోవచ్చన్నారు. కావున రెండు గ్రామాల ప్రజలు ఈ సభలను సద్వి నియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

చేవూరు వీఆర్‌ఏ కోటయ్య మృతి

గుడ్లూరు, జనవరి6: మండలంలోని చేవూరు గ్రామసేవకుడు ఎన్ కోటయ్య(65) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది వారి బంధువులను పరామర్శించి కోటయ్య దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రెవిన్యూ సిబ్బంది 12వేల రూపాయలు మృతుని బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది మాట్లాడుతూ చేవూరు గ్రామానికి కోటయ్య చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతికి నివాళులర్పించారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణను తొలగించిన గ్రామస్తులు

- రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

లింగసముద్రం, జనవరి 6: లింగస ముద్రం పంచాయతీలోని వాకమళ్ళవారిపాలెం ఆనకట్ట వద్ద ప్రభుత్వ స్థలాలను ఓ వ్యక్తి ఆక్రమించి కంచె వేయడంతో వాకమళ్ళవారిపాలెం గ్రామస్థులు సిమెంటు స్థంబాలను, కంచెను తొలగించారు. వివరాల్లోకి వెళితే తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి లింగసముద్రం గ్రామ సర్వే నెంబర్ 74/7లో 17 సెంట్ల స్థలాన్ని గతంలో కొనుగోలు చేశాడు. అయితే ఈ సర్వే నెంబర్ పూర్తి విస్తీర్ణం 34 సెంట్లని గ్రామ రెవిన్యూ అధికారి గరీబా చెప్పారు. అయితే స్థలం కొనుగోలు చేసిన తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన నీలం మల్లిఖార్జున తాను కొనుగోలు చేసిన 17 సెంట్ల స్థలంతో పాటు మరి కొంత ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి శనివారం ఉదయం కంచె ఏర్పాటు చేశాడు. అయితే విషయం తెలిసిన వాకమళ్ళవా రిపాలెం గ్రామస్థులు కొందరు ఆ స్థలం వద్దకు వచ్చి ఇది ప్రభుత్వం స్థలం మీకు సంబంధం లేదని చెప్పి ఆక్రమించిన స్థలం వరకు కంచెను తొలగించారు. రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో డిప్యూటీ సర్వేయర్ శ్రీలక్ష్మి వీఆర్వో ఎస్‌కె గరీబా సాయంత్రం ఆ స్థలాన్ని పరిశీలించి రికార్డులు చూసి సదరు స్థలంలోకి ఎవరూ ప్రవేశం చరాదని ఇరువర్గాల వారికి చెప్పారు.

ప్రీ లిటిగేషన్ కేసులతో చిన్న సమస్యలు పరిష్కారం

- కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి మహేంద్ర ఫణికుమార్


మాట్లాడుతున్న జడ్జి ఫణికుమార్

కందుకూరు, జనవరి 6: ప్రజలు చిన్న చిన్న వివాదాలు, సమస్యలకు కోర్టులకు వెళ్ల టం కన్నా ప్రీ లిటిగేషన్ కేసుల ద్వారా సుల భంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ఎస్. మహేంద్ర ఫణికుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టు భవనాల సముదాయంలో ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ హోదాలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి ఫణికుమార్ మాట్లాడుతూ సంఘ జీవనంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలు, వివాదాలకు కేసులు పెట్టుకోవ టం, కోర్టులకు పోయి సమయాన్ని, ధనాన్ని వృథా చేసుకో వటం కన్నా ప్రీ లిటిగేషన్ కేసు ద్వారా కోర్టులో సులువుగా పరిష్కరిం చుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని చెప్పారు. సివిల్ కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించుకుని ప్రశాంత జీవనం గడపా లని సూచించారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.నాగవెంకటలక్ష్మి మాట్లాడుతూ ఏడాదికి లక్ష రూపాయల లోపు ఆదాయం కలిగిన వ్యక్తులు, స్త్రీలు, పిల్లలు, ఎస్సి ఎస్టీ బిసి వర్గాల వారికి ఉచితంగా న్యాయ వాదులను నియమించి వారి తరఫున వాద నలు వినిపించేలా చర్యలు తీసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. న్యాయవాదులు ఎస్‌కె.మస్తాన్‌వలి, బి.వి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె.షంషుద్దీన్, కక్షిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి


పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ పద్మావతి

ఉలవపాడు(కందుకూరు), జనవరి 6 : మండలంలోని వీరేపల్లి, చాగొల్లులో జన్మభూమి- మాఊరు గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలు తెలుసుకొని అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. రేషన్‌కా ర్డులు, పింఛన్‌లు, స్థలాలు ఉండి ఇళ్లు లేని వారు అర్జీల రూపంలో మాకు అందిస్తే వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ సం దర్భంగా తహసీల్దార్ పద్మావతి గర్భిణులకు సీమంతం నిర్వహించారు. రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. చాగొల్లులో జరిగిన కార్యక్రమంలో స్పెషలాఫీసర్ మహ్మదీరఫి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రజలం దరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపిడిఓ ప్రభాకర్‌బాబు, వీరేపల్లి, చాగొల్లు సర్పంచ్‌లు పొట్టేళ్ళ మాధవి, మండాడి అరుణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కందుకూరు, జనవరి6: పట్టణంలోని పలు ప్రాంతాలలో 11కెవి విద్యుత్ వైర్లు మార్పిడి, స్తంభాల మార్పిడి కోసం ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పట్టణ ఏఈ టి. మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కోటకట్ట వీధి, తహసిల్దార్ కార్యాలయం ఏరియా, వెంకట నారాయణ బజారు, పాత బ్యాంకు బజారు, సంతోష్ నగర్, వాణీనగర్, రెవిన్యూ కాలనీ, ప్రకాశం కాలనీ ప్రాంతాలలో ఉదయం 7 నుంచి 3 గంటల వరకు, సింహాద్రినగర్, దగ్గుబాటి నగర్, కేసరిగుంట కాలనీ, మాచవరం రోడ్డు, ప్రశాంతి కాలనీ ప్రాంతాలలో ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామని పేర్కొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలలో అక్రమాలు

- ఒకే మరుగుదొడ్డిని చూపించి భార్యాభర్తలిద్దరి పేర్లు మీద బిల్లులు
- అధికారుల ఉదాసీనత
- ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

వలేటివారిపాలెం, జనవరి 6: ఈ మరుగుదొడ్డి ఫొటో చూశారా ఆ మరుగుదొడ్డి స్వచ్ఛభారత్‌లో గత నెలలో నిర్మించారట అలా అని అధికారులు బిల్లులు కూడా చేసేశారు. సరే బిల్లు చేస్తే చేయని అనుకోవడానికి ఒకరిపేరు మీద బిల్లు చేయలేదు. భార్యాభర్తల్దిరూ పేర్లమీద బిల్లులు చేసేశారు. ఆ మరుగుదొడ్డి ఎవరిదో కాదు మండలంలోని పోలినేనిచెరువు ఉపాధి హామీ క్షేత్రసహాయకురాలు పులిపోటి లక్ష్మీ మాధవిది అదే పాత మరుగుదొడ్డిని చూపించి 2014వ సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ తండ్రి పులిపోటి హాజరత్తయ్య పేరుమీద రూ.10,900లు బిల్లు చేసుకున్నారు. మళ్ళీ అదే పాత మరుగుదొడ్డి చూపించి గత నెలలో స్వచ్ఛభారత్ కింద నిర్మించినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీమాధవి తల్లి పులిపోటీ మస్తానమ్మ పేరుమీద రూ.15వేలు బిల్లు చేసుకొని ప్రభుత్వ ధనం దిగమింగారు. దీనిని బట్టి చూస్తుంటే ఆ పంచాయతీ టెక్నికల్ అసిస్టెంట్, స్పెషలాఫీసర్, పంచాయతీ కార్యదర్శి, పర్యవేక్షకులు కళ్ళుండి కూడా చూడలేని ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని స్పష్టంగా తేటతెల్లమవుతుంది. రేషన్‌కార్డు మీద ఒకసారి మరుగుదొడ్డి మంజూరైతే మళ్ళీ అదే రేషన్‌కార్డు మీద మరుగుదొడ్డి మంజూరు కాదు అని అధికారులు చెబుతున్నారు. భార్యాభర్తలైన హాజరత్తయ్య, మస్తానమ్మలకు ఒకే రేషన్‌కార్డుపై అధికారులు ఎలా మంజూరు చేశారని గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రికవరీ చేయిస్తాం

ఒకే మరుగుదొడ్డికి భార్యాభర్తలిద్దరి పేర్లమీద బిల్లులు డ్రా అయినట్లు నా దృష్టికి కూడా వచ్చింది. నా పర్యవేక్షణలో కూడా వాస్తవమేనని తేలింది. రికవరీకి ఫీల్డ్ అసి స్టెంట్‌ను ఆదేశించాను. రికవరీ చేయిస్తాను. రికవరీ చేయకపోతే చర్యలు చేపడతాను.

● విజయ్‌శేఖర్, ఎంపీడీవో, వలేటివారిపాలెం



దంపతుల పేర్ల మీద బిల్లులు చేసిన ఒకే మరుగుదొడ్డి ఇదే

సంక్షిప్తంగా

పెదపవని ఎస్టీ కాలనీకి తాగునీటిని అందించేందుకు ప్రతిపాదనలు

లింగసముద్రం, జనవరి 6: మండలంలోని పెదపవని ఎస్టీ కాలనీకి త్వరలో మంచినీటి సౌకర్యం కల్పిస్తామని కందుకూరు ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ కె వేణుగోపాల్ శనివారం చెప్పారు. ఎస్టీ కాలనీకి మంచినీటిని అందించేందుకు కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు ఆదేశాల మేరకు మూడు రోజుల క్రితం లక్ష25వేల రూపాయల జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. ఈ నిధులు మంజూరైన వెంటనే ఎస్టీ కాలనీకి, పక్కనే ఉన్న వాగులో బోరు ఏర్పాటు చేసి పాత పైప్‌లైన్‌లకు కనెక్షన్ ఇచ్చి మంచినీటిని అందిస్తామన్నారు. ఈ పాత పైప్‌లైన్‌లకు ఏవైనా మరమ్మత్తులు ఉంటే వాటిని బాగుచేయించడంతో పాటు పబ్లిక్ కుళాయిలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వలేటివారిపాలెం, జనవరి 6: ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి కార్యక్రమం నోడల్ ఆఫీసరు నాగభూషణశర్మ తెలిపారు. మండలంలోని శాఖవరం, కొండసముద్రం గ్రామాలలో శనివారం ఎంపీడీవో విజయ్‌శేఖర్ తహసీల్దార్ సుబ్బారావుల అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది.ఆ కార్యక్రమంలో నోడల్ ఆఫీసరు నాగభూషణశర్మ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్‌లు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసరు నాగమల్లేశ్వరరావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు ఘట్టమనేని సుబ్బారావు, బండారు సోమరాజు, సర్పంచ్ పరుచూరి మాల కొండయ్య, ఘట్టమనేని సుబ్బారావు,వైస్ ఎంపీపీ వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

కందుకూరు

రాజ్	- ఒక్కక్షణం
యువరాజ్	- హేయ్ పిల్లగాడా
ప్రశాంతి	- 2కంట్రీస్
కోటేశ్వర	- ఖాకి
రాఘవ స్క్రీన్-1	- హలో
రాఘవ స్క్రీన్-2	- ఎంసీఏ

ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ రుణాల లబ్ధిదారులందరికీ 11న గ్రౌండింగ్ చేయాలి

- ఆర్డీఓ మల్లిఖార్జునరావు ఆదేశం

కందుకూరు, జనవరి 6 : కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో ఇంటిగ్రేటెడ్ యాక్షన్‌ప్లాన్ కింద 2016-17, 2017-18 సంవత్సరాలలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, కాపు, మైనారిటీ కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరై గ్రౌండింగ్ జరగని లబ్దిదారులందరికీ ఈనెల 11న చెక్కులు అందజేయటం జరుగుతుందని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఆర్డీఓ జి. మల్లిఖార్జునరావు తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బ్యాంకుల అధికారులు, ఆయా మండలాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ 11న అన్ని మండల కేంద్రాలలో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందుతున్న వారందరికీ సంబంధిత పత్రాలు, చెక్కులు అందజేయనున్నట్లు తెలిపారు. వివిధ కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరైన లబ్దిదారులందరికీ ఈనెల 11 లోగా గ్రౌండింగ్ పూర్తి చేయాల్సిందేనని, అన్ని బ్యాంకుల అధికారులు తమ బ్యాంకు పరిధిలో మంజూరైన రుణాలకు ఆన్‌లైన్‌లో యుసిలను అప్‌లోడ్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్.శ్రీనివాసన్, జన్మభూమి ప్రత్యేకాధికారులు కె.బ్రహ్మయ్య, బి.రామచంద్రరావు, నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో జి.హనుమంతరావు, జడ్పీటీసీ సభ్యుడు కంచర్ల శ్రీకాంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీఓ మల్లిఖార్జునరావు

ఎస్ఐ కొట్టాడంటూ పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం

- అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించిన బంధువులు

ఉలవపాడు (కందుకూరు), జనవరి 6: అకారణంగా ఉలవపాడు ఎస్ఐ రమణయ్య దండించారని మనస్తాపం చెంది పురుగుల మందు తాగిన వ్యక్తి బంధువులు శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు పోలీసులకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. మన్నేటికోటకు చెందిన ఆటోఫైనాన్సియర్ బుర్రా ప్రభాకర్‌ను శుక్రవారం నాడు ఆటోఫైనాన్స్‌కు సంబంధించి ప్రభాకర్‌పై నిరంజన్ అనే వ్యకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ రమ ణయ్య ప్రభాకర్‌ను స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ చేయి చేసుకోవడం జరిగింది. అనంతరం స్టేషన్ నుండి బయటకు వచ్చిన ప్రభాకర్ అకారణంగా ఎస్ఐ కొట్టాడని మన స్థాపం చెంది శుక్రవారం రాత్రి 10 గంటలకు పురుగుల మందు తాగడంతో గమనించిన బంధువులు ఒంగోలులోని రిమ్స్ హస్పటల్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ప్రభాకర్ బంధువులు, గ్రామస్థులు ఎస్ఐ తీరును నిరసిస్తూ ధర్నా చేపట్టారు. కందుకూరు సీఐ నరసింగరావు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పి న్యాయం చేస్తామని ధర్నా విరమింపజేశారు.



ధర్నా చేస్తున్న ప్రభాకర్ బంధువులు, గ్రామస్థులు



ఆందోళనకారులతో మాట్లాడుతున్న సీఐ నరసింగరావు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం

లింగసముద్రం, జనవరి 6:గ్రామాలలో సమస్యల పరిష్కారానికే జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ప్రవేశపెట్టారని మండల ప్రత్యేకాధికారి కెఎన్ రమేష్ చెప్పారు. మండలంలోని గంగపాలెం, మాలకొండరా యునిపాలెం గ్రామం లో శనివారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సభలలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం వేదికౌతుందన్నారు. గంగపాలెం గ్రామంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపిటీసి సభ్యులు అత్తంటి రంగయ్యను కోరారు. అలాగే గంగపాలెం ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీగోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు ఇచ్చిన వినతి పత్రంపై స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ టి వెంకటేశ్వరరావు, ఎంపిటీసి సభ్యులు అత్తంటి రంగయ్య, గ్రామ సర్పంచ్ దేపూరి వెంకటరమణమ్మలు తలా 5వేల రూపాయల చెక్కులను ప్రహరీగోడ నిర్మాణానికి విరాళాలు ప్రకటించారు. అలాగే మాలకొండరాయునిపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణకు మూసివేసిన పాఠశాల గదులు ఇవ్వాలని గ్రామస్థులు కోరగా తాను తగిన చర్యలు తీసుకుంటానని ఎంపిడిఓ మహలక్ష్మి చెప్పారు. గంగపాలెం పాఠశాల వద్ద చిన్నారులు నిర్వహించిన నృత్యాలు అందరిని అలరించాయి. ప్రత్యేకాధికారి రమేష్, డిప్యూటీ తహసీల్దార్ టి.వెంకటేశ్వరరావు, ఎంపిటీసి సభ్యులు రంగయ్య, ఎంపిడిఓ వై.మహలక్ష్మి, ఎంఈఓ టిఎల్ కాంతారావు తదితరులు జాబ్‌కార్డులు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, రుణమాఫీ పత్రాలను అందజేశారు.

గుడ్లూరు, జనవరి 6: ఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ ఇందిరాదేవి, స్పెషలాఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని చినలాటరపి, నాయుడుపాలెం గ్రామాలలో జన్మభూమి- మా ఊరు సభలను నిర్వ హించారు. నోడల్ అధికారి నాగభూషణశర్మ పాల్గొన్నారు. చినలాటరపిలో ఏర్పాటు చేసిన గ్రామసభకు కొత్త రేషన్‌కార్డులు, పింఛన్‌లు, పక్కా గృహాల నిర్మాణాలతో పాటుగా గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ భూసమస్యలపై మొత్తం 33 అర్జీలు రాగా నాయుడుపాలెంలో జరిగిన గ్రామసభకు రేషన్‌కార్డులు, పింఛన్‌లు తదితర గ్రామసమస్యలపై 21 అర్జీలు వచ్చినట్లు వివిధ శాఖల అధికారులు శనివారం తెలియజేశారు. చినలాటరపిలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



అర్జీలు స్వీకరిస్తున్న స్పెషలాఫీసర్ నాగరాజు

సీమంతాలు



జయవరం (టంగుటూరు), జనవరి 2 : జన్మభూమి - మాఊరు గ్రామ సభల సందర్భంగా శనివారం మండలంలోని జయవరంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే శ్రీ బాలవీరాంజనేయస్వామి పాల్గొని, గర్భిణులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

‘జన్మభూమి’ని సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర పరిశీలకుడు అనిల్ కుమార్ మౌర్య

మద్దిపాడు, జనవరి 6 : ప్రతి ఒక్కరూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, సమస్యలను పరిష్కరించుకోవాలని సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి, జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు అనిల్ కుమార్‌మౌర్య సూచించారు. శనివారం జువ్విగుంటలో జరిగిన జ న్మభూమి గ్రామ సభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. గ్రామాల అ భివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమన్నారు. వ్యవసాయం లాభసాటిగా మా రినపుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలను ఏవో మధుబాబును అడిగి తెలుసుకున్నా రు. అనంతరం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిమటలో జరిగిన గ్రామ సభకు హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, జడ్పీటీ సభ్యుడు తుళ్ళూరి నరసింహారావు, మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరావు తాహసీల్దార్ ఎం.సుబ్బారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శైలజ, ఈవోఆర్‌డీ కె.రాజశేఖర్, ఏఈలు విశ్వనాథ్, దాసు, సర్పంచ్‌లు బి.లక్ష్మి, రామిరెడ్డి, వీరనారాయన, శ్రీనివాసరావు, ప్రభాకర్, దిబ్బారెడ్డి పాల్గొన్నారు.

పొన్నలూరు : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభు త్వం జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తుందని ఎంపీడీవో పద్మజ అన్నారు. మండలంలో రావులకొల్లు, ఉప్పలదిన్నె, వేంపాడు పంచాయతీ ల్లో శనివారం గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి కి ఉపకారవేతనాలు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో తహ సీల్దార్ మహ్మద్ హుస్సేన్, ఉప్పలదిన్నె మాజీ సర్పంచ్ కొండ్రగుంట నరసయ్య, ఎంఈవో బి.రవిచంద్రబాబు పాల్గొన్నారు.



విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న అనిల్ కుమార్‌మౌర్య

ముగ్గుల పోటీలు

కనిగిరి, జనవరి 6 : సంక్రాంతి సందర్భంగా స్థానిక కస్తూర్బా విద్యాలయంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జనసేన కన్వీనర్ కదిరి భవాని పోటీలను ప్రారంభించారు. సంక్రాంతి సంబరాలు, సంప్రదాయాలకు ముగ్గులు తీపి గుర్తులన్నారు.మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలన్నారు. ప్రత్యేకాధికారి టీవీ సుజాత, కె. పద్మావతికి బహుమతులు అందజేశారు. నియోజకవర్గంలోని అన్ని కస్తూర్బా పాఠశాలలోనూ ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు భవాని తెలిపారు.

బ్యాటరీ అందజేత

కనిగిరి, జనవరి 6 : అజీస్‌పురం గ్రామానికి చెందిన శింగయ్య అనే యువకుడికి మైక్‌సెట్ నిర్వహణకు గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ చేతులు మీదుగా శనివారం బ్యాటరీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక సేవకు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుపాసులను కూడా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గుడ్‌హెల్ప్‌సంస్థ కార్యదర్శి ఎం.రమేష్‌బాబు, న్యాయవాధి షేక్ అబ్దుల్ గఫార్, సంస్థ ప్రతినిధులు సుధీర్‌బాబు, ఖాజారహంతుల్లా, కదిరి భవానీ, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డి.మల్లికార్జున పాల్గొన్నారు.

నేడు వాసవీ క్లబ్ వసంతోత్సవం

కనిగిరి, జనవరి 6 : వాసవీ సోషల్ సర్వీస్సు క్లబ్ 35వ వసంతోత్సవం స్థానిక వాసవీ కల్యాణ సదన్‌లో నిర్వహించ నున్నట్టు నిర్వాహకులు కొలిపర్తి మారుతి కుమార్, వోలేటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కదిరి బాబూరావు, మాజీ ఎమ్మెల్యేలు ముక్కు కాశిరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరవుతరన్నారు. క్లబ్ వసంతోత్సవాన్ని అందరూ విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

దళితుల భూముల ఆక్రమణ అన్యాయం

దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నాగేంద్రం



తహసీల్దార్ రాజ్యలక్ష్మితో చర్చిస్తున్న నాగేంద్రం, బాధితులు

టంగుటూరు, జనవరి 6 : మండలంలోని కొణిజేడులో దళితులకు శ్మశానం కోసమంటూ వారి భూములను ఆక్రమించి, రాత్రికి రాత్రే హద్దు రాళ్లు వేశారని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రం తహసీల్దార్ ఎం.రాజ్యలక్ష్మి ఫిర్యాదుచేశారు. శనివారం ఆమెను స్థానిక తహసీల్దారు కార్యాలయంలో కలిసి, సమస్యను వివరించారు. కొణిజేడులో సర్వే నెంబరులో 142లోని 95 సెంట్లు, సర్వే నెంబరు 143లో 2 ఎకరాల దళితుల వ్యవసాయ భూముల్లో తెల్లవారే సరికి హద్దు రాళ్లు వేసి శ్మశాన స్థలం అని నిర్ణయించారని, ఇది తీవ్రమైన అన్యాయమని, చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఈ విషయమై శనివారం ఉదయమే జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇవే సర్వే నెంబర్లలో 50 ఎకరాలు పైగా భూములు ఇతర కులాల స్వాధీనంలో ఉన్నా అవి పట్టించుకోకుండా కేవలం దళితుల భూములనే శ్మశాన స్థలంగా ఎందుకు కేటాయించారని వారు అడిగారు. కేవలం నామమాత్రంగా భూములు కలిగిన దళితులకు వాటిని కూడా లేకుండా చేసేందుకు కుట్ర పన్నారన్నారు. ఎన్నికల సమయంలో దళితులకు శ్మశాన స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని, దాన్ని నిలబెట్టుకునేందుకు తీరా మా భూములకే ఎసరు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే హద్దు రాళ్లు తొలగించి, భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. విచారించి న్యాయం చేస్తానని, తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఆమెను కలిసిన వారిలో దళిత నాయకులు కొండమూరి ప్రకాష్, దారా అంజయ్య ఉన్నారు.

కాలువ పనుల పరిశీలన

కొండపి, జనవరి 6 : ముసికి సాగరు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం తాళ్లూరు మండలం వెలుగువారిపాలెం వద్ద సాగర్ కాల్వకు ఉన్న ఎస్కేప్ చానల్‌ను ఎక్స్‌కవేటర్‌తో తొలగింపు చేపట్టారు. శనివారం ఎమ్మెల్యే శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఇరిగేషన్ అధికారులు, రైతులు సాగర్ నీటిని పరిశీలించి, ఎస్కేప్ వద్ద ఛానల్‌లో పూడిక తీయించారు. ఎస్కేప్ చానల్ వద్ద ఏర్పాటు చేసిన ఇనుప దిమ్మెలను ఆదివారం కటింగ్ మెషిన్ సాయంతో కట్ చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, జన్మభూమి కమిటీ సభ్యుడు బొడ్డపాటి యల్లమంద నాయుడు, కొండపి, మద్దిపూడి, టంగుటూరు, సంతనూతలపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే స్వామి, రైతులు

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

పొన్నలూరు, జనవరి 6 : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రావినూతల చంద్రమాదిగ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పిన విధంగా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు కొండపి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీలోని 59 ఉపకులాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే వారివారి దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. కాపు జేఏసీ మండల అధ్యక్షుడు తాటి యలమంద మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తేనే ఎస్సీల్లో సామాజిక న్యాయం ఏర్పడుతుందన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి శేషారెడ్డి, జిల్లా రైతు కూలీ సంఘ నాయకులు ఆర్.మోహన్‌రావు, కొండపి నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కేజీ మస్తాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవిందయ్య పాల్గొన్నారు.

నారాయణ స్వామి ఆలయంలో పూజలు

పామూరు , జనవరి 6 : మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయాన్ని ప్రాంతీయ వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు డాక్టర్ డీ. శాలినీదేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎస్.రాజ్యలక్ష్మి శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎం. సత్యనారాయణ, వేదపండితులు సీతారామాంజనేయ అవధానిలు ప్రత్యేక పూజలు జరిపించారు.



పూజలు చేస్తున్న భక్తులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పామూరు, జనవరి 6 : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎస్ఐ ఉసా సాంబశివయ్య అన్నారు. నుచ్చుపొద ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు టీవీ కృష్ణారావు సమకూ ర్చిన మొక్కలను ఎస్ఐ శనివారం నాటారు. అనం తరం పాఠశాల అవరణలో మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేర పరిశోధనలో ప్రతిభ కనపరిచిన సాంబశివయ్యను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం, ఉపసర్పంచ్ కె. హజరత్తయ్య, దినుచ్చుపొద ఫిషర్‌మెన్ సోసైటి అధ్యక్షుడు కౌలూరి ఖాజారహంతుల్లా, ఎస్ఎంసీ ఛైర్మన్ కౌలూరి హనీఫ్, హెచ్ఎం కల్లూరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



గోపిప్రియ ప్రతిభ

జరుగుమల్లి, జనవరి, 6 : మండలంలోని కామేపల్లి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలకు చెందిన నాగినేని గోపిప్రియ రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ ఆల్కాహాల్ డిటెక్టర్ దక్షణ భారత స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైంది. ఈ నెల 8న సికింద్రాబాద్‌లో జరగనున్న ఎగిబిషన్‌లో ప్రాజెక్ట్‌ను ప్రదర్శించనుంది. ఈ సందర్భంగా శనివారం విద్యార్థిని హెచ్ఎం కోటపాటి నారాయణ, ఉపాధ్యాయులు ఎన్.కోటేశ్వరావు, కె.ఆదాం, సర్పంచ్ ఏ లూరి రాంబాబు, ఎస్ఎంసీ ఛైర్మన్ డి.శ్రీనివాసరావు అభినందించారు.



దళితులపై దాడికి నిరసన

కొండపి, జనవరి 6 : మహారాష్ట్రలో, తెలంగాణ, ఆంధ్రలో దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా శనివారం కొండపిలో అంబేద్కర్ యువజన సంఘం యువకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్టీసీ బస్‌స్టేషన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో దళిత సంఘం నాయకుడు బి.నాగభూషణం, సీపీఎం నాయకుడు కేజీ మస్తాన్ తదితరులు దళితులపై జరుగుతున్న దాడులను ఖండించారు.

వీఆర్ఏ మృతి

మద్దిపూడి, జనవరి, 6 : మద్దిపూడి రెవెన్యూ గ్రామ సహాయకురాలు గురిజాల మార్తమ్మ శనివారం ఆనారోగ్యంతో మృతి చెందారు. ఈమె మృతి పట్ల తహసీల్దార్ ఎం.సుబ్బారావు, ఆర్ఐ కె.డేవిడ్‌రాజు, వీఆర్‌వో రమణయ్య, ప్రసాద్, సీఐటీయూ నాయకుడు ఎం.రమేష్, వీఆర్‌ఏల సంఘం నాయకులు లక్ష్మయ్య, బక్కయ్య, నాగయ్య, చెన్నయ్య, ఆదిలక్ష్మమ్మ, ఫాతిమాలు సంతాపం వ్యక్తం చేసి, నివాళులు అర్పించారు.

ఆరాధనోత్సవం

పామూరు, జనవరి 6 : ప్రముఖ వాగ్గేయకారుడు త్యాగరాజు స్వామి 171వ అరాధనోత్సవం మండల నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. స్థానిక సత్యదేవుని దేవస్థానం నుంచి మదన వేణుగోపాలస్వామి దేవస్థానం వరకు త్యాగరాజు స్వామి చిత్రపటానికి ఊరేగించారు. నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి రఘురామ్ పాల్గొన్నారు.

కొండపి

సీమంతాలు

జయవరం (టంగుటూరు), జనవరి 2 : జన్మభూమి - మాఊరు గ్రామ సభల సందర్భంగా శనివారం మండలంలోని జయవరంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే శ్రీ బాలవీరాంజనేయస్వామి పాల్గొని, గర్భిణులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



'జన్మభూమి'ని సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర పరిశీలకుడు అనిల్ కుమార్ మౌర్య

మర్రిపూడి, జనవరి 6 : ప్రతి ఒక్కరూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, సమస్యలను పరిష్కరించుకోవాలని సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి, జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు అనిల్ కుమార్‌మౌర్య సూచించారు. శనివారం జువ్విగుంటలో జరిగిన జ న్మభూమి గ్రామ సభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. గ్రామాల అ భివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమన్నారు. వ్యవసాయం లాభసాటిగా మా రినపుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలను ఏవో మధుబాబును అడిగి తెలుసుకున్నా రు. అనంతరం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిమటలో జరిగిన గ్రామ సభకు హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర తెలుగు రైతు కార్యద ర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, జడ్పీటీ సభ్యుడు తుళ్ళూరి నరసింహారావు, మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరావు తాహసీల్దార్ ఎం.సుబ్బారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శైలజ, ఈవోఆర్‌డీ కె.రాజశేఖర్, ఏఈలు విశ్వనాథ్, దాసు, సర్పంచ్‌లు బి.లక్ష్మి, రామిరెడ్డి, వీరనారాయన, శ్రీనివాసరావు, ప్రభాకర్, దిబ్బారెడ్డి పాల్గొన్నారు.

పొన్నలూరు : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభు త్వం జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తుందని ఎంపీడీవో పద్మజ అన్నారు. మండలంలో రావులకొల్లు, ఉప్పలదిన్నె, వేంపాడు పంచాయతీ ల్లో శనివారం గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి కి ఉపకారవేతనాలు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో తహ సీల్దార్ మహ్మద్ హుస్సేన్, ఉప్పలదిన్నె మాజీ సర్పంచ్ కొండ్రగుంట నరసయ్య, ఎంఈవో బి.రవిచంద్రబాబు పాల్గొన్నారు.


విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న అనిల్ కుమార్‌మౌర్య

ముగ్గుల పోటీలు

కనిగిరి, జనవరి 6 : సంక్రాంతి సందర్భంగా స్థానిక కస్తూర్బా విద్యాలయంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జనసేన కన్వీనర్ కదిరి భవాని పోటీలను ప్రారంభించారు. సంక్రాంతి సంబరాలు, సంప్రదాయాలకు ముగ్గులు తీపి గుర్తులన్నారు.మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలన్నారు. ప్రత్యేకాధికారి టీవీ సుజాత, కె. పద్మావతికి బహుమతులు అందజేశారు. నియోజకవర్గంలోని అన్ని కస్తూర్బా పాఠశాలలోనూ ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు భవాని తెలిపారు.

బ్యాటరీ అందజేత

కనిగిరి, జనవరి 6 : అజీస్‌పురం గ్రామానికి చెందిన శింగయ్య అనే యువకుడికి మైక్‌సెట్ నిర్వహణకు గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ చేతులు మీదుగా శనివారం బ్యాటరీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక సేవకు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుపాసులను కూడా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గుడ్‌హెల్ప్‌సంస్థ కార్యదర్శి ఎం.రమేష్‌బాబు, న్యాయవాధి షేక్ అబ్ధుల్ గఫార్, సంస్థ ప్రతినిధులు సుధీర్‌బాబు, ఖాజారహంతుల్లా, కదిరి భవానీ, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డి.మల్లికార్జున పాల్గొన్నారు.

నేడు వాసవీ క్లబ్ వసంతోత్సవం

కనిగిరి, జనవరి 6 : వాసవీ సోషల్ సర్వీస్సు క్లబ్ 35వ వసంతోత్సవం స్థానిక వాసవీ కల్యాణ సదన్‌లో నిర్వహించ నున్నట్టు నిర్వాహకులు కొలిపర్తి మారుతి కుమార్, వోలేటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కదిరి బాబూరావు, మాజీ ఎమ్మెల్యేలు ముక్కు కాశిరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరవుతరన్నారు. క్లబ్ వసంతోత్సవాన్ని అందరూ విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.


తహసీల్దార్ రాజ్యలక్ష్మితో చర్చిస్తున్న నాగేంద్రం, బాధితులు

దళితుల భూముల ఆక్రమణ అన్యాయం

దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నాగేంద్రం

టంగుటూరు, జనవరి 6 : మండలంలోని కొణిజేడులో దళితులకు శ్మశానం కోసమంటూ వారి భూములను ఆక్రమించి, రాత్రికి రాత్రే హద్దు రాళ్లు వేశారని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రం తహసీల్దార్ ఎం.రాజ్యలక్ష్మి ఫిర్యాదుచేశారు. శనివారం ఆమెను స్థానిక తహసీల్దారు కార్యాలయంలో కలిసి, సమస్యను వివరించారు. కొణిజేడులో సర్వే నెంబరులో 142లోని 95 సెంట్లు, సర్వే నెంబరు 143లో 2 ఎకరాల దళితుల వ్యవసాయ భూముల్లో తెల్లవారే సరికి హద్దు రాళ్లు వేసి శ్మశాన స్థలం అని నిర్ణయించారని, ఇది తీవ్రమైన అన్యాయమని, చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఈ విషయమై శనివారం ఉదయమే జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇవే సర్వే నెంబర్లలో 50 ఎకరాలు పైగా భూములు ఇతర కులాల స్వాధీనంలో ఉన్నా అవి పట్టించుకోకుండా కేవలం దళితుల భూములనే శ్మశాన స్థలంగా ఎందుకు కేటాయించారని వారు అడిగారు. కేవలం నామమాత్రంగా భూములు కలిగిన దళితులకు వాటిని కూడా లేకుండా చేసేందుకు కుట్ర పన్నారన్నారు. ఎన్నికల సమయంలో దళితులకు శ్మశాన స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని, దాన్ని నిలబెట్టుకునేందుకు తీరా మా భూములకే ఎసరు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే హద్దు రాళ్లు తొలగించి, భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. విచారించి న్యాయం చేస్తానని, తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఆమెను కలిసిన వారిలో దళిత నాయకులు కొండమూరి ప్రకాష్, దారా అంజయ్య ఉన్నారు.

కాలువ పనుల పరిశీలన

కొండపి, జనవరి 6 : ముసికి సాగరు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం తాళ్లూరు మండలం వెలుగువారిపాలెం వద్ద సాగర్ కాల్వకు ఉన్న ఎస్కేప్ చానల్‌ను ఎక్స్‌కవేటర్‌తో తొలగింపు చేపట్టారు. శనివారం ఎమ్మెల్యే శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఇరిగేషన్ అధికారులు, రైతులు సాగర్ నీటిని పరిశీలించి, ఎస్కేప్ వద్ద ఛానల్‌లో పూడిక తీయించారు. ఎస్కేప్ చానల్ వద్ద ఏర్పాటు చేసిన ఇనుప దిమ్మెలను ఆదివారం కటింగ్ మెషిన్ సాయంతో కట్ చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, జన్మభూమి కమిటీ సభ్యుడు బొడ్డపాటి యల్లమంద నాయుడు, కొండపి, మర్రిపూడి, టంగుటూరు, సంతనూతలపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే స్వామి, రైతులు

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

పొన్నలూరు, జనవరి 6 : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రావినూతల చంద్రమాదిగ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పిన విధంగా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు కొండపి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీలోని 59 ఉపకులాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే వారివారి దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. కాపు జేఏసీ మండల అధ్యక్షుడు తాటి యలమంద మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తేనే ఎస్సీల్లో సామాజిక న్యాయం ఏర్పడుతుందన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి శేషారెడ్డి, జిల్లా రైతు కూలీ సంఘ నాయకులు ఆర్.మోహన్‌రావు, కొండపి నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కేజీ మస్తాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవిందయ్య పాల్గొన్నారు.

నారాయణ స్వామి ఆలయంలో పూజలు

పామూరు , జనవరి 6 : మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయాన్ని ప్రాంతీయ వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు డాక్టర్ డీ. శాలినీదేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎస్.రాజ్యలక్ష్మి శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎం. సత్యనారాయణ, వేదపండితులు సీతారామాంజనేయ అవధానిలు ప్రత్యేక పూజలు జరిపించారు.


పూజలు చేస్తున్న భక్తులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పామూరు, జనవరి 6 : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎస్ఐ ఉసా సాంబశివయ్య అన్నారు. నుచ్చుపొద ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు టీవీ కృష్ణారావు సమకూ ర్చిన మొక్కలను ఎస్ఐ శనివారం నాటారు. అనం తరం పాఠశాల అవరణలో మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేర పరిశోధనలో ప్రతిభ కనపరిచిన సాంబశివయ్యను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం, ఉపసర్పంచ్ కె. హజరత్తయ్య, దినుచ్చుపొద ఫిషర్‌మెన్ సోసైటి అధ్యక్షుడు కౌలూరి ఖాజారహంతుల్లా, ఎస్ఎంసీ చైర్మన్ కౌలూరి హనీఫ్, హెచ్‌ఎం కల్లూరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



గోపిప్రియ ప్రతిభ

జరుగుమల్లి, జనవరి, 6 : మండలంలోని కామేపల్లి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలకు చెందిన నాగినేని గోపిప్రియ రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ ఆల్కాహాల్ డిటెక్టర్ దక్షణ భారత స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైంది. ఈ నెల 8న సికింద్రాద్‌లో జరగనున్న ఎగ్జిబిషన్‌లో ప్రాజెక్ట్‌ను ప్రదర్శించనుంది. ఈ సందర్భంగా శనివారం విద్యార్థిని హెచ్‌ఎం కోటపాటి నారాయణ, ఉపాధ్యాయులు ఎన్.కోటేశ్వరావు, కె.ఆదాం, సర్పంచ్ ఏ లూరి రాంబాబు, ఎస్ఎంసీ చైర్మన్ డి.శ్రీనివాసరావు అభినందించారు.



దళితులపై దాడికి నిరసన

కొండపి, జనవరి 6 : మహారాష్ట్రలో, తెలంగాణ, ఆంధ్రలో దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా శనివారం కొండపిలో అంబేద్కర్ యువజన సంఘం యువకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్టీసీ బస్ స్టేషన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో దళిత సంఘం నాయకుడు బి.నాగభూషణం, సీపీఎం నాయకుడు కేజీ మస్తాన్ తదితరులు దళితులపై జరుగుతున్న దాడులను ఖండించారు.

వీఆర్ఏ మృతి

మర్రిపూడి, జనవరి, 6 : మర్రిపూడి రెవెన్యూ గ్రామ సహాయకురాలు గురిజాల మార్తమ్మ శనివారం ఆనారోగ్యంతో మృతి చెందారు. ఈమె మృతి పట్ల తహసీల్దార్ ఎం.సుబ్బారావు, ఆర్ఐ కె.డేవిడ్‌రాజు, వీఆర్వో రమణయ్య, ప్రసాద్, సీఐటీయూ నాయకుడు ఎం.రమేష్, వీఆర్ఏల సంఘం నాయకులు లక్ష్మయ్య, బక్కయ్య, నాగయ్య, చెన్నయ్య, ఆదిలక్ష్మమ్మ, ఫాతిమాలు సంతాపం వ్యక్తం చేసి, నివాళులు అర్పించారు.

ఆరాధనోత్సవం

పామూరు, జనవరి 6 : ప్రముఖ వాగ్గేయకారుడు త్యాగరాజు స్వామి 171వ అరాధనోత్సవం మండల నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. స్థానిక సత్యదేవుని దేవస్థానం నుంచి మదన వేణుగోపాలస్వామి దేవస్థానం వరకు త్యాగరాజు స్వామి చిత్రపటానికి ఊరేగించారు. నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి రఘురామ్ పాల్గొన్నారు.



త్యాగరాజు స్వామి ఆరాధనోత్సవం

పామూరు, జనవరి 6 : ప్రముఖ వాగ్గేయకారుడు త్యాగరాజు స్వామి 171వ అరాధనోత్సవం మండల నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. స్థానిక సత్యదేవుని దేవస్థానం నుంచి మదన వేణుగోపాలస్వామి దేవస్థానం వరకు త్యాగరాజు స్వామి చిత్రపటానికి ఊరేగించారు. నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి రఘురామ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం



ముగ్గులను తిలకిస్తున్న విద్యార్థులు,

ముగ్గుల పోటీలు

కనిగిరి, జనవరి 6 : సంక్రాంతి సందర్భంగా స్థానిక కస్తూర్బా విద్యాలయంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జనసేన కన్వీనర్ కదిరి భవాని పోటీలను ప్రారంభించారు. సంక్రాంతి సంబరాలు, సంప్రదాయాలకు ముగ్గులు తీపి గుర్తులన్నారు.మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలన్నారు. ప్రత్యేకాధికారి టీవీ సుజాత, కె. పద్మావతికి బహుమతులు అందజేశారు. నియోజకవర్గంలోని అన్ని కస్తూర్బా పాఠశాలలోనూ ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు భవాని తెలిపారు.

బ్యాటరీ అందజేత

కనిగిరి, జనవరి 6 : అజీస్‌పురం గ్రామానికి చెందిన శింగయ్య అనే యువకుడికి మైక్‌సెట్ నిర్వహణకు గుడ్‌హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ చేతులు మీదుగా శనివారం బ్యాటరీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక సేవకు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుపాసులను కూడా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గుడ్‌హెల్ప్ సంస్థ కార్యదర్శి ఎం. రమేష్‌బాబు, న్యాయవాధి షేక్ అబ్దుల్ గఫార్, సంస్థ ప్రతినిధులు సుధీర్‌బాబు, ఖాజారహంతుల్లా, కదిరి భవానీ, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డి. మల్లికార్జున పాల్గొన్నారు.

నేడు వాసవీ క్లబ్ వసంతోత్సవం

కనిగిరి, జనవరి 6 : వాసవీ సోషల్ సర్వీస్సు క్లబ్ 35వ వసంతోత్సవం స్థానిక వాసవీ కల్యాణ సదన్‌లో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు కొలిపర్తి మారుతి కుమార్, వోలేటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కదిరి బాబూరావు, మాజీ ఎమ్మెల్యేలు ముక్కు కాశిరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరవుతరన్నారు. క్లబ్ వసంతోత్సవాన్ని అందరూ విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

సినిమాలు

కనిగిరి

ప్రీనివాస - మిడిల్ క్లాస్ అబ్బాయి
సుదర్శన్ - 2 కంట్రీస్

'పశ్చిమ'లో కమ్మేసిన కరువు

కనిగిరి, జనవరి 6 : పశ్చిమ ప్రకాశం జిల్లా కరవు కోరల్లో చిక్కుకుంది. పంటలు ఎండిపోవడంతో పశువులకు మేత కరువైంది.కనీసం తాగునీరు దొరకని పరిస్థితి నెలకొంది. వేరే ధరలేక పశువులకు వచ్చిన ధరలకు పశు పోషకులు వాటిని తెగనమ్ముకుంటున్నారు. ఈ క్రమంలో పశ్చిమంలో పశుసంపద సగానికి తగ్గిపోయిందని అంచనా.. అమ్మకానికి ఇష్టం లేని రైతులు తమ పశువులను నీటివసతి ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నారు. కనిగిరి ప్రాంతంలో ఈ సమస్య తీవ్రంగా నెలకొంది. జిల్లాలో 14.70 లక్షలు గేదెలు, దున్నలు ఉండగా , మరో 16 లక్షలు గొర్రెలు, మేకలు ఉన్నాయి. కనిగిరి ప్రాంతంలో రమారమి 2 లక్షలు దాకా పశువులు. 4 లక్షలు గొర్రెలు, మేకలు ఉన్నాయి. కనిగిరి ప్రాంతంలో 100 చెరువులు ఉండగా నేడు ఏ ఒక్క చెరువు కింద సెంటు భూమి సాగుకు నోచుకోలేదు.

చుక్కలనంటిన పశుగ్రాసం ధరలు

గత రెండేళ్ల నుంచి కరవు పరిస్థితి నెలకొనడంతో రైతులకు పాలు పోవడం లేదు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి ఎదురవ్వడంతో పశువలను పెంచేదెలా అని వారు మధనపడుతున్నారు. వ్యవసాయసబ్ డివిజన్ పరిధిలో సాగు విస్తీర్ణం 40 శాతం కూడా లేకుండా పోయింది. గత మూడు నెలలు కాలంలో వర్షం లేకుండా పోయింది. నవంబరు, డిసెంబరు పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వరి పంట ఎండిపోవడంతో గడ్డి వాముకు చుక్కెదురైంది. గతంలో ఎకరా వరి గడ్డి ట్రక్కు రూ. 20 వేలు, లారీ అయితే రూ30 వేలు నుండి రూ35 వేలు ధర పలుకుతోంది. వరి గడ్డి ఉత్పత్తి గణనీయంగా తగ్గడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో సాగరు ఆయకట్టు మినహా చెరువులు, బోర్లు కింద వరి పంట



ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు చేసిన గడ్డివాము



పశుగ్రాసం లేక బక్కచిక్కిన పశువులు

సాగు లేక పోవడంతో వరి గడ్డికి తీవ్రంగా కొరత ఏర్పడింది. అయితే బోర్ల క్రింద పశుగ్రాసం పెంపకం అరకొర అవసరాలు తీరుతాయని పశుపోషకులు పేర్కొంటున్నారు. హనుమంతునిపాడు మండలం రామాయిపల్లికి చెందిన వెంకా లక్ష్మయ్యకు మూడు గేదెలు ఉండగా రెండేళ్ళుగా వరి సాగుకు నోచుకోక ట్రక్కు వరి గడ్డి రూ.20 వేలకు కొనుగోలు చేసి తెచ్చుకున్నాడు. సుబ్బయ్యపల్లి రైతుగ్రాసం లేక తనకున్న 100 గొర్రెల్లో 50 గొర్రెలను అమ్ముకున్నాడు. ఇదే పరిస్థితి కనిగిరి ప్రాంతంలో అనేక గ్రామాల్లో నెలకొంది.



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న చైర్మన్ చినమస్తాన్



గ్రామసభలో పాల్గొన్న డాక్టర్ గద్దే ఏడుకొండలు

కమిషనర్ దృష్టికి నీటి సమస్య

కనిగిరి టౌన్, జనవరి 6 : నీటి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్‌ను కనిగిరి వాసులు కోరారు. 8, 9, 10 వార్డుల్లో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ప్రజలునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున చర్యలు తీసుకోవాలని ఆయా వార్డు ప్రజలు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లుచింతం శ్రీనివాసులు,షేక్ జిలాని, షేక్ ఫయాజ్, బుజ్జా, కమిషనర్ కేవీ పద్మావతి, డీటీ నాసరుద్దిన్, ఆర్‌అండ్‌బీ ఈఈ పాల్గొన్నారు.

జన్మభూమిలో సమస్యలు పరిష్కారం

సీఎస్‌పురం(పామూరు), జనవరి 6 : జన్మభూమి గ్రామసభలు ద్వారా సమస్యలు పరిష్కరించబడతాయని మండల వైద్యాధికారి డాక్టర్ గద్దే ఏడుకొండలు అన్నారు. రేగులచెలిక గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామసభలలో వైద్యసేవలు ఉచితంగా అందిస్తున్నామని ఈ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జన్మభూమి తీర్చుకోడానికి అందరూ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల స్థాయిఅధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



తీగలగొందిలో సంచరిస్తున్న ఆవులు

ఇరుకు రోడ్లతో ఇక్కట్లు

కనిగిరి : పట్టణంలో రహదారులు ఇరుగ్గా ఉండడంతో వాహన చోదకులు బెంబేలు ఎత్తిపోతున్నారు. ఏ క్షణాన ఏమిజరుగునోనని పలువురు మధనపడుతున్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోరోడ్డు, తీగలగొంది, ఎమ్మెస్సార్‌రోడ్డు, బొడ్డుచావిడి వీధి, చెప్పుల బజార్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో ఆవులు రోడ్లకు అడ్డంగా పడుకోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాహన చోదకలు పేర్కొంటున్నారు. తీగలగొందిలో ఇటీవల రాత్రి 10గంటల సమయంలో మోటారుసైకిల్‌పై వెళ్తున్నవారు రోడ్డుకి అడ్డంగా పడుకున్న ఆవులను ఢీకొట్టడంతో పక్కనే పడి గాయాలు అయ్యాయి. అసలే రోడ్లు ఇరుకుగా ఉండడం, ఆవుల గుంపులు రోడ్లపై అడ్డంగా పడుకోవడంతో రాకపోకలకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఎమ్మెల్యే కదిరి ఆగ్రహం

కనిగిరి : ఫీల్డ్ అసిస్టెంట్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిపై ఎమ్మెల్యే కదిరి బాబూరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమంతునిపాడు మండలం నందనవనం గ్రామసభలో ఉపాధి పనులు కల్పన విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఏకపక్షంగా వ్యవహరించారని జన్మభూమి గ్రామసభలో కొందరు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే కదిరి బబాబూరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి పనులు కొందరికే కల్పించడం తగదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఏకపక్షంగా వ్యవహరిస్తే ఎంపీడీవో, ఏపీవో ఏమి చేస్తున్నట్టని ఆయన ప్రశ్నించారు. వారికి బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుంటూరు, కృష్ణా జిల్లాలకు చెందిన వారికి గతంలో భూ పట్టాలు ఇచ్చారని గ్రామస్థులు ఎమ్మెల్యే కదిరికి ఫిర్యాదు చేయడంతో తక్షణం వాటిని తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

మాజీ ఎంపీటీసీ వేమూరి కుటుంబానికి పరామర్శ

పీసీపల్లి, జనవరి 6 : అనారోగ్యంతో బాధడుతున్న పీసీపల్లి ఎంపీటీసీ మాజీ సభ్యుడు వేమూరి సుబ్బారావు తండ్రి వెంకటేశ్వర్లును మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శనివారం పరామర్శించారు. కమ్మవారిపాలేనికి చెందిన వేమూరి వెంకటేశ్వర్లు కొద్దిరోజులుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఉగ్ర వెంకటేశ్వర్లు ఇంటికి వచ్చి పరామర్శించాడు. వైద్యం కోసం అవసరమైన సహకారాన్ని అందజేస్తామని ఆయన చెప్పారు.



నారాయణ స్వామి ఆలయంలో పూజలు

పామూరు , జనవరి 6 : మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయాన్ని ప్రాంతీయ వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు డాక్టర్ డీ. శాలినీదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎస్.రాజ్యలక్ష్మి శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎం. సత్యనారాయణ, వేదపండితులు సీతారామాంజనేయ అవధానిలు ప్రత్యేక పూజలు జరిపించారు.



పేదరిక నిర్మూలనకు చంద్రబాబు కృషి

కనిగిరి, జనవరి6 : పేదరిక నిర్మూలనే చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. హనుమంతునిపాడు మండలం హనుమంతాపురం, నందనవనంలో శనివారం జన్మభూమి గ్రామసభలను ఆయన నిర్వహించారు. గ్రామసభలకు వచ్చిన ప్రతి అర్జీ సీఎం డ్యాష్‌బోర్డుకు, తనకు అందుతుందన్నారు. జన్మభూమి గ్రామసభలకు సమస్యల పరిష్కారంపై తాను ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతానని చెప్పారు. నియోజకవర్గానికి 2600 కొత్త పింఛన్లు మంజూరైనందున లబ్ధిదారులకు అందజేస్తున్నారు. 2వేల పక్కాగృహాలు మంజూరుకు రంగం సిద్ధం చేశామని చెప్పారు. హనుమంతాపురం గ్రామానికి రూ 40 లక్షలు వ్యయంతో అభివృద్ధి పనులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ సానికొమ్ము తిరుపతిరెడ్డి కోరగా ఎమ్మెల్యే కదిరి హామీ ఇచ్చారు. గ్రామంలో 30 మంది పేదలకు ఇంటిస్థల పట్టాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కదిరి బాబూరావును సర్పంచ్ సానికొమ్ము తిరుపతి రెడ్డి ఘనంగా సత్కరించారు. సభలో ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సర్పంచ్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు దేవిరెడ్డి రఘునాథకాశిరెడ్డి, గాయం తిరుపతి రెడ్డి, కుందురు నారాయణరెడ్డి, మురహరి నరసయ్య, కోడిపిల్ల ఆంజనేయులు, కందుల సుబ్బారెడ్డి, కోటయ్య, సర్పంచ్ ఆకుమళ్ళ నాగబ్రహ్మాచారి, ఎంపీటీసీ రాణెమ్మ, ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, మండల టీడీపీ అధ్యక్షులు బేరి పుల్లారెడ్డి, కదిరి రమణయ్య, తహశీల్దార్ జీ సావిత్రీదేవి, ఎంపీడీవో మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే కదిరి బాబూరావు



సమస్యలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కదరి బాబూరావు

ఎన్.గొల్లపల్లిలో..

జన్మభూమితో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ నంబుల వెంకటేశ్వరు అన్నారు. ఎన్ గొల్లపల్లిలో శనివారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు భేరి పుల్లారెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, ఎంపీడీవో పీ. కోదండరామయ్య, కదిరి రమణయ్య పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం

ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు

పామూరు, జనవరి 6 : గ్రామ సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలు దోహదపడతాయని ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు చెప్పారు. బొట్లగూడూరులో సర్పంచ్ కోటపాటి విశాలమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన చంద్రన్న కానుకలు అందజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కదిరి పార్థసారధి, పారిశ్రామిక వేత్త కోటపాటి జనార్దన్, వైస్ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జన్మభూమి కమిటీ సభ్యుడు దేవరపు మాల్యాద్రి, సూపర్‌వైజర్ ఏ. ప్రభాకర్, ఎంపీడీవో ఎం. నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభలను వినియోగించుకోండి

పామూరు, జనవరి 6 : జన్మభూమి గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు డాక్టర్ డీ శాలినీదేవి సూచించారు. ఇనిమెర్లలో శనివారం సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో శాలినీదేవి మాట్లాడారు. వైద్యశాఖ ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆమె సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. చంద్రన్నకానుకలు, కొత్తరేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వో ఎస్. రాజ్యలక్ష్మీ, ప్రత్యేకాధికారి ఏడీఏ చల్లా సుబ్బరాయుడు, తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లు, సూపర్నింరింటెండ్ రాజారావు, ఏపీఎం సురేష్, ఏవో అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు అందజేస్తున్న పార్థసారధి, కోటపాటి



నుచ్చుపొద పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఎస్ఐ ఉసా సాంబశివయ్య

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పామూరు, జనవరి 6 : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎస్ఐ ఉసా సాంబశివయ్య అన్నారు. నుచ్చుపొద ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు టీవీ కృష్ణారావు సమకూర్చిన మొక్కలను ఎస్ఐ శనివారం నాటారు. అనంతరం పాఠశాల ఆవరణలో మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేర పరిశోధనలో ప్రతిభ కనపరిచిన సాంబశివయ్యను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం, ఉపసర్పంచ్ కె. హజరత్తయ్య, దినుచ్చుపొద ఫిషర్‌మెన్ సొసైటి అధ్యక్షుడు కొలూరి ఖాజారహంతుల్లా, ఎస్ఎంసీ చైర్మన్ కొలూరి హనీఫ్, హెచ్ఎం కల్లూరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి షెడ్యూల్‌లో మార్పు

పీసీపల్లి, జనవరి 6 : జన్మభూమి కార్యక్రమంలో స్వల్పమార్పులు చేసినట్టు ఎంపీడీవో డీ. సురేష్‌బాబు తెలిపారు. తొలుత షెడ్యూల్‌లో 7వ తేదీన లక్ష్మక్కపల్లి, పెద ఇర్లపాడులో నిర్వహించాల్సివుండగా, ప్రస్తుత మార్పుల ప్రకారం 7వ తేదీన లక్ష్మక్కపల్లి, బట్టుపల్లి, 10న పెద ఇర్లపాడులో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 8వ తేదీన చింతగుంపల్లి, గుంటుపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

ఓటేసే వారికే పింఛనా?

వెలిగండ్ల, జనవరి 6 : ఓటు వేసిన వారికే పింఛన్ ఇస్తారా అని టీడీపీ నాయకులు ముక్కు పెద్దిరెడ్డి జన్మభూమి సభలో ధ్వజమెత్తారు. ఇమ్మడిచెరువు, మోటుపల్లిలో శనివారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. పింఛన్లమంజూరులో ఎంపీపీ ముక్కు జయరామిరెడ్డి, టీడీపీ నాయకుడు పెద్దిరెడ్డి మధ్య వాగ్వివాదం జరిగింది. నాయకులు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంత రం రేషన్‌కార్డులు, పింఛన్‌లు, చంద్రన్న కానుకలు అందజేశారు. పాఠశాలల్లో జన్మభూమి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి త్రిమూర్తి నాయుడు, తహసీల్దార్ ఈ. చంద్రావతి, ఎంపీడీవో యజ్ఞేశ్వరరావు,ఈవోఆర్‌డీ రామ్మోహన్‌రెడ్డి, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, గవదగట్ల మాలకొండయ్య, ఏవో జైనులాబ్దిన్ పాల్గొన్నారు.



పీసీపల్లి మండలంలో చంద్రన్న సరుకుల పంపిణీ

జన్మభూమికి 45 అర్జీలు

పీసీపల్లి, జనవరి 6 : పొతవరం, చిన వరిమడుగులో ఐదవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని శనివారం అధికారులు నిర్వహించారు. గ్రామసభలో ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహనిర్మాణాలు, పట్టాదారుపాసుపుస్తకాలు, వివిధ సమస్యలపై 47 అర్జీలను అందజేశారు. చిన్నారులకు బాలామృతం, నూతన రేషన్ కార్డులు, చంద్రన్నసంక్రాంతి సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు, ప్రజలు, తహసీల్దార్ షేక్ మౌలాసాహెబ్, ఎంపీడీవో డీ. సురేష్‌బాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జన్మభూమి కమిటీ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



విద్యార్థులకు ప్లేట్లు,పెన్నులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధి

పామూరు, జనవరి 6 : దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లు సూచించారు. లక్ష్మీనర్సాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు కనిగిరికి చెందిన తాళ్ళూరి రమణయ్య అందజేసిన భోజనం ప్లేట్లను శనివారం ఆయన అందజేశారు. హెచ్ఎం జీ. మాధవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో ఎం. నరసింహరావు, యోగా మాస్టర్ స్వర్ణ రమణయ్య, వీఆర్వో అజయ్ పాల్గొన్నారు.

నేడు 5కే రన్



5కె రన్ లోగోలను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ డీవీ మనోహర్

పామూరు, జనవరి 6 : జన్మభూమిలో భాగంగా ఆదివారం ఉదయం పామూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించనున్నట్టు సర్పంచ్ డీవీ మనోహర్ తెలిపారు. దానికి సంబంధించిన లోగోలను గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రత్యేకాధికారి చల్లా సుబ్బరాయుడు, తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లుతో ఆవిష్కరించారు. ఉదయం స్థానిక డీవీ మనోహర్ నగర్ నుంచి 5కేరన్ ప్రారంభం అవుతుందని చెప్పారు. రన్‌లో గెలిచిన వారికి ప్రథమ బహుమతి కింద రూ. 5,116లు, ద్వితీయ రూ. 3,116లు, తృతీయ బహుమతి రూ. 1,116లు అందజేస్తారన్నారు. ఈనెల 11న ఎమ్మెల్యే కదిరి బాబూరావు చేతులు మీదుగా వాటిని అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కె. రాజారావు, ఈవో అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ కళాశాల వార్షికోత్సవం

కనిగిరి, జనవరి 6 : సీఎస్‌పురం మండలం శీలంవారిపల్లిలో కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల వార్షికోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్టు కళాశాల సెక్రటరీ కదిరి పార్థసారథి తెలిపారు. ఎమ్మెల్యే కదిరి బాబూరావు పాల్గొంటారన్నారు.

పర్చూరు



పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో

పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ డీఈఓ

చినగంజాం, జనవరి 6 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం పర్చూరు ఉపవిద్యాశాఖాధికారి వి.సుజాత అకస్మిక తనిఖీ చేశారు. మధ్యాన్న భోజనాన్ని ఎక్కువ మంది విద్యార్థులు తినే విధంగా రుచిగా వండి పెట్టాలని సూచించారు. హెచ్ఎంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



దాత అందజేసిన స్కూలు బ్యాగులతో విద్యార్థులు

విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్‌ల పంపిణీ

దుద్దుకూరు (ఇంకొల్లు),జనవరి 6: బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంకొల్లు ఆధ్వర్యంలో మండలంలోని దుద్దుకూరు ఆచార్యరంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం ఆ బ్యాంకు మేనేజర్ పి.సత్యనారాయణమూర్తి స్కూల్ బ్యాగ్‌లు అందజేశారు. బ్యాగులను అందజేసిన ఆయన్ను ప్రధానోపాధ్యాయిని కె.ఈశ్వరవాణి, ఉపాధ్యాయులు యు.చెంచయ్య, కె.పద్మావతి, బి.హనుమంతరావు,టి.వీరాంజనేయులు అభినందించారు.

నేడు చినగంజాంలో ఉచిత కంటి వైద్య శిబిరం

చినగంజాం, జనవరి 6: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏలూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు ప్రతినిధి పి.అజయ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వారు రేషన్ కార్డు,ఆధార్‌కార్డు, ఫోన్ నెంబరు తదితర వివరాలు తప్పకుండా తీసుకు రావాలని సూచించారు.

తాటివారిపాలెంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మార్టూరు, జనవరి 6: మండలంలోని తాటివారిపాలెం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి రవి శనివారం ఇంటిలో భార్యకు సంబంధించిన ఫిట్స్ పిల్లలు మింగి ఆత్మహత్యకు యత్నించాడు. అతన్ని 108 లో చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మహిళ పర్సు చోరీ

మార్టూరు, జనవరి 6: విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న అమరావతి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న గాయత్రి ప్రత్యూష అనే మహిళ తన పర్సుతో పాటు 20 వేల రూపాయలు చోరికి గురయ్యాయని శుక్రవారం అర్ధరాత్రి మార్టూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి నాగమల్లేశ్వరరావు తెలిపారు.

సీపీఎం నేతల మోటార్ సైకిల్ ర్యాలీ

దర్శి, జనవరి 6 : సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ దర్శి లో శనివారం సాయంత్రం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

పేదరిక నిర్మూలనకు విద్యే ఆధారం

పూనూరు సభలో ఎమ్మెల్యే ఏలూరి

యద్దనపూడి: జనవరి6: పేదరిక నిర్మూలనకు విద్యే ఆధారమని, ప్రతి వ్యక్తీ చదువుకుని ఉన్నత స్థితికి ఎదగాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం పూనూరులో జరిగిన జన్మభూమి-మాఊరు సభలో ఆయన మాట్లాడారు.గ్రామాలలో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించి ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడిపిస్తామని అన్నారు. పూనూరు హైస్కూలుకు రూ. 21.60 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే రూ. 2.5 కోట్లతో సిమెంటురోడ్లు , సైడ్‌కాలువలు నిర్మించామని వివరించారు. 1524 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, రైతు సంక్షేమం కోసం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించామని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన , గర్భిణులకు సీమంతాలను ఎమ్మెల్యే ఏలూరి, సీడీపీవో విజయలక్ష్మి నిర్వహించారు. రాష్ట్ర స్థాయి ఖోఖోలో రాణించిన పూనూరుకు చెందిన రమ్యను అభినందించారు. తొలుత ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల దేవమ్మ, జెడ్‌పీటీసీ ఇంటూరి సౌజన్య, ఎంపీడీవో రాంబాబు, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఏఓ సుమతి, ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు, రంగయ్య చౌదరి, ఇంటూరి మురళి, కనపర్తి నాగేశ్వరరావు, రావిపాటి సీతయ్య, వజ్జె సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.



పూనూరు సభలో విదార్థిని రమ్యను అభినందిస్తున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పోతుకట్ల(పర్చూరు), జనవరి 6: సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదకు పారదర్శకంగా అందించటమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం కృషిచేస్తుందని ఎంపీపీ తెలగతోటి కుమారి అన్నారు. మండలంలోని పోతుకట్ల, భూషాయపాలెం, దేవరపల్లి, పోతుకట్ల గ్రామాల్లో శనివారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. పోతుకట్లలోని పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మానం హరిబాబు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను ప్రణాళికా బద్ధంగా పూర్తిచేసేందుకు ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఎంపీడీవో బి.ప్రమీలాదేవి, డిప్యూటీ తహశీల్దార్ జె.ప్రభాకరరావు, హౌసింగ్ ఏఈ ఎస్.కె.ఖాదర్‌వలి, ప్రజాప్రతినిధులు ఆయాశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని దేవరపల్లి గ్రామంలో సర్పంచ్ జాగర్లమూడి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతు ఆలూరి నాగార్జున ఆత్మహత్య చేసుకోగా ఆయన భార్య వెంకాయమ్మకు ప్రభుత్వం ద్వారా మంజూరయిన రూ.50 వేల చెక్కును అందజేశారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగించుకోవాలి

చినగంజాం, జనవరి 6 : ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినయోగం చేసుకోవాలని జన్మభూమి పర్చూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి చక్రవర్తి అన్నారు. మండలంలోని రాజుబంగారుపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం గ్రామ సర్పంచ్ డి.ఏడుకొండలు అధ్యతన జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామాలకు దగ్గరలో రొయ్యల చెరువులు,ఉప్పుకొఠారులు సాగు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ డి.నిర్మల హెచ్చరించారు. విద్యార్థులకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సి.శివమల్లేశ్వరప్ప, పొద వీరయ్య, యార్లగడ్డ లక్ష్మీ, నాగమణి పాల్గొన్నారు.

అర్హులందరికి రేషన్ కార్డులు, పింఛన్‌లు



పర్చూరు మండలం భూషాయపాలెంలో చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేస్తున్న జెడ్పీటీసీ ఉషారాణి



మార్టూరు మండలం నాగరాజుపల్లిలో గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న అధికారులు

మార్టూరు, జనవరి 6: మండలంలోని నాగరాజుపల్లి, రాజుగారిపాలెం గ్రామాల్లో శనివారం జన్మభూమి - మా ఊ రు కార్యక్రమాలు జరిగాయి. నాగరాజుపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ చక్రవర్తి హాజరయ్యారు. మండల తహసీల్దార్ మధుసూదనరావు సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సంతమాగులూరు సీడీపీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో సామూహిక సీమం తాలు 40 మంది రేషన్ కార్డులు, పింఛన్‌ల కొరకు అ ర్జీలు అందజేశారు. గ్రామంలో హైస్కూల్ నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని సొసైటీ అధ్యక్షుడు కిశోర్ వినతి ప త్రం అందజేశారు. గ్రామ సర్పంచ్ సుబ్బారావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. రాజుగారిపాలెం సభలో 60 అర్జీలు వచ్చాయి.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

భూషాయపాలెం(పర్చూరు), జనవరి 6 : అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని జడ్పీటీసీ దాసరి ఉషారాణి అన్నారు. మండలంలోని భూషాయపాలెం గ్రామంలో సర్పంచ్ అమర్నేని వృషికేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సంక్రాంతి చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా కొమర్నేనివారిపాలెంలో సర్పంచ్ మున్నంగి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఆయాశాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమి సభల్లో 80 అర్జీల అందజేత

నక్కలపాలెం (ఇంకొల్లు), జనవరి 6: మండలంలోని నాగండ్ల,సూదివారిపాలెం గ్రామాల్లో శనివారం జరిగిన గ్రామసభల్లో వివిధ సమస్యలపై 80 అర్జీలు అందజేసినట్లు మండల ప్రత్యేకాధికారి షేక్ అబ్దుల్ సత్తార్ తెలిపారు. నక్కలపాలెంలో సర్పంచ్ జి.ఏసమ్మ అధ్యక్షత వహించగా,సూదివారిపాలెంలో పి.పార్వతమ్మ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు.తహసీల్దార్ లక్ష్మీకుమారి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నిరుపేదలకు ఉచిత విద్య హర్షణీయం

పర్చూరు, జనవరి 6 : గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు దాతల సహకారంతో కళాశాలను ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందించటం హర్షించతగ్గ విషయమని ప్రజా గాయకుడు రాజేష్ అన్నారు. శనివారం పర్చూరులోని భవనం అంజిరెడ్డి తులాబంధుల అర్జునయ్య జూనియర్ కళాశాల 36వ వార్షిక వేడుకల్లో ఆయన మాట్లాడారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ భవనం శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ రత్నకుమారి, బాలికల పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ క్రిష్టంశెట్టి రమేష్‌బాబు, కళాశాల ప్రతినిధులు ఉదయభాస్కర్, కొల్లా నరేంద్రకుమార్, రామ్మోహన్‌రావు రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌లో చెరుకూరు ప్రథమం

మంత్రి చేతుల మీదుగా అవార్డు

చెరుకూరు(పర్చూరు), జనవరి 6: రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌లో పర్చూరు మండల పరిధిలోని చెరుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమస్థానంలో నిలిచింది. నెల్లూరులోని సె యింట్ జాన్ స్కూల్‌లో ఈనెల 3,4,5 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో చెరుకూరు హైస్కూల్‌లో ఫిజికల్ సైన్స్ బోధిస్తున్న ఉపాధ్యాయుడు ఎం.సికిందర్ మీర్జాన్ ప్రథమస్థానం కైవసం చేసుకోవటంతోపాటు, దక్షిణ భారత స్థాయిలో హైదరాబాదులో నిర్వహించే పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రపురపాలకశాఖమంత్రి పి.నారాయణ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా శనివారం స్థానిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మీర్జాన్‌ను ప్రధానోపాధ్యాయులు ఎం.వి. సుబ్బారావు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.



అవార్డు అందుకుంటున్న విద్యార్థి మనోజ్

సైన్స్ ఫెయిర్‌కు ఈదుమూడి విద్యార్థి ఎంపిక

ఈదుమూడి (ఇంకొల్లు) ,జనవరం 6: నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఉత్తమ ప్రదర్శనగా ఈదుమూడి కేకేసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పి.మనోజ్ ఎంపికయ్యాడు. వనరుల నిర్వహణలో మల్టీపర్పస్ అగ్రికల్చర్ మిషన్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. మనోజ్‌కు మంత్రి పి.నారాయణ చేతుల మీదగా మెమొంటో ,ప్రశంశాపత్రాన్ని అందుకున్నారు. ఈ నెల 8 నుంచి సికింద్రాబాదులో జరగనున్న దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో పాల్గొననున్నారు.



మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న మీర్జాన్

మాతాశిశు మరణాల తగ్గింపునకు కృషి చేయాలి

మద్దిపాడు , జనవరి 6 : మాతాశిశు మరణాల తగ్గింపును వైద్య సిబ్బంది కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌బాబు సూచించారు. శనివారం స్థానిక పీహెచ్‌సీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి ప్రతి నెలా ఆమె పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. ప్రతి ప్రసవం ప్రభుత్వ వైద్యశాలలో జరిగేలా కృషి చేయాలన్నారు. డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ గర్భిణుల్లో పౌష్టికాహార లోపం రాకుండా వారికి అవగాహన కల్పించాలన్నారు.

సంక్షిప్తం


పోటీలను ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరావు

క్రీడలతో మానసికోల్లాసం

చీమకుర్తి, జనవరి 6 : క్రీడలు శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని క్రిష్ట సాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధిపతి శిద్దా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కె. అగ్రహారం ప్రసన్న వెంకటేశ్వరస్వామి ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములకన్నా క్రీడాస్ఫూర్తి ముఖ్యమన్నారు. ఈనెల 8న కబడ్డీ, 9న ముగ్గులు, 10న టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ చీమకుర్తి పట్టణ అధ్యక్షుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎలైట్ టెక్నికల్ బృందం

పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

చీమకుర్తి, జనవరి 6 : ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని బీవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. శనివారం కళాశాల ఆవరణలో ఈసీఈ బ్రాంచ్ విద్యార్థులకు ఎలైట్ టెక్నికల్ బృందంచే పరిశోధనాత్మక వర్కుషాపును నిర్వహించారు. ఇందులో బూచేపల్లి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం పీసీబీ డిజైన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై. శ్రీనివాసరావు, హెచ్‌వోడీ సాయిప్రసాద్‌బాబు, ఏవో కోటిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

మద్దిపాడు , జనవరి 6 : రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర నాయకుడు కొత్త సుమన్ కోరారు. డీలర్‌లను కూడా ఉద్యోగులుగా పరిగణించి నెలనెలా జీతం ఇవ్వాలన్నారు. ఈమేరకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. శనివారం ఆయన మద్దిపాడులో విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రేషన్ డీలర్‌లు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించాలని కోరారు.

ఊరూరా ఉత్సాహంగా జన్మభూమి

- గ్రామగ్రామానా సభలు
- ప్రభుత్వ పథకాల ఏకరువు
- చేకూరపాడులో పాల్గొన్న ఎమ్మెల్సీ బలరాం, బీఎన్
- గాడిపర్తివారిపాలెంలో టీడీపీ నేతల మధ్య వివాదం

నాగులుప్పలపాడు, జనవరి 5 : ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఊరూరా ఉత్సాహంగా సాగుతోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు, వివిధ పథకాల లబ్ధిని వారికి అందజేస్తున్నారు. మండలంలోని చేకూరపాడులో శనివారం జరిగిన జన్మభూమి సభలో ఎమ్మెల్సీ కరణం బలరాం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అందుకోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్‌కుమార్ మాట్లాడుతూ చేకూరపాడు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్‌లు, పక్కా ఇళ్లు మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి బీఎన్ హామీ ఇచ్చారు.

మద్దిరాలపాడులో సర్పంచ్ వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సభలో చంద్రన్న సరుకులు, రేషన్ కార్డులు, స్కాలర్‌షిప్పు పత్రాలను కరణం, బీఎన్, ఎంపీపీ వీరయ్య చౌదరి లబ్ధిదారులకు అందజేశారు. ఉప్పులపాడులో సర్పంచ్ చప్పిడి సుశీల, ఎంపీటీసీ సభ్యుడు పొద శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఎంపీపీ వీరయ్య చౌదరి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ స్పెషల్ ఆఫీసర్ సుందర్, మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీదుర్గ, ఎంపీడీవో కవితా చౌదరి, తహసీల్దార్ జి. సుజాత, ఈవోఆర్‌డీ సుబ్బారావు, సర్పంచ్ ఎం. చిన్నయ్య, జడ్పీటీసీ సభ్యురాలు షేక్ ఇమాంబీ, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, షేక్ ఖాజావలి, గుమ్మడి సాయిబాబు, వివిధ శాఖల మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి, జనవరి 6 : పట్టణంలోని 9,10 వార్డుల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి, మాఊరు సభలో నగర పంచాయతీ చైర్మన్ కౌత్రపు రాఘవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పలువురికి చంద్రన్న బీమా పత్రాలు, రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రామమోహనరావు, నగర పంచాయతీ వైస్‌చైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, కమిషనర్ బి. శ్రీనివాసులు, హౌసింగ్ డీఈ సుబ్బారావు, గొల్లపూడి ఆదినారాయణ, మర్రి లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని చంద్రపాడు, గాడిపర్తివారిపాలెం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు.

గుమ్మళంపాడు.. ఎనికపాడుల్లో..

సంతనూతలపాడు , జనవరి 6 : మండలంలోని గుమ్మళంపాడు, ఎనికపాడుల్లో జరిగిన సభల్లో జడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సభలో పశుసంవర్ధక శాఖ జేడీ రవీంద్రనాథ్ ఠాగూర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి ఆర్. మురళీ కృష్ణ, తహసీల్దార్ నీలకంఠేశ్వరరావు, సూపరింటెండెంట్ దేవసేన, ఎనికపాడు సర్పంచ్ ప్రసాదరావు, గుమ్మళంపాడు ఉపసర్పంచ్ మువ్వల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ బలరాం, విజయ్‌కుమార్ తదితరులు

రాచవారిపాలెం, కీర్తిపాడుల్లో..

మద్దిపాడు, జనవరి 6 : మండలంలోని రాచవారపాలెం, కీర్తిపాడు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు చిన్నరామాంజమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సభల్లో ఇన్‌చార్జి తహసీల్దార్ ఎల్. లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సిహెచ్. కృష్ణ, వ్యవసాయాధికారి జి. స్వర్ణలత, ఎంఈవో ఎం.వి.ఆర్ ఆంజనేయులు, సర్పంచ్‌లు పిట్టల ఆంజనేయులు, రాఘవులు, ఎంపీటీసీ సభ్యుడు నరసింహారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


చీమకుర్తి సభలో మాట్లాడుతున్న చైర్మన్ రాఘవరావు


చంద్రన్న సరుకులు అందజేస్తున్న ఎస్ఎన్‌పాడు జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు

గాడిపర్తివారిపాలెంలో ఫ్లెక్సీల వివాదం

టీడీపీ నేతల మధ్య విభేదాలు బహిర్గతం

ఇరువర్గాలు జన్మభూమికి దూరం

చీమకుర్తి, జనవరి 6 : మండలంలోని గాడిపర్తివారిపాలెంలో శనివారం స్వల్ప ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. జన్మభూమికి సంబంధించిన ఫెక్సీల ఏర్పాటుపై టీడీపీలోని రెండు వర్గాల మధ్య వివాదం జరిగింది. మాజీ ఉపసర్పంచ్ గమిని క్రిష్ణారావు టీడీపీ నాయకులకు స్వాగతం పలుకుతూ గ్రామ సభ సమీపంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తుండగా సభ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన టీడీపీ నాయకుడు గమిని బాలకోటయ్య వారసుడు క్రిష్ణారావు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో క్రిష్ణారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై జి.వి. చౌదరి రంగప్రవేశం చేసి సర్దిచెప్పారు. అయితే ఇరువర్గాలు సభ నిర్వహణ బాధ్యతలకు దూరంగా ఉండటంతోపాటు సభకు సైతం హాజరు కాలేదు. విషయం తెలుసుకున్న జిల్లా, మండల నాయకులెవ్వరూ సభకు హాజరు కాలేదు. చివరికి వైసీపీ సర్పంచ్, ఎంపీటీసీ సభ నిర్వహించగా అధికారులు పాల్గొని మమ అనిపించారు.

ఐదు గ్రామాల్లో తాగునీటికి కటకట

- చెరువులు, చెక్‌డ్యాంలలో చుక్కనీరు కరువు
- అడుగంటిన భూగర్భజలం.. ఒట్టిపోయిన బోర్లు
- వాడుక నీరు కూడా దొరక్క ప్రజల అవస్థలు

చీమకుర్తి, జనవరి 6 : మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతికి ముందే తాగునీటి సమస్య ఉత్పన్నమైంది. చెరువులు, చెక్‌డ్యాంల్లో చుక్క నీరులేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడేళ్లుగా వెంటాడుతున్న కరువు పరిస్థితులు, లోటు వర్షపాతంతో భూగర్భ జలం సైతం అడుగంటడంతో బోర్లు ఒట్టిపోయాయి. దీంతో ఇటు తాగుకు, ఇటు వాడుకకు నీరు దొరక్క ఐదు గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారు. మండలంలోని పల్లామల్లి, బండ్లమూడి, చంద్రపాడు, నేకునంబాదు, గాడిపర్తివారిపాలెంలో సమస్య తీవ్రంగా కన్పిస్తోంది. కరవది మేజర్ ఆయకట్టు చివరన ఉన్న ఈ గ్రామాలకు సాగర్ జలాలు అందకపోవడం ఇందుకు కారణమైంది. ఆరుతడి పంటల రక్షణకు ఇప్పటి వరకు కరవది మేజర్‌కు మూడుసార్లు నీరు విడుదల చేసినప్పటికీ ఈ గ్రామాలకు అంతంత మాత్రంగానే అందాయి. దీంతో పంటలు కోల్పోయి నష్టపోయిన తమకు తాగడానికైనా నీరు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. కనీసం నోటిఫైడ్ అయిన చంద్రపాడు చెరువును సాగర్ జలాలు అందివ్వకపోవడం పట్ల ఆ గ్రామాల్లోని ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మరోవైపు రామతీర్థంలో నీటి మట్టం రోజురోజుకూ తగ్గిపోతుండటంతో చెరువులకు నీరు అందదేమోనన్న ఆందోళన ఈ ప్రాంత వాసుల్లో నెలకొంది. తక్షణమే చెరువులకు తాగునీరు విడుదల చేసి తమ నీటి కష్టాలు తొలగించాలని వారు కోరుతున్నారు.


చుక్కనీరు లేని పల్లామల్లి చెరువు

బోర్లు ఎండిపోతున్నాయి



మూడేళ్లుగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో చెరువులో చుక్క నీరు కరువైంది. వ్యవసాయ, తాగునీటి బోర్లు సైతం ఒట్టిపోయాయి. సాగర్ నీరు రాక వరి సాగు చేయలేకపోయాం. కనీసం తాగునీటికైనా ఇబ్బంది లేకుండా సాగర్ జలాలతో చెరువును నింపాలి.

కె. వెంకటేశ్వర్లు , పల్లామల్లి

నోటిఫైడ్ చెరువును కూడా నింపలేదు



చంద్రపాడు చెరువు నోటిఫైడ్‌గా గుర్తించబడింది. అయినప్పటికీ నాలుగేళ్ల నుంచి ఒక్కసారి కూడా సాగర్ జలాలతో పూర్తిగా నింపలేదు. మూగజీవాలు తాగేందుకు నీరు లేక అలమటిస్తున్నాయి. ప్రజల ఇబ్బందులు వర్ణణాతీతమయ్యాయి. తక్షణమే సాగర్ జలాలలతో చెరువును నింపాలి.

రాజగోపాల్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, చంద్రపాడు

రైల్వే రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 6 : ఒంగోలులోని అగ్రహారం గేటు సమీపంలో నిర్మించనున్న రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, రైల్వే, ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి శనివారం రిశీలించారు. సుమారు 2.5 కి.మీ. నుంచి 3 కి.మీ వరకు రెండు వైపుల బ్రిడ్జితోపాటు టిజంక్షన్ నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను ఎమ్మెల్యే పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కేబీ.రాజేంద్రప్రసాద్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఎ.బాబూరావు, ఆర్అండ్‌బీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఏపీ దేవదాస్, డీఈ ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 6 : అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించి, అభివృద్ధి చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే నగరంలోని 20, 21, 22 డివిజన్‌లలో ఏర్పాటు చేసిన సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఇప్పటికే నగరంలో అర్హులైన పేదవారికి జి+3 కింద గృహ నిర్మాణాలు చేపట్టబోతున్నామన్నారు. ఇంటి పట్టాల పేరు మార్పులకు అవకాశం కల్పించామని చెప్పారు. 21వ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవనంలో దామచర్ల మాట్లాడుతూ జి+3 కింద డివిజన్‌లో 313 మందికి తొలి విడత గృహాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత ఇల్లు, 28 పెన్షన్లు, 52 రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. గ్రామసభల వద్ద మహిళలు వేసిన ముగ్గులను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటకృష్ణ పాల్గొన్నారు.



జన్మభూమి గ్రామసభలో రేషన్‌కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తదితరులు

కరవది చెరువును నింపాలి

ఒంగోలు రూరల్ : కరవది చెరువును గుండ్లకమ్మ నీటితో నింపాలని ఆ గ్రామస్తులు అధికారులను కోరారు. ఒంగోలు మండలం కరవది పంచాయతీ కార్యాలయంలో శనివారం జన్మభూమి మాఊరు కార్యక్రమాలు జరిగాయి. నలుగురు రైతులు ఈ-పట్టాదారు పాసుపుస్తకాలు తహసీల్దార్ చిరంజీవి పంపిణీ చేశారు. 58 మందికి రేషన్‌కార్డులు, 29 మందికి పెన్షన్లు మజూరు చేసినట్లు ఎంపీడీవో ఎ.బాలచెన్నయ్య తెలిపారు. పలు పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరవది సొసైటీ అధ్యక్షుడు పోలవరపు వెంకట్రామయ్య, సర్పంచ్ గొలిమి దుర్గారాణి, మండల ప్రత్యేకాధికారి రవికుమార్, గృహనిర్మాణ డీఈ శేషగిరిరావు, ఏవో పి.వేణుగోపాల్, ఏఈలు శివప్రసాదు, నరసింహారావు, శివప్రసాదు, వైద్యాధికారి హనిమునిషా తదతరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కొత్తపట్నం: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గ ఇన్‌చార్జి అధికారి అన్నపూర్ణ అన్నారు. రాజుపాలెంలో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటీసీ విజయ మాట్లాడారు. సభలో రేషన్‌కార్డులు, పింఛన్ల మంజూరు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారావు, ఈవోఆర్డీ అజిత, ఏఈలు సురేష్, భగవాన్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైజ్ విద్యార్థుల క్రీడాపోటీలు

ఒంగోలు విద్య : రైజ్ ఎన్ఎస్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం వల్లూరు గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా జడ్పీ హైస్కూలు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. పీఈటీ ఎన్.దేవకృష్ణ, ఎంఈవో చెంచుపున్నయ్య, సర్పంచ్ చుండి వెంకటసుబ్బమ్మ, రైజ్ విభాగపు ప్రతినిధి కేఎస్‌జే.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

పిల్లలకు అన్నదానం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు లయన్స్ క్లబ్ ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో ఒంగోలులో ఈనెల 13వతేదీ వరకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు బి. శ్రీనివాసరావు తెలిపారు. శనివారం స్థానిక లాయర్‌పేటలోని సత్యసాయి ఆశ్రమంలోని పిల్లలకు భోజన ఏర్పాట్లు చేశారు. నగరంలోని వృద్ధాశ్రమం, బ్లైండ్‌స్కూల్స్, అనాథబాలబాలికల ఆశ్రమయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.

ఎస్పీకి అభినందన

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6 : జిల్లాలో సంచలనం సృష్టించిన గుర్రం ప్రణవ్ కిడ్నాప్ కేసును ఛేదించిన ఎస్పీ సత్యఏసుబాబును సుపరిపాలన వేదిక ప్రతినిధులు శనివారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కలిసి అభినందించారు. కార్యక్రమంలో వేదిక సభ్యులు టి.గోపాల్‌రెడ్డి, సుంకర సాయిబాబు, తాటి రామచంద్రరావు, మాగులూరి నాగేశ్వరరావు, దేవకుమారి, డాకంచర్ల సుబ్బారావు, మహంకాళి వెంకటశేషయ్య పాల్గొన్నారు.

ప్రసాదరెడ్డికి డాక్టరేట్ ప్రదానం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6 : ఒంగోలు పీజీ సెంటరులో గ్రంథపాలకుడిగా పనిచేస్తున్న ఆందలపల్లి హరిప్రసాద్‌రెడ్డికి లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులో డాక్టరేట్ పట్టాను రాయలసీమ యూనివర్శిటీ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా శనివారం పీజీసెంటరులో హరిప్రసాద్‌రెడ్డిని క్యాంపస్ ప్రత్యేక అధికారి జి.సోమశేఖర్, సంజీవరావు, రాజమోహన్‌రావు, వెంకటేశ్వరరావు, నిర్మలామణి అభినందించారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 6: బెంగళూరులో ఈనెల 9 నుంచి జరుగు 25 జాతీయ జూనియర్ ఫెన్సింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి వి. నాగేశ్వరరావు శనివారం తెలిపారు. కె. హిమశ్రీ, పి.రోహిత్‌కుమార్‌రెడ్డి, జి.కార్తికేయ, టీవీ.సాయికార్తీక్‌లు ఎంపికకాగా జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి యతిరాజ్ అభినందించారు.

బ్రిలియంట్‌లో అవగాహన సదస్సు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6 : ఒంగోలు అంజయ్యరోడ్డులోని బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థలో శనివారం జీఎస్టీపై ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జేసీఏ ఇండియాకు చెందిన చార్టర్డ్ అకౌండెంట్, ప్రముఖ చార్టర్డ్ అకౌండెంట్ సీఏ.రాహుల్ పాల్గొని మాట్లాడారు. వ్యాపారానికి సంబంధించిన ఫైనాన్స్ అకౌంటర్స్, టాక్సేషన్ అనేది ఎంతో ముఖ్యమన్నారు. ఒక అకౌంటెంట్‌కు అకౌంట్స్ మాత్రమే తెలిస్తే సరిపోదని, జీఎస్టీ విధివిధానాలు తెలియాలని చెప్పారు. బ్రిలియంట్ అధిపతి డాక్టర్ షేక్ న్యాయతుల్లా మాట్లాడుతూ తమ సంస్థలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సదస్సులో విద్యార్థులు, అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

రైల్వే టైంటేబుల్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6 : ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ ప్రచురించిన రైల్వే టైం టేబుల్, కార్మిక సెలవులు, వివాహాది శుభ మహుర్తాల క్యాలెండర్‌ను శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ కమిటి అధ్యక్షుడు తాతా వెంకటసుబ్బయ్య గుప్త, ఇన్‌చార్జి సెక్రటరీ చక్కా రాధాకృష్ణమూర్తి, చెన్నకేశవస్వామి దేవస్తానం చైర్మన్ కొల్లిపల్లి సురేష్, రాంసింగ్, రాము పాల్గొన్నారు.

నేడు గ్రామసభలున్న స్కూళ్లకు పనిదినం : డీఈవో

ఒంగోలు విద్య, జనవరి 5 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జన్మభూమి గ్రామసభలు జరిగి అన్ని గ్రామాల్లో పాఠశాలలను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి శనివారం ఉపవిద్యాధికారులను, మండల విద్యాధికారులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ప్రకటనలో ఆదేశించారు. జన్మభూమి గ్రామసభలు జరిగే అన్ని గ్రామాల్లో పాఠశాలల నిర్వహించి ఉపాధ్యాయులు బయోమెట్రిక్ విధానంలో ఈ-హాజరు నమోదు చేయాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఆయన సూచించారు. మండల కేంద్రాల్లో 5కె రన్ నిర్వహిస్తున్నందున ఆక్కడ కూడా ఆదివారం పాఠశాలలు నిర్వహించాలని, మధ్యాహ్న భోజనం పెట్టాలని డీఈవో ఆదేశించారు. జన్మభూమి సభలు లేని గ్రామాల్లో ఆదివారం పాఠశాలలు నిర్వహించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

కానిస్టేబుల్, హోంగార్డు ఐపీఎస్ ఆవార్డుకు ఎంపిక

ఒంగోలు క్రైం, జనవరి 6 : పోలీసుశాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే సిబ్బందికి ఇచ్చే ఐపీఎస్ అవార్డును కానిస్టేబుల్ ఇ. చంద్రపాల్, హోంగార్డు ఎ.ప్రసాదులు ఎంపికయ్యారు. 2017 సంవత్సరానికి ఎంపిక చేస్తున్న ఐపీఎస్ అవార్డుల్లో మూడో బహుమతిని వీరు ఇరువురు సాధించారు. చీరాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ రామాపురం బీచ్‌లో అలల ఉధృతికి సముదంలో మునిగిపోతుండగా ఒ వ్యక్తిని కాపాడి ప్రాణాలు రక్షించారు. అందుకు గాను వీరు ఇరువురిని ఐపీఎస్ అవార్డుకు ఎంపిక చేసినుట్ల డీజీపీ కార్యాలయం నుంచి సమాచారం రావడంతో ఎస్పీ సత్యఏసుబాబు వారిని అభినందించారు.

వీఆర్‌లో ఉన్న 18మందికి పోస్టింగ్‌లు

ఒంగోలు క్రైం, జనవరి 6 : వీఆర్‌లో ఉన్న 18 మంది పోలీసు సిబ్బందికి పోస్టింగ్‌లు ఇస్తూ ఎస్పీ బి.సత్యఏసుబాబు ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం 18 మందికి కౌన్సిలింగ్ ఇచ్చి హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన మరో ఏడుగురికి పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏబీటీఎస్ ఉదయరాణి, ఎస్పీ సీసీ ఎస్‌కే.సందాని, గుమాస్తాలు ఐ.శివకుమార్, సత్యవాణి పాల్గొన్నారు.

నగరంలో నేడు, రేపు

ఒంగోలు నగరంలో నేడు పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగనున్నాయి.

● గడియారంవారివీధిలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం వద్ద శ్రీలక్ష్మి నరసింహ సుదర్శనయజ్ఞం ఆదివారం ఉదయం ప్రారంభమవుతుంది. భద్రాచల దేవస్థాన ఉప ప్రధాన అర్చకుని నేతృత్వంలో యజ్ఞక్రతువును నిర్వహిస్తారు.

● నిర్మల మెలోడీస్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సివియన్ రీడింగ్ రూము ఆవరణలో ఘంటసాల సినీ సంగీత విభావరి జరుగనుంది.

● తాతా లక్ష్మీప్రసాద్ కళ్యాణ మండపంలో ప్రరసం సాహితీ త్రిధామం ముగింపు రోజైన ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రముఖ భాషోద్యమకారులు కోట పురుషోత్తం సాహిత్య ప్రసంగం చేస్తారు.

● జన్మభూమి-సంక్రాతి సంబరాలు పేరిట నగరంలో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాత్రి బి.లక్ష్మి బృందంచే కూచిపూడి, ఎం.లక్ష్మి బృందంచే సినీ సంగీత విభావరి జరుగనున్నాయి.

- ఒంగోలు కల్చరల్

ఉచిత వైద్య శిబిరం

ఒంగోలు విద్య, జనవరి 5 : ఒంగోలులోని డీఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూలులో ఆదివారం దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ నాయకులు బి. వీరాంజనేయులు శనివారం తెలిపారు.

9న జరిగే ధర్నాకు మద్దతు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6 : సీపీఎస్ రద్దు కోరుతూ ఈనెల 9 న జరిగే ధర్నాకు మద్దతు ఇవ్వాలని ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు తీర్మానించారు. శనివారం ఒంగోలులో సంఘం జిల్లా అధ్యక్షుడు పాటిబండ్లచెంచయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యదర్శి కోమటిగుంట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా జెసిస్ ప్రమాణ స్వీకారోత్సవం

ఒంగోలు కల్చరల్, జనవరి 6: జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఒంగోలు కాపు కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. అధ్యక్షుడిగా డి.ఆంజనేయులు, కార్యదర్శిగా పవన్‌కుమార్, కోశాధికారిగా జి.వెంకట్రావు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

సినిమా గైడ్

ధియేటర్ --- సినిమా

సత్యం --- హలో

రత్నమహల్--- జూమాంజి/3డీ, ఒక్క క్షణం

గోపి పిక్చర్‌ప్యాలెస్ --- ఎం.సి.ఎ.

సాయిసరోజ్ - టు కంట్రీస్

శ్రీతులసీరాం --- ప్రొజెక్ట్ జడ్

జయరాం --- గరుడవేగ

గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో--

ఒక్కక్షణం, అమేజాన్ అడ్వంచర్3డీ, జూమాంజి/3డీ, ఇన్సిడర్

నేటి జన్మభూమి గ్రామ సభలు

డివిజన్	వేదిక
25	పార్వతమ్మ గుడి వద్ద అంగన్‌వాడీ స్కూలు
26	సీవీఎన్ రీడింగ్ రూమ్
27	జయరాంహాలు వద్ద ఎలిమెంటరీ స్కూలు
28,29	మోషె ఆసుపత్రి వద్ద ఉన్న ఎలిమెంటరీ స్కూలులో..

- ఒంగోలు కార్పొరేషన్

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ఒంగోలు కల్చరల్, జనవరి 6: జన్మభూమి- సంక్రాంతి సంబరాలు అంశంతో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా కొత్త కూరగాయల మార్కెట్ వద్ద శనివారం రాత్రి ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమాలు ఈ నెల 11 వరకు కొనసాగుతాయని బి.మల్లేశ్వరరావు తెలియజేశారు.

వెంకటేశ్వర కాలనీలో అస్తవ్యస్తంగా డ్రైనేజి నిర్మాణం

ఎమ్మెల్యే దామచర్ల పరిశీలన

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 6 : ఒంగోలు నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న పనులు అవస్థలు తెచ్చిపెడుతున్నాయి. స్థానిక వెంకటేశ్వర కాలనీ మొదటి లైనులో చేపట్టిన సైడుకాలువల నిర్మాణం అవస్థలు తెచ్చిపెట్టాయి. ప్రణాళిక లేకుండా చేపట్టిన పనుల కారణంగా పలు గృహల ప్రహరీ గోడలు ధ్వంసమయ్యాయి. తాగునీటి పైపులు పగిలిపోయాయని అక్కడి గృహ యజమానులు ఆంధ్రజ్యోతి ఎదుట వాపోయారు. ఈ విషయమై స్థానిక మహిళలు కాంట్రాక్టర్‌ను నిలయదీసినా పట్టించుకోడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న గృహాలు ప్రహరీ కూలిపోవడంతోపాటు, మెట్లు కూడా పూర్తిగా తొలగించడంతో ఇళ్లల్లో నుంచి కాలు బయటకు పెట్టలేని పరిస్థితి కనిపించింది. కాలువ నిర్మాణ పనులకు తాము అభ్యంతరం కాదని, ముందస్తు సమాచారం లేకుండా, ఇష్టారాజ్యంగా ఎక్స్‌కవేటర్‌తో తొలగించారని విమర్శించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ స్పందించారు. సమాచారం అందుకున్న ఆయన ఆ కాలనీలో పనులు పరిశీలించారు. బాధితులతో మాట్లాడి కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. పనులు త్వరగా పూర్తి చేసి గృహ యజమానులను ఇబ్బందులు తొలగించాలని, అవసరమైతే జరిగిన నష్టం కాంట్రాక్టర్ భరించాలని ఎమ్మెల్యే సూచించారు. పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని ఆదేశించారు.



కాలనీలో ఇష్టారాజ్యంగా తీసిన కాలువ తవ్వకం (పైన), ఎమ్మెల్యే దామచర్లతో మాట్లాడుతున్న స్థానికులు

'ఇంటి వద్దనే విద్య' పరిశీలన

ఒంగోలు విద్య, జనవరి 6 : త్రోవగుంటలో సర్వశిక్షా అభియాన్ జిల్లా సహిత విద్య సహాయ సమన్వయకర్త ఆర్. జగన్నాథరావు శనివారం ఇంటి వద్దనే విద్య కార్యక్రమ అమలును పరిశీలించారు. ప్రతి శనివారం జిల్లాలోని 56మండలాల పరిధిలోని సహిత విద్య బోధకులు తమకు కేటాయించిన ఐదుగురు విద్యార్థులకు ఇంటి వద్దనే విద్యను అందిస్తారు. నడవలేని, కదలిక లేని, స్వంత పనులు చేసుకోలేని వారికి ఇళ్లకు వెళ్లి కావాల్సిన సౌకర్యాల గురించి వివరించడంతో పాటు విద్యను నేర్పిస్తారు. త్రోవగుంటలోని జంగా బిక్షాలు ఇంటికి వెళ్ళివారి కుమారుడు జంగా బాబు మెదడు పక్షపాతం వల్లకదలిక లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఒంగోలు భవిత కేంద్ర సహిత విద్య బోధకుడు మాలిక్ మొహిద్దీన్ ప్రతి శనివారం ఈ బాబు స్థితిగతులను తల్లిదండ్రులకు తెలియజేస్తారు. ప్రతి సోమవారం ఫిజియోథెరపీ కేంద్రానికి తీసుకెళ్ళి చికిత్స నిర్వహించాలని ఆదేశించారు. హెచ్ఎం పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

సంక్షిప్తం

పీటీసీ ప్రిన్సిపాల్‌గా హుస్సేన్

ఒంగోలు క్రైం, జనవరి 6 : పోలీసు శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్‌గా డీసీహెచ్. ఎల్వేన్సేన్‌ను నియమించారు. ఇక్కడ పని చేస్తున్న రామాంజనేయులును విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు బదిలీచేశారు. ప్రస్తుతం సీఐడీలో అదనపుఎస్పీగా ఉన్న హుస్సేన్‌ను పీటీసీకి బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

'గౌతమి' విద్యార్థుల ప్రదర్శన

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6 : రోడ్డు రవాణా సంస్థ ప్రతి ఏటా జనవరి మొదటివారంలో నిర్వహించే రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా స్థానిక గోపాల నగరంలోని గౌతమి ఇ టెక్నో స్కూలు విద్యార్థులు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కరస్పాండెంట్ పి.కిషోర్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పేస్ ది గ్లోబల్ స్కూలులో ఆటల పండుగ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6 : ఒంగోలు రైల్వే స్టేషన్ రోడ్డులోని పేస్ దిగ్లోబల్ స్కూలులో శనివారం ఆటల పండుగను నిర్వహించారు. ఈ పోటీలను కరస్పాండెంట్ ఎం.శ్రీధర్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ వైఎస్.దిగ్విజయ్, పీఈటీ రాజు, భరద్వాజ్ రామకృష్ణ, నరేంద్ర, సమత తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు కల్చరల్, జనవరి 6 : ఒంగోలు సుందరనగర్‌లోని శ్రీ నవావతార పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థాన క్యాలెండర్ ఆవిష్కరణ శనివారం స్థానిక ఆలయంలో జరిగింది. ఈ సందర్భంగా స్వాతి కళ్యాణ మండప అధినేత గూడా రామ్మోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ కార్యదర్శి ఎస్‌వీఎస్ఎల్.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి టీవీయస్.శర్మ, కార్యవర్గ సభ్యులు వీరేపల్లి కోటిరెడ్డి, వెలగపూడి చలపతిరావు, కొత్తూరి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు పరిరక్షణ కోసం పోరాటం జరగాలి : సుద్దాల


మాట్లాడుతున్న సుద్దాల అశోక్‌తేజ

ఒంగోలు కల్చరల్, జనవరి 6 : తెలుగు భాషను పరిరక్షించుకోవటం కోసం సాహితీవేత్తలు రాజీలేని పోరాటం చేయాలని ప్రముఖ సినీ కథా, పాటల రచయిత సుద్దాల అశోక్ తేజ పిలుపునిచ్చారు. ఏపీరచయితల సంఘం, ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు తాతా లక్ష్మీప్రసాద్ కళ్యాణ మండపంలో జరుగుతున్న సాహితీ త్రిదామం రెండవ రోజైన శనివారం రాత్రి జరిగిన సభలో ఆయన ముఖ్యవక్తగా ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ విద్య వరకు తెలుగును తప్పనిసరి చేస్తూ ఇటీవలే నిర్ణయం తీసుకుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైతం ఈ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్వో ఎన్.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ తెలుగుభాష పట్ల విద్యార్థుల్లో మక్కువ పెంపొందించేందుకు జిల్లాలో ఇటీవల పదివేలమంది విద్యార్థులచేత కవిత్వం రాయించే ప్రక్రియను చేపట్టామన్నారు. ప్రరసం అధ్యక్షుడు బి.హనుమారెడ్డి, ఏపీ రచయితల సంఘం కార్యదర్శి చలసాని ప్రకాష్, ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న), పొన్నూరి వెంకటశ్రీనివాసులు, పి.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ ఒలంపియాడ్‌లో స్పోర్ట్స్‌మీట్

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 6 : నగరంలోని బీఆర్ హైస్కూలు ఆధ్వర్యంలో ఏబీఎం మైదానంలో స్పోర్ట్స్‌మీట్ శనివారం నిర్వహించారు. ఆటల పోటీలను స్కూలు ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ డీన్ సుధీర్, ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

మంత్రి శిద్దాను కలిసిన బయోడైవర్సిటీ ఛైర్మన్

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 6 : రాష్ట్ర బయోడైవర్సిటీ ఛైర్మన్ ఎస్‌బీఎల్.మిశ్రా శనివారం మంత్రి శిద్దా రాఘవరావును ఒంగోలులోని మంత్రి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బయో డైవర్సిటీ కార్యకలాపాలను వేగవంతం చేయాలని సూచించారు.

ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవం


లాయర్‌పేటలో త్యాగరాజుస్వామి నగరోత్సవం

ఒంగోలు కల్చరల్, జనవరి 6 : ప్రథమ వాగ్గేయకారుడు, నాదబ్రహ్మ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు శనివారం ఒంగోలులో ఘనంగా జరిగాయి. లాయర్‌పేటలోని త్యాగరాజ కుటీర్ వద్ద త్యాగరాజస్వామి, శ్రీసీతారాముల చిత్రపటాలకు పూజలు చేసి నగరోత్సవాన్ని నిర్వహించారు. త్యాగరాజ మందిర మేనేజింగ్ ట్రస్టీ పరమాత్ముని రామచంద్రమూర్తి, స్వాతి దంపతులు పాల్గొన్నారు. చిన్మయా మిషన్ స్వామి సత్యాత్మానంద నాదస్వర, డోలు విద్వాంసులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బొల్లాపల్లి వెంకట సుబ్బారావు, సి.వి.యల్.సుబ్రహ్మణ్యం, దేనువకొండ వెంకట సుబ్బారావు, చలువాది బదరీ నారాయణ, ఆనంద్, జ్యోతిష పండితులు అగస్త్యరాజు శివ సుబ్రహ్మణ్య సిద్ధాంతి, మైనంపాటి సాయికుమార్, గంజాం రంగనాథ్, గూడా రామ్మోహన్ పాల్గొన్నారు. అలాగే లలిత కళా అకాడమీ ఆధ్వర్యంలోను త్యాగరాజ ఆరాధనోత్సవం అధ్యక్షుడు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు నేతృత్వంలో కేశవస్వామిపేటలోని త్యాగరాజస్వామి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. త్యాగరాజ స్వామి ఆరాధన స్థానిక లలితాశ్రమంలోను ఘనంగా జరిగింది.

నేడు 5కే రన్ : కమిషనర్

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 6: జన్మభూమి-మాఊరు స్ఫూర్తితో సీఎం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 6-30 గంటలకు ఒంగోలులో 5కేరన్ నిర్వహిస్తున్నట్లు నగర కమిషనరు వెంకట కృష్ణ శనివారం తెలిపారు. కలెక్టర్ వినయ్‌చంద్‌తో పాటు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరవుతారని, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని ప్రజలు హాజరుకావాలని కోరారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ బ్యాంకు అధికారులతో సమావేశమై సబ్సిడీ రుణాలపై సమీక్షించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 11లోపు బ్యాంకుల ద్వారా మంజూరైన సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ చేయాలని కమిషనర్ కోరారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనరు డి.బ్రహ్మయ్య, ఎంఈ సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

కారు రుణమేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఒంగోలు వ్యవసాయం, జనవరి 6 : ట్రంకురోడ్డులోని ఎం.ఎస్.ఫంక్షన్ హాల్‌లో సిండికేట్ బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కారు మెగా రుణమేళాను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. సంక్రాంతి పండుగ ఆఫర్ ఈ నెలాఖరి వరకు ఉందని, కారుల కొనుగోలుకు డాక్యుమెంటేషన్, ప్రాసెసింగ్ చార్జీలులేవని బ్యాంకు ఆర్ఎం హరిషాబాబు తెలిపారు. డీజీఎం వి.అరుణ ప్రసాద్, లీడ్ బ్యాంకు మేనేజర్ టి.వెంకటేశ్వరరావు, సాయిహరీష్ పాల్గొన్నారు.

ఓపీ.గుప్తాకు నివాళి

ఒంగోలు వ్యవసాయం, జనవరి 6 : ఎన్ఎఫ్‌టీఈ వ్యవస్థాపక నాయకుడు ఓపీ.గుప్తా వర్ధంతి వేడుకలు స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద గల ఆ సంఘ కార్యాలయంలో నిర్వహించారు. కార్యదర్శి కె.అంజయ్య గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దిరిశాల వెంకయ్య, జె.శ్యామలదేవి, ఎస్.కృష్ణమూర్తి, జి.హరిబాబు, కోయ శ్రీనివాసరావు, బి.వి.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ టూర్‌కు పేస్ విద్యార్థులు

ఒంగోలు విద్య, జనవరి 6 : ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ట్రిబుల్‌ఈ విద్యార్థులు విజయవాడలోని థర్మల్ పవర్ స్టేషన్, శ్రీశైలం హైడల్ పవర్ స్టేషన్‌ను సందర్శించడానికి శనివారం బయలు దేరి వెళ్ళారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ శ్రీనివాసన్, కె.రమేష్‌బాబు పాల్గొన్నారు.

నీటి వృధా నివారణకు నూతన ఆవిష్కరణ

ఒంగోలు విద్య, జనవరి 6 : ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విద్యార్థులు నీటి వృధా నివారణకు కొత్త పద్ధతులను ఆవిష్కరించారు. తొట్టిలోని నీటి మట్టం వివరాలను కాంతి ప్రవర్తన ద్వారా తెలియజేసి పంపులను ఆటోమెటిక్‌గా ఆపివేయవచ్చని ఆర్అండ్‌డీ డైరెక్టర్ ఎం.శ్రీనగేష్ తెలిపారు. నూతన విధానాన్ని ఆవిష్కరించిన విద్యార్థులను కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, కె.సందీప్ అభినందించారు.

కేవీపీఎస్ నిరసన

ఒంగోలు కలెక్టరేట్,జనవరి 6 : దళితులపై జరుగుతున్న దాడులపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మజుందార్, అత్తంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్విస్‌లో అవగాహన సదస్సు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6 : ఒంగోలులోని క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. పతాంజలి యోగా భరత్ స్వభియాన్ అధ్యక్షుడు జి.బాలసుబ్రహ్మణ్యం ఒత్తిడి నివారణపై అవగాహన కల్పించారు. క్విస్ విద్యా సంస్థల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తి, అధ్యక్షుడు నాగేశ్వరరావు అభినందించారు. అనంతరం వెంగముక్కలపాలెంలో ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీని విద్యార్థులు నిర్వహించారు.

14న జిల్లా స్థాయి పౌరాణిక పోటీలు

కొత్తపట్నం, జనవరి 6: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 14వ తేదీన కొత్తపట్నంలో పాటల పోటీలు, పౌరాణిక ఏకపాత్రాభినయం పోటీలను నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు భేతాళ రమేష్‌బాబు, మద్దెల కోటిరెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. పాటల పోటీలో పాల్గొనే వారు రెండు పాటలు మాత్రమే ఎ పాడాల్సి ఉంటుంది.

పాటల పోటీల్లో మొదటి, రెండు, మూడు, నాలుగు బహుమతులుగా రూ.4వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యి అందజేయనున్నట్లు తెలిపారు. పౌరాణిక ఏక పాత్రాభినయం పోటీలకు 15 నిమిషాల వ్యవధి ఇసా ్తమన్నారు. తబల హార్మోనియం, కమిటీ వారే సమకూర్చుతారు. మేకప్ కూడా కమిటీ వారే ఏర్పాటు చేస్తారని వారు తెలిపారు.

ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి, రెండవ, మూడవ, నాలుగవ బహుమతులుగా రూ.5 వేలు, రూ.3వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యి అందజేస్తామన్నారు. ఇతర వివరాలకు 8143803415 నంబర్‌లో సంప్రదించాలని వారు కోరారు.

మంచికలపాడులో వ్యక్తి అనుమానాస్పద మృతి

చీమకుర్తి, జనవరి 6 : మండల పరిధిలోని మంచికలపాడుకు చెందిన పొన్నపల్లి ఏడుకొండలు (45) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం ఏడుకొండలు మూడు రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు వెతుకులాడుతుండగా శనివారం మంచికలపాడు, ఎర్రగుడిపాడు గ్రామాల మధ్య కాలవకట్ట వద్ద శవమై తేలాడు. గొర్రెల కాపరుల ద్వారా సమాచారం తెలుసుకున్న సీఐ మాకినేని మురళీకృష్ణ, ఎస్సై జి.వి. చౌదరి మృతదేహాన్ని పరిశీలించారు. ఇతను మూడు రోజుల క్రితం మృతి చెందినట్లు భావిస్తున్నారు. మృతుడు గుప్తనిధుల తవ్వకాల్లో పాల్గొనడం, భారీగా అప్పులు ఉండటం, సమీప బంధువులతో విభేదాలు తదితర అన్ని కోణాల్లోనూ పోలీసులు విచారణ చేస్తున్నారు.



ఏడుకొండలు మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ

యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

యాదవ జేఏసీ కన్వీనర్ మిరియం శ్రీనువాసులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6: ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి యాదవులకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించాలని కోరుతూ ఈనెల 29న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు యాదవ జేఏసీ జిల్లా కన్వీనర్ మిరియం శ్రీనివాసులు తెలిపారు. స్థానిక యాదవ జేఏసీ కార్యాలయంలో శనివారం జరిగిన నియోజకవర్గ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 16 శాతం జనాభా కలిగి అనాదిగా పశుపోషకులుగా, గొర్రెలు, మేకల పెంపకం దారులుగా చాకిరీ చేస్తూ కాలం వెల్లదీస్తున్న యాదవ జాతి సామాజికంగా అనేక అవమానాలను ఎదుర్కొంటుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అన్ని విధాలుగా యాదవులను అణిచి వేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. 29న జరిగే ధర్నాలో జిల్లాలోని యాదవు లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కె.కోటి, బేళ్ళ శ్రీనివాసులు, తుమ్మకూరి దొర, దూళ్ళ అప్పారావు, కొమ్మనబోయిన శివయ్య, రావులపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు ఆశాభంగం

- 14 మండలాల్లో 20 వేల అర్జీలు
- పంటనష్టంపై చర్యలు శూన్యం
- ఆందోళనలో మిర్చి రైతులు





ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు(ఫైల్), ఇన్‌సెట్లో వచ్చిన దరఖాస్తులు

మార్కాపురం, జనవరి 6: తీవ్ర వర్షాభావంతో భూగర్భజలాలు అడుగంటి గతేడాది మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో పాటు ధర కూడా దిగజారడంతో పండించిన కొద్దిపాటి పంటకు కూడా గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పులపాలయ్యారు. ఈ క్రమంలో రైతు సంఘం నాయకులు మిర్చి రైతులకు జరిగిన నష్టంపై విచారణ జరిపి వారికి న్యాయం చేయాలంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రిని కలిశారు. ఆయన ఆదేశాల మేరకు హార్టికల్చర్ అధికారులు పరిశీలన చేస్తామని చెప్పటంతో ఆశపడిన రైతులు గతేడాది ఆగస్టులో ఆర్డీవో కార్యాలయంలో అర్జీలు అందజేశారు.

చర్యలు తీసుకోని అధికారులు...

పశ్చిమ ప్రాంతంలోని 15 మండలాల పరిధిలో దాదాపు 50 వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశారు. భూగర్భజలాలు పూర్తి స్థాయిలో పడిపోవడంతో నీరు లేక పంట నిలువునా ఎండిపోయింది. పంట నష్టం పరిహారం కోసం 15 మండలాల నుంచి 20,106 మంది రైతులు ఆర్డీవో కార్యాలయంలో అర్జీలు అందజేశారు. వచ్చిన అర్జీలను మండలాల వారీగా వేరు చేసి ఆర్డీవో ఉన్నతాధికారులకు పంపించారు. ఇంతవరకూ బాగానే ఉన్నా తరువాత ఉద్యానవన శాఖాధికారులు కానీ, వ్యవసాయ శాఖాధికారులు కానీ ఈ విషయంపై స్పందించలేదు. దీంతో గతేడాది పంట నష్టంపై ఇప్పుడు వివరాలు సేకరించి చర్యలు తీసుకునే అవకాశాలు లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మండలాల వారీగా వచ్చిన అర్జీలు

అర్ధవీడు	316
దోర్నాల	1978
గిద్దలూరు	300
మార్కాపురం	2408
పెద్దారవీడు	2044
పుల్లలచెరువు	4893
త్రిపురాంతకం	803
ఎర్రగొండపాలెం	2277
రాచర్ల	2165
కంభం	47
బేస్తవారిపేట	448
కొమరోలు	44
తర్లుపాడు	1490
కొనకనమిట్ల	893

రోటరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

చీమకుర్తి, జనవరి 6 : రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు, యువ పారిశ్రామికవేత్త శిద్దా సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చెరుకూరి రఘుకిరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ముప్పూరి చలమయ్య, పోకూరి రామకృష్ణారెడ్డి, గుడిపూడి ప్రసాద్, యడ్లపల్లి రామబ్రహ్మం, పి.ఎస్. మూర్తి, హెచ్‌ఎం తిరుమలశెట్టి రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

ఒంగోలు విద్య, జనవరి 6: నెల్లూరులోని సెయింట్ జాన్స్ హైస్కూలులో ఈనెల 3నుంచి మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి బాలల గణిత పర్యావరణ ప్రదర్శనలో ప్రకాశం జిల్లా విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈ ప్రదర్శనకు రాష్ట్రం లోని 13 జిల్లాల నుంచి 234 ప్రదర్శితాలు రాగా వాటిలో 50 ప్రదర్శితాలను దక్షిణభారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేశారు. ఎంపికైన 50 ప్రదర్శితాలలో జిల్లా విద్యార్థుల 9 ప్రదర్శితాలు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణం. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా నుంచి 18 ప్రదర్శితాలను రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో ప్రదర్శించగా అందులో సగం ప్రదర్శితాలను ఉత్తమమైనవిగా గుర్తించి దక్షిణ భారత స్థాయికి ఎంపిక చేశారు. ఈనెల 8నుంచి 11 వరకు సికింద్రాబాద్‌లోని సెయింట్ పాట్రిక్ హైస్కూలులో జరగనున్న దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయిర్‌లో వీటిని ప్రదర్శిస్తారు.

ఎంపికైన ప్రదర్శితాలు ఇవీ..

ఒంగోలు శివాని పబ్లిక్ స్కూలు విద్యార్థి యు.వెంకట సాయి కుసుమ ప్రదర్శించిన నేచురల్ వాటర్‌ఫిల్టర్ ఆరోగ్యం, స్వస్తత అంశంలో ఎంపికైంది. కొనగానివారిపాలెం జడ్పీ హైస్కూలు విద్యార్థులు టి. జయకృష్ణ, టి.ధనూష్‌లు ప్రదర్శించిన స్వయం శుభ్ర మూత్రశాల(బృంద విభాగంలో), వనరుల యాజమాన్య ఉప అంశంలో ఈదుమూడి జడ్పీ హైస్కూలు విద్యార్థి పి. మనోజ్ తయారు చేసిన బహుళ ప్రయోజనాల వ్యవసాయ యంత్రం, వేముల పాడు జడ్పీ హైస్కూలు విద్యార్థులు ఎం. యోగి, డి. గోపీలు తయారు చేసిన టర్బోపాక్ ఎగ్జిబిట్ ఎంపికైంది. వ్యర్థాల నిర్వహణ, నీటి నిర్వహణ అనే అంశంలో టీచర్ విభాగంలో ఎంఎస్ మీర్జాన్ తయారు చేసిన రీవర్ క్లీనర్‌షిప్ ఎగ్జిబిట్, రవాణా సమాచార వ్యవస్థ ఉప అంశంలో కామేపల్లి జడ్పీ హైస్కూలు విద్యార్థిని గోపీకాప్రియ తయారు చేసిన ఆల్కాహాల్ డిటెక్టర్ 4 స్టెప్ వెహికిల్ సిస్టం ఎగ్జిబిట్, టీచర్స్ విభాగంలో జడ్పీ హైస్కూలు ఇసుక దర్శి ఎన్. నాగేశ్వరరావు తయారు చేసిన డిటెక్షన్ ఆఫ్ డ్రైవర్స్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ వెహికల్స్ ఎగ్జిబిట్, డిజిటల్ సాంకేతిక పరిష్కారాలు అనే ఉప అంశంలో ఇసుక దర్శి జడ్పీ హైస్కూలు విద్యార్థి పి. కిషోర్ తయారు చేసిన ఆటోమెటిక్ రిగ్గింగ్‌లెస్ ఓటింగ్‌మిషన్ ఎగ్జిబిట్, గణిత నమూనాలో మేదర మెట్ల జడ్పీ హైస్కూలు విద్యార్థి జే. క్రాంతికుమార్ తయారు చేసిన ఇజీ లెర్నింగ్ మెథడ్ ఆఫ్ మాథ్స్ ఎగ్జిబిట్‌లో దక్షిణ భారత స్థాయి ప్రదర్శనకు ఎంపిక య్యాయి. విద్యార్థులను డీఈవో బిఎస్ సుబ్బారావు, ఉప విద్యాధికారులు దయానందం, సుజాత, సుబ్బరత్నం, కాశీశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు అభినందించారు.

వేములకోట హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 6: మండలంలోని వేములకోట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శన రాష్ట్ర స్థాయి నుంచి దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు యం. తిరుపతిరెడ్డి తెలిపారు. నెల్లూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో సైన్స్ ఉపాధ్యాయులు టి.యన్.జగన్నాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బి. గోపి, యు. శివశంకర్, యం. దుర్గా నాగార్జునరెడ్డిలు రూపొందిన టర్మో పాట్ ప్రాజెక్టు సికింద్రబాదులో జరిగే దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన ముగింపు సభలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ విద్యార్థులకు ప్రశంసాపత్రం, బహుమతి అందజేశారు.

సీఎం వ్యాఖ్యలు బాధాకరం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాసాని కృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 6: విశాఖపట్నంలో మత్స్యకారుల పట్ల సీఎం వ్యాఖ్యలు బాధ కలిగించాయని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకార కుల సంఘాల సమాఖ్య నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే క్షమపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమాఖ్య అధ్యక్షుడు రాసాని కృష్ణ, కన్వీనర్ గొల్లపోతు గోవర్ధన్‌రావు, అగ్నికులక్షత్రియ అధ్యక్షుడు చాపల రమణయ్య, న్యాయవాది నాయుడు ఈశ్వరరావులు మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం మత్స్యకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతినిధులు, నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించేందుకు వెళ్ళిన వారిపై ముఖ్య మంత్రి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పేద మత్స్యకారులు తమ హామీలు నేరవేర్చాలని ధర్నాలు, బంద్‌లు చేయకుడదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం విధానాలను మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి. వెంకటేశ్వర్లు చిప్పల నాగరాజు, కె.బ్రహ్మయ్య, కె. నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభ్యున్నతికే టీడీపీ కృషి

ఇంటింటికీ టీడీపీలో ఎమ్మెల్యే రవికుమార్


సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

బల్లికురవ, జనవరి 6: నిరుపేదల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శనివారం మండలంలోని కొత్తమల్లాయపాలెం, పాత మల్లాయపాలెం గ్రామాలలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా ప్రతినిధులను ప్రజల బాట పట్టించేలా ఇంటింటికీ టీడీపీ నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చారని, ఇది ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని, అర్హులకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయా లేదా తెలుసుకొని వారికి సహకారం అందిస్తామని ఎ మ్మెల్యే తెలిపారు. ప్రతి కుటుంబానికి నెలకి 10 వేల ఆదాయం లభించేలా ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళుతుందని, ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం 68 లక్షలతో నిర్మించిన 2 కిలో మీటర్ల అంతర్గత సీసీ రోడ్లను, 10 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని, 20 లక్షలతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదులను ప్రారంభించారు. 20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం టీడీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య, మండల పార్టీ నాయకులు మలినేని గోవిందరావు, పావులూరి సత్యం. యర్రా బ్రహ్మయ్య, సర్పంచ్ అబ్బారెడ్డి బాలకృష్ణ, స్థానిక నాయకులు లేమాటి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పథకాలు అమలు


పల్లె నిద్రలో మాట్లాడుతున్న వైసీపీ ఇన్‌చార్జి గరటయ్య

మేదరమెట్ల, జనవరి 6: అధికారంలోకి వైసీపీ వస్తేనే పేదలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందుతాయని వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బాచిన చెంచు గరటయ్య తెలిపారు.శనివార రాత్రి పలె ్లనిద్రలో భాగంగా మేదరమెట్ల సోమవర ప్పాడు ఎస్సీ కాలనీలో బస చేశారు. స్థానిక మహిళలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరం నాగలక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షుడు మద్దినేని గోపి, మన్నె శ్రీనివాసరావు, రత్నా రెడ్డి, మన్నె సూధనరావు, తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో పాఠశాల జూనియర్ అసిస్టెంట్ మృతి

బల్లికురవ, జనవరి 6: మండలంలోని పెద అంబడిపూడి ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ టి.బాల కోటేశ్వరరావు(42) శుక్రవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. రోజువారిగా పాఠశాలకి వచ్చి అద్దంకి వెళ్లిన జూనియర్ అసిస్టెంట్‌కి గుండె పోటు రాగా వారి కుటుంబ సభ్యులు గమనించే లోపే ఆయన కుప్పకూలిపోయి ప్రాణాలు వదిలాడు. మృతుడికి భార్య, ఇరువురు పిల్లలు కలరు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జూనియర్ అసిస్టెంట్ మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జామ తోటల సాగుపై రైతుల ఆసక్తి


రామాంజనేయపురంలో సాగు చేసిన జామ తోటలు

బల్లికురవ, జనవరి 6: ఆర్థికంగా, ఆరోగ్యపరంగా జామ అందరికీ ఆమోదయోగ్యం. పౌష్టిక విలువలలో ఒక్క జామ పండు పది యాపిల్స్‌కు సమానం. ఆర్థికంగా ఒక యాపిల్ ధరతో పది జామ పండ్లు కొనుగోలు చేయవచ్చు. ఆరోగ్య పరంగా, ఆర్థికపరంగా ఈ సీజన్‌లో జామ పండ్లను విరివిగా తింటున్నారు. జామ పండ్లు తినే వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నట్లే సాగు కూడా పెరిగింది. ఉపాధి హామీ, హార్టీకల్చర్ శాఖలు ఇస్తున్న ప్రోత్సహంతో బల్లికురవ మండలంలోని ముక్తేశ్వరం, రామాంజనేయపురం, కొత్తూరు, వెలమవారిపాలెం, కూకట్లపల్లి, కొప్పెరపాలెం గ్రామాల పరిధిలో సుమారు 50 ఎకరాల్లో జామతోటల పెంపకాన్ని రైతులు గత రెండేళ్లుగా చేపట్టారు. సాగుచేసిన జామ పంట ఆశాజనకంగా ఉండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జామ కాయలు మార్కెట్‌లో కిలో 60 నుంచి 80 రూపాయల వరకు పలుకుతుండటంతో జామ సాగు లాభాలను పంచి పెడుతోంది. ప్రభుత్వం హార్టికల్టర్ శాఖ ద్వారా జామ సాగుకు రాయితీలు కల్పిస్తుండటంతో రైతులు సుముఖత వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

సంతమాగులూరు, జనవరి 6: కనిగిరిలో ఈ నెల 8, 9, 10వ తేదీలలో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల శాఖా బాధ్యులు రామవతారం అన్నారు.

నేటి జన్మభూమి కార్యక్రమాలు

అద్దంకి, జనవరి 6: మండలంలోని గోవాడ గ్రామంలో ఎంపీడీవో హేమాద్రినాయుడు ఆధ్వర్యంలోను, ధేనువుకొండ గ్రామంలో తహసిల్దార్ పాలపర్తి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమాలు జరుగును. అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని టీమ్-1 ఆధ్వర్యంలో 7 వ వార్డులోని గురకాయపాలెం ఎంఆర్‌సి కార్యాలయం నందు, టీమ్-2 అధ్వర్యంలో 12 వ వార్డులోని సత్రం బడి నందు జన్మభూమి మాఊరు కార్యక్రమాల జరుగును. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం స్థానిక భవాని సెంటర్ నుంచి శింగరకొండ రోడ్డులోని ద్వారకానగర్ వరకు 5 కె రన్ కార్యక్రమం జరుగుతుంది.

ప్రతిభకు మెరుగు పెట్టాలి

మేదరమెట్ల, జనవరి 6 : విద్యార్థుల ప్రతిభకు పరీక్షల ద్వారా మెరుగు పెట్టాలని వలేరు వెంకటసుబ్బయ్య ఫౌండేషన్ కార్యదర్శి వినీత్ కుమార్ తెలిపారు. శనివారం పమిడిపాడు జిల్లా పరిషత్ హైస్కూలు పది, ఏడు తరగతులకు నిర్వహించిన ప్రతిభా పోటీలలో శ్రీమతి చంద్రలీల మెమోరియల్ అవార్డును బూదవాడ హైస్కూలుకు చెందిన త్రివేణి రూ. 10 వేల నగదు బహుమతిని గెలుచుకున్నారు. పదవ తరగతి టాలెంట్ టెస్ట్‌లో వి.స్నేహ, కే.ప్రీతి, చక్రధర్ నాయుడు, నాగలక్ష్మి, అమూల్య, గెలుపొందారు. 7వ తరగతి టాలెంట్ టెస్ట్‌లో శ్రీచరణ్, విజయలక్ష్మి, హరిశంకర్, మనోహర్, ఇందు గెలుపొందారు.

సైన్స్ ప్రదర్శనకు ఎంపిక

మేదరమెట్ల, జనవరి 6: మేదరమెట్ల జిల్లా పరిషత్ హైస్కూలుకు చెందిన జె. క్రాంతి కుమార్ ఈజీ లెర్నింగ్ మెథడ్ ఆఫ్ మ్యాథ్స్ ప్రాజెక్టు దక్షిణ భారత సైన్సు ప్రదర్శనకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మిభాయి తెలిపారు. నెల్లూరు జరిగిన కార్యక్రమంలో మునిసిపల్ శాఖా మంత్రి నారాయణ చేతుల మీదుగా క్రాంతి కుమార్ అవార్డు అందుకున్నాడు శనివారం పాఠశాలలో క్రాంతికుమార్‌ను ప్రధానోపాధ్యాయురాలు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

జడ్పీ చైర్మన్ పాఠశాల సందర్శన


పాఠశాల అబివృద్ధిపై సూచనలిస్తున్న ఈదర హరిబాబు

పంగులూరు, జనవరి6: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను చైర్మన్ ఈదర హరిబాబు శనివారం సందర్శించారు. పాఠశాల ప్రవేశద్వారం ముందు ఉన్న ఆక్రమణలను, పశువులు నిలపటాన్ని నిరోదించాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మించాలని సర్పంచ్‌ను కోరారు. పాఠశాలలో మొక్కలు పెంచడంతో పాటు ఆవరణను పరిశుభ్రంగా ఉం చాలని లిఖిత పూర్వకంగా సూచనలిచ్చారు. వీరి వెంట జడ్పీటీసీ సభ్యుడు కుక్కపల్లి పద్మ, ప్రధానోపాధ్యాయుడు వీరాంజనేయులు, చింతల సహదేవుడు, తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణమ్మ మృతి పట్ల నేతల సంతాపం


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

పంగులూరు, జనవరి 6: కొండమంజులూరు పీఏసీఎస్ అధ్యక్షుడు బోప్పోడి వెంకన్నబాబు తల్లి అన్నపూర్ణమ్మ(66) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గరటయ్య సందర్శించి సంతాపం తెలిపారు. కుటుం బసభ్యులను పరామర్శించారు. అన్నపూర్ణమ్మ మరణం పట్ల చింతలసహదేవుడు, బొప్పోడి శ్రీనివాసరావు, రాజేష్‌లు సం తాపం తెలిపారు.

క్వారీలలో కొనసాగిన తనిఖీలు


బ్లాక్‌ను కొలత వేస్తున్న మైనింగ్ అధికారులు

బల్లికువర, జనవరి 6: ఈర్లకొండవద్ద గల అన్ని గ్రానైట్ క్వారీలలో గత వారం రోజుల నుంచి మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. శనివారం ఎస్‌ఆర్ క్వారీలో రికార్డులను పరిశీలించారు. అనంతరం క్వారీలో గల ముడిరాయి బ్లాక్ కోలతలు తీశారు. క్వారీలలో ఇప్పటివరకు ఎంతమేరకు రాయి తీశారు అనే దానిపై నివేదిక తయారు చేశారు. ఈ తనిఖీలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ ఆధికారి నిరజ్‌కుమార్, ఒంగోలు మైనింగ్ ఏజి నాగేశ్వరరావు, విశాఖపట్నం టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ, ఏలూరు ఆర్ఐ సురేష్‌కుమార్, మార్కాపురం సర్వేయర్ జయరామ్ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ మార్పునకు చర్యలు


కొలతలు వేస్తున్న అధికారులు, విగ్రహ కమిటీ సభ్యులు

అద్దంకిటౌన్ , జనవరి 6: అద్దంకి ప్రధాన రహాదారి విస్తరణలో భాగంగా రోడ్డు వెంబడి ఉన్న పలు విగ్రహాలను ఇప్పటికే రోడ్డు విస్తరణాధికారులు తొలగించారు. పట్టణంలోని బంగ్లారోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం తొలగింపు అంశాన్ని శనివారం ఆర్అండ్‌బి డీఈ శ్రీనివాసరావు, ఏఈ భాస్కరరావు, విగ్రహ కమిటీ సభ్యులు కలిసి పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహాన్ని బంగ్లా రోడ్డు లోపలకి పెట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వి గ్రహ కమిటీ సభ్యులు జ్యోతి చంద్రమౌళి, డాక్టర్ యు. దేవపాలన, జ్యోతి హనుమంతరావు, కొరే సురేంద్రనాద్, బడుగు రుపేష్, యర్రమోతు రమేష్‌బాబు తదితరులు పరిశీలించిన వారిలో ఉన్నారు.

సబ్సిడీ రుణ యూనిట్లను ప్రారంభించాలి

బల్లికురవ, జనవరి 6: ఇంటిగ్రేటేడ్ యాక్షన్ ప్లాన్ ద్వారా గత రెండు ఏళ్ల నుంచి మంజూరైన సబ్సిడీరుణాల యూనిట్లను వెంటనే ప్రారంభించాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఒంగోలు ఆర్డీవో కె.శ్రీనివాసరావు కోరారు. శనివారం బల్లికువర మండల పరిషత్ కార్యాలయంలో రుణాల గ్రౌండింగ్‌పై అద్దంకి, కోరిశపాడు, సంతమాగులూరు, పంగులూరు మండలాల ఎంపీడీవోలు, ఇతరఅధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ నెల 11న అన్ని మండల కేంద్రాలలో మేగా సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.